ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, అక్టోబర్ 24, 2025 | సంపుటి - 22 | సంచిక 32 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


# రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పడేనా

• రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్ • చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు 6



**వాషింగ్టన్,అక్టోబర్23(నినాదం):**

రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు.



## చిత్తశుద్ధితోనే గాజాలో శాంతి

పరస్పర విశ్వాసం కూడా ముఖ్యం

---

కాకినాడ బాలికపై

## లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

**అమరావతి, అక్టోబర్23 (నినాదం):**

కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికినా డెడ్ బాడీ దొరకలేదు.

5 విశాలు

## శ్రీకాకుళం జిల్లాల్లో డీఐజీ ఆకస్మిక తనిఖీలు

• వార్షిక తనిఖీల్లోనే భాగమేనని వెల్లడి

**అమరావతి, అక్టోబర్23 (నినాదం):**

వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్‌లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సెస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు.



5 విశాలు

## భారీ వర్షాలపై సీఎం టెలికాన్ఫరెన్స్

• ప్రత్యేక నిధుల విడుదలకు ఆదేశాలు జారీ

**అమరావతి, అక్టోబర్23 (నినాదం):**

రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.



6 విశాలు

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

• ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

**అమరావతి, అక్టోబర్23 (నినాదం):**

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలిపై విరుచుకుపడ్డారు.

---

## జూబ్లీహిల్స్ ఎన్నికపై కేసీఆర్ సమావేశం



**హైదరాబాద్, అక్టోబర్23 (నినాదం):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు లక్ష్యంగా.. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు హాజరయ్యారు.

2

---

మహాకూటమి పోస్టర్ నుంచి

## రాహుల్ ఫొటో అవుట్




2

**న్యూఢిల్లీ, అక్టోబర్23(నినాదం):**

కూటమి తరపున సీఎం అభ్యర్థి ప్రకటన కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పోస్టర్ల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

---

# లైఫ్ సైన్సెస్‌లో 5 లక్షల మందికి ఉపాధి

## 2030 నాటికి కల్పించేలా రోడ్ మ్యాప్

### తెలంగాణ అంటే భవిష్యత్ అవకాశాల గని

- త్వరలోనే అందుబాటులోకి కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ
- బయో-డిజిటల్ యుగానికి అనుగుణంగా రెడీ టూ వర్క్ ఫోర్స్
- ఆస్‌బయోటెక్ 2025 సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




లైఫ్ సైన్సెస్ లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్‌బయోటెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ "గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు.

**హైదరాబాద్, అక్టోబర్23 (నినాదం):**

భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2024-2025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్–డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ" ని అందుబాటులోకి తెస్తామన్నారు.

▸▸తరువాయి 2లో..




---



తెలంగాణ పదో తరగతి

## ఫీజుల షెడ్యూల్

**హైదరాబాద్,అక్టోబర్23(నినాదం):**

తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్‌ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

---



## దీపావళి వారి వెలుగులు తీసేసింది

వేడుకల్లో పేలుడు వల్ల 125మంది కంటికి గాయాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్23 (నినాదం):**

జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి పండుగ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలోని కొన్ని కుటుంబాల్లో చీకటిని నింపింది. బాణాసంచా కాలుస్తుండగా అనుకోని ఘటన జరిగింది. తుపాకీ ఆకారంలోనే ఉండే బాణాసంచాను పిల్లలు పేలుస్తుండగా.. అందులోని విషపు రసాయనాలు పిల్లల కంటిపై పడి తీవ్ర ప్రభావం చూపింది. గన్ కాల్చేటప్పుడు.. గొట్టంలో పెట్టి గురి చూసి కాల్చుతారు.

6

---



## కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు

- నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయండి
- రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్23(నినాదం):**

త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్–2 నియామకాలలో ఎంపికై స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్‌లుగా నియమితులైన 14మంది అధికారులు గురువారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిని మంత్రిగారు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కొత్తగా నియమితులైన సబ్ రిజిస్ట్రర్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్ లను అందజేశారు.

▸▸తరువాయి 2లో..

---

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

• తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం • గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు



**హైదరాబాద్,అక్టోబర్23(నినాదం):**

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు.1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు.

2

---



హైదరాబాద్‌లో

## భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, అక్టోబర్23 (నినాదం):**

నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడిరది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడిరచారు. సరఫరా చేస్తున్న ముఠాను అరెస్టు చేశామన్నారు.

# దుబాయ్ నుంచి వచ్చాక తెలుస్తా

**కేశినేని, కొలికపూడి వ్యవహారంపై బాబు**

అమరావతి, : విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. కొందరు నేతల వైఖరి, సోషల్ మీడియాలో రచ్చపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. బహిరంగ విమర్శలు, వివాదాలు సృష్టించే వ్యాఖ్యలపై సీరియస్ అయ్యారు. ఈమేరకు దుబాయ్ నుంచి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు.ఇద్దరు నేతలను పిలిచి మాట్లాడాలని చంద్ర బాబుకు పల్లా శ్రీనివాస్ చెప్పగా.. వారితో మాట్లాడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. యూఏఈ నుంచి వచ్చాక తానే దృష్టి పెడతానని చెప్పినట్లు సమాచారం. కొందరు నేతల బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం.. ఎవరైనా క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలుంటే పార్టీ అంతర్గత వేదికలపై చర్చించాలని సూచించారు.

# అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్

**పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధి**
**నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం**

అమరావతి, నినాదం: దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఏపీ సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్ట్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు.

# కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు

నీళ్లు..నిధులు.. నియామకాల ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మంత్రి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్న కలలు కల్లలై పోయాయని కొత్త ఉద్యోగాలను సృష్టించడం మాట అలా ఉంచితే , ఉద్యోగాల నియామక ప్రక్రియలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియలో చోటు చేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్థ పరీక్షా నిర్వహణ వల్ల అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ పరిస్థితులలో ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందులోభాగంగా గత 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగిందని వివరించారు. అంతేగాక నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచన మేరకు వివిధ శాఖల తరఫున కార్యాచరణను విస్తృతం చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖలో జీపీఓల నియామకం, హౌసింగ్ విభాగంలో ఏఈల పోస్టింగ్ ప్రక్రియతో దాదాపు 350 మంది ఇంజనీర్లు, సర్వే విభాగంలో 3465 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. కొత్తగా ఉద్యోగాలలో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా చేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ చాలా జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంటుందని, ఏటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీ, నిబద్ధత అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

అనుబంధం-4 | స్వాధీనత ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఉమా సత్య హనుమాన్ గణేష్ కుమార్ మెరీనా, ...రుణగ్రహీత 2. శ్రీ మోహన్ మెరీనా, ...1వ సహ-రుణగ్రహీత 3. శ్రీ దుర్గా ప్రసాద్ మెరీనా, ...2వ సహ-రుణగ్రహీత 4. శ్రీమతి జ్యోతి మెరీనా, ...3వ సహ-రుణగ్రహీత నివాసం: ఇం.నెం. 6బి-14-20 ఏలూరు, దక్షిణపు వీధి, ఏలూరు మునిసిపాలిటీ, ఆంధ్ర ప్రదేశ్, జలపరామేశ్వర కాలనీ, ఏలూరు జిల్లా, అర్బన్, ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్- 534001, రుణ ఖాతా నం. AP/VWD/ELRU/A000000457. | 23-06-2025 రూ.12,17,999/- (రూపాయలు పన్నెండు లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది మాత్రమే) | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు ఎస్ఆర్ఓ, ఏలూరు సిటీ, సౌత్ స్ట్రీట్, వార్డ్ బి, టిఎస్ నెం.1480 వద్ద ఉన్న 66.65 చ.గ.ల విస్తీర్ణంలో ప్లాట్ నంబర్ 16 ఉన్న ఆస్తి మరియు దానిలోని కట్టడాలు డోర్ నంబర్ 6బి-14-20 (11781), అసెస్‌మెంట్ నంబర్ 1075031103 గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 15 ఆస్తి దక్షిణం: రోడ్డు పశ్చిమం: మెరీనా వరలక్ష్మి ఆస్తి ఉత్తరం : ప్లాట్ నం.13 ఆస్తి | | |
| 2 | 1. శ్రీ శ్రీనివాసరావు గుంజి, ...రుణగ్రహీత 2. శ్రీమతి సత్యవతి గుంజి, ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 28/45, ఎం.జి.హెచ్. స్కూల్ దగ్గర, నందిగామ, ఎం.జి.హెచ్. స్కూల్ దగ్గర, నందిగామ సెమీ అర్బన్, జగ్గయ్యపేట, ఆంధ్ర ప్రదేశ్-521185 రుణ ఖాతా నం. AP/VWD/ELRU/A000000035 | 23-06-2025 రూ.3,55,013/- (రూపాయలు మూడు లక్షల యాభై ఐదు వేల పదమూడు మాత్రమే) | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- కృష్ణా జిల్లా, నందిగామ మండలం, నందిగామ గ్రామం వద్ద ఉన్న డోర్ నెం. 28-45 మరియు 28-45/ఎ, అసెస్‌మెంట్ నంబర్ 3673 మరియు 3673/ఎ గల 96-8 చ.గ.ల విస్తీర్ణములో ఆర్.ఎస్.నం. 522/3లో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గుంజి రోసమ్మ ఆస్తి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: బచ్చలకూర శ్యాంప్రసాద్ ఆస్తి, దక్షిణం: గుంజి తిరుమలమ్మ ఆస్తి | | |
| 3 | 1. శ్రీ శ్రీధర్ నాగళ్ల, ...రుణగ్రహీత 2. శ్రీమతి శ్రీలక్ష్మి నాగళ్ల ...సహ-రుణగ్రహీత 3. శ్రీ సుబ్బారావు నాగళ్ల ...సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం. 6-129/1, యుపి స్కూల్ దగ్గర, పెదవడ్లపూడి, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522302. రుణ ఖాతా నం. AP/VWD/VJDA/A000000056 | 20-06-2025 రూ. 10,90,839/- (రూపాయలు పది లక్షల తొంభై వేల ఎనిమిది వందల ముప్పై తొమ్మిది మాత్రమే) | 21-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- గుంటూరు జిల్లా మరియు మంగళగిరి మండలం, ఆత్మాకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 149 గల భూమి 54.68 చ.గ.ల అవిభాజ్య వాటాతో పాటు "లక్ష్మీ టవర్స్"గా పిలువబడే భవనములోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 1091 చ.అ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నంబర్: 101 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నిర్మల కాన్వెంట్ కాంపౌండ్ వాల్, దక్షిణం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.78,79,80 మరియు 81, పశ్చిమం: డి. నాగేంద్రరావుకు చెందిన ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 4 | 1. శ్రీ నబీ సాహెబ్ షేక్, ...రుణగ్రహీత 2. శ్రీమతి జెన్నా బి షేక్, ...సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం: 8-122, లేమల్లె గ్రామం, కర్లపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 522016. రుణ ఖాతా నం. AP/VWD/IBPT/A000000155 | 23-06-2025 రూ. 18,39,007/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు మాత్రమే) | 21-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి ఉప జిల్లా అమరావతి మండలం, కర్లపూడిశివారు, లేమల్లె గ్రామపంచాయతీ ప్రాంతం, కర్లపూడి గ్రామం, డి.నెం.322లో, 314.6 చ.గ.ల విస్తీర్ణంలో ఆర్‌సిసి దాబా ఇంటి (800 చ.అ.లు) యావదాస్తి. తూర్పు: ప్రభుత్వ భూమి, దక్షిణం: దక్షిణం: గుంటుపల్లి నరేష్ సైట్ పశ్చిమం: నంబూరు సత్యం సైట్, ఉత్తరం: గుంటుపల్లి శివయ్య సైట్ | | |
| 5 | 1. శ్రీ కంభంపాటి శ్రీనివాసరావు, ...రుణగ్రహీత 2. శ్రీమతి కంభంపాటి విక్టోరియా, ...సహ-రుణగ్రహీత నివాసం: 8-36, ధృనికోట, గుంటూరు, మెయిన్ రోడ్, అర్బన్, అమరావతి, ఆంధ్ర ప్రదేశ్- 522020. రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000861 | 19-06-2025 రూ. 4,53,030/- (రూపాయలు నాలుగు లక్షల యాభై మూడు వేల ముప్పై మాత్రమే) | 21-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్-జిల్లా, అమరావతి మండలం, ధరణికోట గ్రామ సర్వే నెం. 200-1, 176 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి 480 చదరపు అడుగుల ఇల్లు అందులో డోర్ నెం. 8-10 మరియు అసెస్‌మెంట్ నెం. 1410 గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు- 36 అడుగులు, దక్షిణం: పంచాయతీ బజార్- 44 అడుగులు, పశ్చిమం: మట్టికోయ రమేష్‌కు చెందిన ఇల్లు- 36 అడుగులు, ఉత్తరం: కంబంపాటి శేషయ్యకు చెందిన ఇల్లు- 44 అడుగులు | | |
| 6 | 1. శ్రీ దినేష్ కుమార్ గుప్తా ...రుణగ్రహీత 2. శ్రీమతి సాయి లక్ష్మీ కుమారి ఆర్ ...సహ-రుణగ్రహీత, ఫ్లాట్ నం: 101, తాజ్ కన్‌స్ట్రక్షన్స్, గాయత్రి ఆలయం దగ్గర, హనుమాన్ జంక్షన్, తెలప్రోలు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర- 521109. రుణ ఖాతా నం. AP/VWD/VJDA/A000000456 | 12-06-2025 రూ. 18,48,011/- (రూపాయలు పద్దెనిమిది లక్షల నలభై ఎనిమిది వేల పదకొండు మాత్రమే) | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- అన్ని అనుభోగ హక్కులతో పాటు పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ జిల్లా, ఏలూరు, వంకాయల రామచంద్ర రావు నగర్, డివిజన్ నెం. 21, మున్సిపల్ బి వార్డ్, ప్లాట్ నెం.37, టిఎస్ నెం. 12లోని ఆస్తి డోర్ నెం. 2-11-43, అస్సెస్‌మెంట్ నెం. 1075032553, డోర్ నెం. 2-11-42 సమీపాన ఆర్‌సిసి భవనముతో పాటు 106.66 చ.గ.లు లేదా 89.187 చ.మీ.ల విస్తీర్ణం గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు - 20.0 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం. 38 నేతల కనక చంద్రుడు - 48.0 అడుగులు, పశ్చిమం: ప్లాట్ నెం. 33 రేబంధుచోడే నాగేశ్వరరావు, మోస్కూర్ గౌరీ శంకర్ ఇతరులకు విక్రయించారు - 20.0 అడుగులు, ఉత్తరం: ఈ ప్లాట్‌లో మిగిలిన స్థలం కతిరిశెట్టి ఉషా రాణికి చెందినది - 48.0 అడుగులు. | | |
| 7 | 1. శ్రీ దర్లా రవితేజ, ...రుణగ్రహీత 2. శ్రీమతి జాదా సలోమి, ...సహ-రుణగ్రహీత నివాసం: 1-4-63/1, వాటర్ ట్యాంక్, రంగా కలర్, 2వ వార్డు, సత్తెనపల్లి మండలం పల్నాడు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522403. రుణ ఖాతా నం. AP/GNT/GNTR/A000000157 | 17-06-2025 రూ. 6,48,848/- (రూపాయలు ఆరు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే) | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట్ జిల్లా, క్రోసూర్ ఉప జిల్లా, అచ్చంపేట మండలం, తాళ్లచెరువు గ్రామ పంచాయతీ ప్రాంతం, తాళ్లచెరువు గ్రామం, డి.నం. 166/1, డోర్ నెం. 3-197, అస్సెస్‌మెంట్ నెం. 631, 242 చదరపు గజాల స్థలం, 400 చదరపు అడుగుల ఆర్‌సిసి దాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇల్లు గెరా రాజశేఖర్‌కు చెందినది, దక్షిణం: ఇల్లు దర్లా రాజశేఖర్‌కు చెందినది, పశ్చిమం: ఇల్లు దర్లా తేరోజమ్మకు చెందినది, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, పైన పేర్కొన్న సరిహద్దులలో 242 చదరపు గజాలు లేదా 203.28 చదరపు మీటర్ల స్థలం ఉన్న ఆర్‌సిసి దాబా ఇల్లు | | |
| 8 | 1. శ్రీ అల గంగయ్య ...రుణగ్రహీత 2. శ్రీమతి అల సుశీల ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 15-195/ఎ, అల్లవారిపాలెం, పిరంగిపోరం, ఆంధ్రప్రదేశ్- 522529. రుణ ఖాతా నం. AP/GNT/GNTR/A000000428 | 17-06-2025 రూ. 9,12,974/- (రూపాయలు తొమ్మిది లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు మాత్రమే) | 23-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):- గుంటూరు జిల్లా, ఫిరంగిపురం ఉప జిల్లా, ఫిరంగిపురం గ్రామ పంచాయతీ ప్రాంతం, ఫిరంగిపురం గ్రామం, డోర్ నెం. 489/సి, డోర్ నెం. 15-195/ఎ, 129 చదరపు గజాలు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అలా ఆది లక్ష్మి ఇల్లు -40 అడుగులు దక్షిణం: కొమ్మారెడ్డి ఇన్నారెడ్డి ఇల్లు - 29 అడుగులు పశ్చిమం: గాలి థామస్ రెడ్డి ఆస్తి - 40 అడుగులు ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు - 29 అడుగులు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ (అధీకృత అధికారి),
తేది: 24.10.2025 హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల మెయిన్ గేట్ దగ్గర, విజయవాడ-520008 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నంబర్లలలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి బందారు భాగ్యలక్ష్మి భర్త బి. గోవింద రాజులు ...రుణగ్రహీత, 2. శ్రీ బందారు గోవింద రాజులు తండ్రి బి. ఓబులేశప్ప, ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-197, మారుట్ల, కూడేరు, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515711. రుణ ఖాతా నెం. AP/ANP/ANPR/A000000092. | 25-04-2025 & రూ. 8,21,362/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 29-07-2025 / 17-10-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,58,254/- | రూ. 17,21,500/- / బయానా (ఇఎండి) రూ. 1,72,150/- | 25-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 02-12-2025న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 03-12-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్‌డి అనంతపూర్ మరియు ఎస్ఆర్‌డి ఉరవకొండ, కుదేరు మం॥, మారుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని మారుట్ల గ్రా॥, అనంతపురం జిల్లా, సర్వే నెం. 250-2ఎ, డోర్ నెం. 1-63 అసెస్‌మెంట్ నెం. 113 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎం. నాగరాజు ఇల్లు, పడమర: ఈడిగ మహేష్ గౌడ్ స్థలం, ఉత్తరం: గోవిందు రాజులు స్థలం మరియు రోడ్డు, దక్షిణం: రోడ్డు, కొలతలు: ప్లాట్ కొరకు: తూర్పు-పడమర: 50 అడుగులు లేదా 15.00 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 55 అడుగులు లేదా 16.51 మీటర్లు, కొలతలు: స్థలం కొరకు: తూర్పు-పడమర: 21.7 అడుగులు లేదా 6.51 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 24.7 అడుగులు లేదా 7.41 మీటర్లు, 305.55 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన ఇంటి మార్కెట్ విలువ: రూ.4,96,000/- 535.99 చ॥అ॥లు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANOANPRA92, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. శ్రీ వడ్డే రామాంజినేయులు తండ్రి వెంకట రాముడు ...రుణగ్రహీత, 2. శ్రీమతి వడ్డే గౌతమి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 1-314, ముత్తాల గ్రా॥, ఆత్మకూర్ మం॥, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515751. రుణ ఖాతా నెం. AP/ANP/ANPR/A000000057 | 07-01-2025 & రూ. 8,11,495/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 24-05-2025 / 17-10-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,42,654/- | రూ. 19,13,100/- / బయానా (ఇఎండి) రూ. 1,91,310/- | 25-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 02-12-2025న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 03-12-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, ఆత్మకూరు మండలం, గోరిడింఢ్ల/ముత్తల గ్రామం ఫీల్డ్ పరిధిలో అనంతపురం గ్రామీణ ప్రాంతం ఎస్ఆర్‌డి మరియు అనంతపురం ఆర్‌డిలో ఉన్న ఆస్తి. బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 150/1బి పైకి, ఎ. 0.03, హెచ్.ఎస్. 0.012. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: మంగమ్మ ఇల్లు, ఉత్తరం: రోడ్డు. కొలతలు: తూర్పు - పడమర: 60 అడుగులు లేదా 20.19 మీటర్లు, ఉత్తరం - దక్షిణం: 22 అడుగులు లేదా 6.70 మీటర్లు, విస్తీర్ణము: 3 సెంట్లు లేదా 146.66 చ॥గ॥ల స్థలంలో సగం పూర్తైన ఆర్‌సిసి భవనం. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANOANPRA57, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. శ్రీమతి బొప్పాల గాయత్రి భర్త బి. బాల కృష్ణ ...రుణగ్రహీత, 2. శ్రీ బొప్పాల బాలకృష్ణ తండ్రి బి. నాగరాజు ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డోర్ నెం. 4-153, తరిమెట, సింగనమల, అనంతపూర్ జిల్లా - 515611. రుణ ఖాతా నెం. AP/ANP /ANPR/A 000000095. | 25-04-2025 & రూ. 6,44,639/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 29-07-2025 / 17-10-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 7,34,790/- | రూ. 13,36,500/- / బయానా (ఇఎండి) రూ. 1,33,650/- | 25-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 02-12-2025న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 03-12-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, సింగనమల మండలం, తరిమెల గ్రామం, తరిమెల పంచాయతీ ఏరియా, ఎస్ఆర్‌డి పామిడి మరియు ఆర్‌డి అనంతపురం లో ఉన్న ఆస్తి. బాబు వివరం, సర్కారు ఖుష్కి, సర్వే నెం. 580-1బి, ఎ. 5.05, డోర్ నెం. 4-330, అసెస్‌మెంట్ నెం. 580 గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సుంకమ్మ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: వెంకట రాముడు స్థలం, దక్షిణం: రోడ్డు. కొలతలు: స్థలం కొరకు: తూర్పు-పడమర: 19 అడుగులు లేదా 5.795 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 15 అడుగులు లేదా 4.575 మీటర్లు, 266.66 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము 285 చ॥అ॥లు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANOANPRA95, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. శ్రీ మంత్రి నాగరాజు తండ్రి ఎం. చిన్న మల్లేష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి మంత్రి కొండమ్మ భర్త మంత్రి నాగరాజు ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇంటి నెం. 2/437, విద్యాంపేట, అనంతపూర్ (టి) & జిల్లా - 515731. రుణ ఖాతా నెం. AP/ANP/ANPR/A000000112. | 26-03-2025 & రూ. 8,01,002/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 29-07-2025 / 17-10-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,63,249/- | రూ. 16,27,748/- / బయానా (ఇఎండి) రూ. 1,62,774/- | 25-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 02-12-2025న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 03-12-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, బుక్కరాయసముంద్రం మండల ఫీల్డ్, పొద్రాల్ల గ్రామం, ఎస్ఆర్‌డి బుక్కరాయ సముద్రం రూరల్, ఆర్‌డి అనంతపురం వద్ద ఉన్న ఆస్తి. బాబు వివరం, ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 274/1బి2, ఎ. 0.30, ఎ. 0.06 పైకి, పడమర వైపు, ఎ. 0.02, ఎ. హెచ్.ఎస్. 0.008, సరిహద్దులు: తూర్పు: అదే సర్వే నెం. లో నా వద్ద ఉన్న మిగిలిన 4 సెంట్ల ప్లాట్, దక్షిణం: హరిజన ఆంజనేయులు భూమి, పడమర: అదే సర్వే నెంబరులో మిగిలిన స్థలం, ఉత్తరం: రోడ్డు, కొలతలు తూర్పు-పడమర: 17 1/2 అడుగులు లేదా 5.33 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 50 అడుగులు లేదా 15.25 మీటర్లు విస్తీర్ణం: 97.22 చ॥గ॥లు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజయవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPANOANPRA112, డి) IFSC Code: HDFC0004989. | | | | |

**అన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు: 1.** ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. **2.** ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరఫున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "అన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. **5.** బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై అన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com. **7.** ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో **02-12-2025** లేదా అంతకు ముందు చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, నివాసం: డోర్ నెం. 15-12-12, ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, కర్నూలు టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో **02-12-2025న సా. 05.00 గం॥లోగా** సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. **10.** బయానాతో బిడ్డను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండి ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే అన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. **11.** అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు' బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. **12.** ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, **హిందూజ హౌసింగ్ లిమిటెడ్, నివాసం: డోర్ నెం. 15-12-12, ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, కర్నూలు టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003** మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్దేశిత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. **17.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నుల/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. **24.** మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి శ్రీ సి. నాగ నరసింహులు, మొబైల్ నెం. **9885649400**ను సంప్రదించవలెను. **25.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: కర్నూలు, తేది: 24.10.2025 సం/- (అధీకృత అధికారి) -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.


# లైఫ్ సైన్సెస్‌లో 5 లక్షల మందికి ఉపాధి

### భారత్ నుంచి హైదరాబాద్ మాత్రమే.

ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్ కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన మన నగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా...2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే "బయో-డిజిటల్" యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు.

### మా నినాదం "ఇన్వెంట్ ఇన్ తెలంగాణ"...

మా నినాదం మేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన "ఎకో సిస్టం" తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, టీ హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల, ప్రోత్సాహకర విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్-అండ్-ప్లే పారిశ్రామిక పార్కులు, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్ , దేశంలోనే సాటి లేని స్టెమ్ టాలెంట్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, ఎక్కడైనా సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

### ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి....

సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్ , గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్,అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు.

# మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్

ఈ సందర్భంగా నేడు ప్రతిపక్ష కూటమి పార్టీలు పాట్నాలోని ఓ హోటల్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఫొటోను మాత్రమే ప్రముఖంగా ప్రదర్శించారు. మిగతా భాగస్వామ్య పార్టీల నేతల చిన్న ఫొటోలను పోస్టర్లలో ఏర్పాటు చేశారు. అయితే, అందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఫొటో మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన పోస్టర్లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు విమర్శలకు ఎక్కుపెట్టింది. తేజస్వి యాదవ్, ఆయన మద్దతుదారులు.. రాహుల్ నాయకత్వాన్ని అవమానించారంటూ వ్యాఖ్యానించింది. తాజా పరిణామాలపై బీజేపీ నేత షెహజాద్ పూనవాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'నిన్నటి వరకూ రాహుల్ గాంధీయే కూటమి ముఖచిత్రంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని స్పష్టమవుతోంది. ఈ కూటమికి గందరగోళం, విభజన, పదవుల కోసం ఆశ తప్ప.. ఒక లక్ష్యం గానీ, దార్శనికత గానీ లేవు' అంటూ ఎద్దేవా చేశారు.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత


ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

**'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి.**
**పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది**
**పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం**

హైదరాబాద్,అక్టోబర్23(నినాదం).

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.''కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి'' అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికల పైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE -CUM- VIIIth ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT. AT: HAYATH NAGAR
O.S.No. 868 OF 2025
BETWEEN:
Chakrahari Ugandhar Bhattu & Others ...Plaintiffs
And
1.The Tahsildar, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2. All Concerned ...Defendants
To :
All Concerned ... Defendant No.2
Please take notice that the above case is filed by the Plaintiffs for Declaration to Declare the Plaintiffs as legal heirs and successors of Late Sri. Chakrahari Sreedhar Bhatt, as he died intestate on 24-02-2010 leaving behind the Plaintiffs as his sole successors and legal heirs to his movable and immovable properties i.e., All that the Residential land bearing Plot No's 175 and 176, Totally admeasuring an extent of 400 Sq. Yards, in Sy. No.353, Situated at Ragannaguda, H/o. Turkayamjal Village, Abdullapurmet Revenue Mandal, (earlier Hayath Nagar Mandal) Ranga Reddy District, Telangana, which is bounded by North: Plot No.177, South: 30' Wide Road, East: 30' Wide Road and West: Plot No.171 &170, which is referred as Suit Schedule Property and the same is posted to 28-10-2025 for appearance of who are concerned to the above case and those are directed to appear by personal or through their advocates on 28-10-2025 at 10.30 A.M. before the Hon'ble Addl. Junior Civil Judge-Cum-VIII Addl. Metropolitan Magistrate, Ranga Reddy District, At Hayath Nagar, otherwise the matter will be decided on merits.
(By the Order of the Court)
S.SHASHIDHAR RAJU
MEKALA.D.SREEKANTH, Advocates
O/o: Flat No.103, Ist Floor, City Center Complex, Above Bata- Show Room, Margadarshi Colony, R.K Puram, Hyderabad-102
Ph. 7989204462#9440597423)

# దరఖాస్తులు తగ్గినా.. దండిగానే ఆదాయం..

**వైన్ షాపులకు జిల్లా వ్యాప్తంగా 3874 అప్లికేషన్లు..రూ.116కోట్ల ఆదాయం..**

**గతంలో 5057 దరఖాస్తులు.. రూ. 101కోట్ల ఆదాయం..**

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జగన్నాథపురం షాపునకు 102 దరఖాస్తులు**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్23(నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న 88 మద్యం దుకాణాలకు టెండర్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. అయితే గతంలో ఈ షాపులకు 5057 టెండర్లు దాఖలు కాగా ప్రభుత్వానికి రూ.101 కోట్ల ఆదాయం వచ్చింది. అయితే సమాచారం అందే వరకు ఈ సారి దరఖాస్తులు 3874 మాత్రమే వచ్చిన ఆదాయం మాత్రం రూ.116 కోట్ల 23లక్షల వరకు వచ్చింది. గతేడాది కన్నా ఈ ఏడాది దరఖాస్తు రుసుం రూ.లక్ష పెంచ డంతో టెండర్ల సంఖ్య తగ్గినా ఆదాయం మాత్రం రాబట్టడంలో మాత్రం సక్సెస్ అయ్యింది. దరఖాస్తులు స్వీకరించేందుకు ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కాగా గత నెల 26 నుండి ప్రారంభమైన ఈ టెండర్ల ముందుగా ఈ నెల 18వరకు లాస్ట్ డేట్ గా ప్రభుత్వం నిర్ణయం చింది. జిల్లాలో 3799 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అయితే దరఖాస్తుదారుల ను పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గురువారం వరకు గడువు పొడిగించింది. ఈ నేపథ్యంలో దాదాపు 75 కొత్త టెండర్లు దాఖలు కాగా, ఆఖరి ఒక్క రోజే దాదాపు 58 దరఖాస్తులు వచ్చాయి. వీటితో ప్రభుత్వానికి అదనం గా దాదాపు రూ.2.25కోట్ల ఆదాయం సమకూరింది. అయితే కొత్తగూడెం పరిధిలో 775, పాల్వంచ స్టేషన్ పరిధిలో 540, అశ్వారావుపేట స్టేషన్ పరిధిలో 674, భద్రాచలం స్టేషన్ పరిధిలో 827, మణుగూరు స్టేషన్ పరిధిలో 493, ఇల్లందు స్టేషన్ పరిధిలో 565 కలిపి మొత్తం 3874 టెండర్లు దాఖలయ్యాయి.

**ఏజెన్సీ షాపులకు ఫుల్ డిమాండ్..**

ఏజెన్సీ గ్రామాల్లో బెల్టుషాపులతో కాసుల వర్షం కురుస్తున్న నేపథ్యంలో మద్యం వ్యాపారులు ఏజెన్సీ ప్రాంతాల మద్యం దుకాణాలు దక్కించుకోవాలని యోచనతో ఈ షాపులకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఏజెన్సీ మండలాల్లో బెల్టుషాపుల అమ్మకాలు జోరుగా సాగిస్తుండగా, ఏజెన్సీ ప్రాంతాల్లో మద్యం షాపులను దక్కించుకుంటే మండల పరిధిలోని గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగించుకోవచ్చన్న యోచనతో భారీ సంఖ్యలో దరఖాస్తులు చేశారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా మొత్తం 88 మద్యం దుకాణాలు ఉండగా, వాటిలో 44 దుకాణాలు ఏజెన్సీ ప్రాంతాలకు చెందినవే. ఈ షాపులు ఎస్టీలకు కేటాయించడంతో మద్యం వ్యాపారులు సిండికేట్లు బినామీల పేరుతో దరఖాస్తులు అందజేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏజెన్సీ మండలంలోని కేపీ జగన్నాథపురం మద్యం దుకాణానికి 102 దరఖాస్తులు దాఖలు కాగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇదే టాప్ ప్లేస్ లో నిలిచింది. ఇక్కడ ఎక్కువగా ఫంక్షన్ హాళ్లు ఉండడంతో ఈ షాపుకి మంచి డిమాండ్ ఉంటుంది. దీంతో ఈ షాపు దక్కించుకునేందుకు భారీ సంఖ్యలో దాఖలయ్యాయి. కాగా ఈ టెండర్లకు ఈ నెల 27న లాటరీ నిర్ణయించనున్నట్టు జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.జానయ్య తెలిపారు.

# సింగరేణి మరో ముందడుగు

**సింగరేణిలో అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధం**

**ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ సాంకేతిక సహకారంతో ప్రయోగాత్మకంగా ప్లాంటు ఏర్పాటు**

**సింగరేణి ఓవర్ బర్డెన్, ఫ్లై యాష్, మట్టి, నిరుపయోగ మెటీరియల్ నుండి**

**రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తింపు**

**త్వరలోనే పైలట్ ప్లాంటు నిర్మాణం : సీఎండీ ఎన్. బలరామ్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 23(నినాదం):** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ ఎన్.ఎఫ్.టి.డి.సి (నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్) తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్, ఎన్.ఎఫ్.టి.డి.సీ నుంచి ఎన్ఎఫ్టీడీసీ డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ వివరాలను ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను మరింత వేగవంతం చేస్తుందని, దీనిలో భాగంగా సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్ ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను, ఇతర వేస్ట్ మెటీరియల్స్ లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేయడం కూడా జరుగుతుందన్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లభ్యతా శాతం, ఉత్పత్తికి గల అవకాశాలు, వ్యాపార కోణంలో లాభదాయకత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని తదుపరి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామని, కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను ఉన్నట్లు గుర్తించామని, కొత్తగా స్థాపించనున్న పైలట్ ప్లాంటు ద్వారా మరింత సమగ్రమైన సమాచారం లభించనుందన్నారు. సింగరేణి సంస్థతో కలిసి పనిచేయడం తమకెంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (బిజినెస్ డెవలప్మెంట్) రాందాస్, జీఎం (ఎక్స్ ప్లోరేషన్) శ్రీనివాసరావు, ఎన్.ఎఫ్.టి.డి.సి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**



**కల్వకుర్తి, అక్టోబర్ 23 (నినాదం):** ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అన్నది అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా పరిశీలించారు. ఆసుపత్రికి రోజువారీగా ఎంతమంది పేషెంట్లు వస్తున్నారో, వారు ఏ రకమైన వ్యాధులతో వస్తున్నారో కూడా తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి సందర్శన సందర్భంగా రోగులతో మమేకమయ్యారు. వారిని వ్యక్తిగతంగా పలకరించి, ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులకు సరైన వసతులు కల్పించాలని, ఆస్పత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది సహకారం తగిన విధంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రిలో చికిత్స, మందులు, పరీక్షలు వంటి సదుపాయాలు సమృద్ధిగా అందుతున్నాయా అన్నది ప్రత్యక్షంగా రోగుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు అవసరమైన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ బ్రిడ్జి కాదు డేంజర్ బ్రిడ్జి..

**ప్రమాదాలకు నిలయంగా రైల్వే అండర్ బ్రిడ్జి**

**రాత్రి 9 తర్వాత టౌన్ లోకి లారీల ఎంట్రీ..**

**టర్నింగ్ లో బ్యాలెన్స్ తప్పి బోల్తా పడుతున్న యాష్ ట్యాంకర్ లు..**

**గతంలో ఇద్దరు మృతి.. రాత్రి కూలీలకు తప్పిన పెను ప్రమాదం..**

**రోడ్డు నిర్మాణ లోపమా..? డ్రైవర్ల నిర్లక్ష్యమా..?**


**భయాందోళనకు లోనవుతున్న వాహనదారులు**

**అధికారులు స్పందించి ప్రమాదాలకు చెక్ పెట్టాలని వేడుకోలు**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్23(నినాదం) :** కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి డేంజర్ జోన్ గా నిలుస్తోంది. ఈ బ్రిడ్జి కింద ఉన్న మూలమలుపు వద్ద యాష్ ట్యాంకర్లు బ్యాలెన్స్ తప్పి బోల్తా పడుతున్నాయి. ఏడాది కాలంలో ఇది రెండో సారి కాగా ఇతర వాహన ప్రమాదాలు సైతం చోటు చేసుకోవడం పరిపాటిగా మారాయి. కాగా యాష్ ట్యాంకర్ ల మూలంగా గతంలో బాబాయ్ హోటల్ యజమాని శ్రీనుతో పాటు అదే హోటల్ లో పని చేస్తున్న ఓ మహిళ మృతి చెందారు. ఈ ఘటన మరువక ముందే గురువారం తెల్లవారు జామున ఇంటి స్లాబ్ వేసేందుకు వెళ్తున్న కూలీల ఆటోను యాష్ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు కూలీలకు పెను ప్రమాదమే తప్పి చిన్న చిన్న గాయాలతో బయట పడ్డారు. కాగా ఈ అండర్ బ్రిడ్జి



మూలమలుపుల వద్ద జరుగుతున్న ప్రమాదాలతో వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

తెల్లవారు జామున ప్రమాదం జరిగిందిలా...

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ మామిడి తోటకు చెందిన ఐదుగురు కూలీలు రామవరంలో ఓ ఇంటికి స్లాబ్ వేసేందుకు కాంక్రీట్ మిక్సర్ తో పాటు ట్రాలీలో వెళ్తున్నారు. వారి వెనుక నుండి వేగంగా వచ్చిన పాల్వంచకు చెందిన యాష్ ట్యాంకర్ అండర్ బ్రిడ్జి మూలమలుపు వద్ద వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ట్రాలీ వెనుక కాంక్రీటు మిక్సర్ ఉండడంతో ట్యాంకర్ దాన్ని ముందు ఢీకొట్టడంతో కూలీలకు పెద్ద ప్రమాదం తప్పింది. ట్యాంకర్ డ్రైవర్ కు సైతం స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణ లోపమా..? డ్రైవర్ల నిర్లక్ష్యమా..?

కొత్తగూడెంలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. కొత్తగూడెం నడిబొడ్డున ఉండే ఈ బ్రిడ్జి గుండానే ఏ వాహనాలు అయినా వెళ్లాల్సింది. అయితే భారీ వాహనాలు మూల మలుపు తిరిగే సమయంలో బ్యాలెన్స్ తప్పి బోల్తా పడుతున్నాయి. అయితే ఈ ప్రమాదాలకు రోడ్డు నిర్మాణంలో లోపమా..? లేక లారీల డ్రైవర్ల నిర్లక్ష్యమా..? అన్న అనుమానాలు పట్టణ ప్రజల నుండి వ్యక్తమవుతోంది. రోడ్డు మూలమలుపు వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడం, వేగాన్ని నియంత్రించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఈ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ మూలమలుపుల వద్ద యాష్ ట్యాంకర్లు ప్రమాదానికి గురికావడానికి కారణం వాటి ఎత్తు ఎక్కువగా ఉండడంతో పాటు అతివేగంగా నడపడం వలన ఈ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు నిపుణులు వాపోతున్నారు. రోడ్డు కూడా సిమెంట్ కాంక్రీట్ తో నిర్మించడంతో చిన్న వర్షానికి కూడా మూలమలుపు వద్ద టైర్లు జారిపోయి అదుపుతప్పే ప్రమాదం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రాత్రి 9 తర్వాత టౌన్ లోకి లారీల ఎంట్రీ..

కొత్తగూడెం పట్టణంలో రద్దీ దృష్ట్యా భారీ వాహనాలను రాత్రి తొమ్మిది గంటల వరకు అనుమతించరు. దీంతో ఐటిసి, బిటిపిఎస్, కేటిపిఎస్ వంటి కర్మాగారాలతో పాటు ఇసుక తదితర లారీలు కొత్తగూడెం దాటాలంటే బైపాస్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అందుకు పోస్టాఫీస్ సెంటర్ నుండి హేమచంద్రాపురం, అనిశెట్టిపల్లి మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డుకు ప్రయాణించాలి. అయితే రాత్రి సమయంలో లారీలను తొమ్మిది తర్వాత సిటిలోకి అనుమిస్తుండడంతో అటు పోస్టాఫీస్ సెంటర్ నుండి బాబుక్యాంపు వరకు, ఇటు ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి రేగళ్ల క్రాస్ రోడ్డు వరకు సాయంత్రం ఏడు గంటల నుండి లారీలు నిలుపుతున్నారు. దీని మూలంగా క్రాస్ రోడ్ల మూలమలుపుల వద్ద వాహనాలు నిలిపి ఉంచడంతో అనేక ప్రమాదాలకు, ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నాయని పలువురు వాపోతున్నారు. అంతేకాకుండా పోస్టాఫీసు వద్ద వైన్ షాపులు అందుబాటులో ఉండడం... రాత్రి తొమ్మిది తర్వాత సిటిలోకి అనుమతి ఉండడంతో త్వరగా వెళ్లొచ్చన్న ఉద్దేశంతో లారీలు ఇక్కడ అధిక సంఖ్యలో ఆపుతున్నారు. రాత్రి తొమ్మిది తర్వాత ఈ లారీలు ఒక్కసారిగా ప్రధాన రహదారిపైకి వస్తుండడంతో ప్రయాణికులు, వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అండర్ బ్రిడ్జి మూలమలుపుల వద్ద ప్రమదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

**అనుబంధము IV స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే HHFL వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ శ్రీనివాస్ గుర్రం, (రుణగ్రహీత), 2. శ్రీమతి రజిత గుర్రం, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇ.నెం. 3-4-559/ఏ, సుధానగర్, హనమకొండ, వరంగల్, హన్మకొండ, అమృత థియేటర్ దగ్గర, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506001. **రుణ ఖాతా నెం.లు AP/WGL/WRNG/A000000364.** | 07.07.2025 Rs.8,99,024/- | 21.10.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ: (స్థిరాస్తి):** ఆస్తి షెడ్యూల్: వరంగల్ (ఆర్ఓ) ఎస్ఆర్ఓ పరిధిలో తెలంగాణ, హన్మకొండ జిల్లా, హన్మకొండ మండలం, సుధానగర్ డోర్ నెం. 3-4-559/ఏ గల 59.03 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 15'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** 10'-0" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కె. జయకిషోర్ యొక్క ఇ.నెం. 3-4-558, **దక్షిణం:** గుర్రం కళావతి యొక్క ఇ.నెం. 3-4-559. | | |
| 2 | 1. శ్రీ పట్టపురం రాజు, (రుణగ్రహీత), 2. శ్రీమతి పట్టపురం కవిత, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 2-28, వడ్లకొండ, పర్వతగిరి, వడ్లకొండ, గ్రామ పంచాయితి దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506365. **మరియు నివాసం:** 2-27, వడ్లకొండ, పర్వతగిరి, పర్వతగిరి, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506365 **రుణ ఖాతా నెం.లు AP/WGL/WRNG/A000000304.** | 07.07.2025 Rs. 8,39,949/- | 21.10.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ: (స్థిరాస్తి):** ఆస్తి షెడ్యూల్: వర్ధన్నపేట ఎస్ఆర్ఓ పరిధిలో తెలంగాణ-506365, వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామం, నివాస డోర్ నెం. 2-27 భూమి ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 704.00 చ.అ.లు లేదా 200.00 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్‌ఫ్లోర్‌తో గల ఆర్‌సిసి భవనము మరియు భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ఉప్పర్‌పల్లి క్రాస్ రోడ్ నుండి పర్వతగిరి రోడ్డు, **పడమర:** కందికొండ కొమురయ్య ఖాళీ స్థలం, **ఉత్తరం:** పట్టపురం సురేందర్ యొక్క ఖాళీస్థలం, **దక్షిణం:** పట్టపురం రమేష్ యొక్క ఇల్లు. | | |
| 3 | 1. శ్రీ రాజేష్ పిట్టల (రుణగ్రహీత), 2. శ్రీమతి రాజమ్మ పిట్టల (సహ-రుణగ్రహీత), 3. శ్రీ చంద్రయ్య పిట్టల, (సహ-రుణగ్రహీత-2). అందరి నివాసం: ఇ.నెం. 1-34, జానకీపురం, ధర్మసాగర్, వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506151. **మరియు నివాసం:** ఇ.నెం. 1-35/2, జానకీపురం గ్రామం, ధర్మసాగర్ మండలం హనమకొండ జిల్లా, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506151. **రుణ ఖాతా నెం.లు AP/WGL/WRNG/A000000466.** | 07.07.2025 Rs.8,68,904/- | 18.10.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ: (స్థిరాస్తి):** ఆస్తి షెడ్యూల్: హన్మకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, జానకీపురం గ్రామం వద్ద గల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 800.00 చ.అ.లు, 258.00 చ.గ.లు లేదా 215.83 చ.మీ.ల విస్తీర్ణము ఇ.నెం. 1-35/2 ఖాళీస్థలంతో ఆర్‌సిసి గృహము యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** తొట్టె రాజు యొక్క ఇల్లు, **పడమర:** అల్లి యాదగిరి యొక్క ఇల్లు, **ఉత్తరం:** రోడ్డు & పి.లక్ష్మయ్య ఇల్లు, **దక్షిణం:** మందల కొమురయ్య ఇల్లు. | | |

ప్రదేశము: తెలంగాణ, తేది: 24.10.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING
నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్- 362266.
కార్పోరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గోరెగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, మహారాష్ట్ర.

**స్వాధీనతా ప్రకటన** (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)

జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ వారి తేది 24.03.2025న జారీచేసిన ఉత్తర్వులను రికార్డు చేసి తేది 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** మరియు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** వారితో విలీనమైనారు అనంతరం SARFAESI చర్యల క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించిన **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** వారు విలీన కంపెనీ అయిన **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** వారికి బదిలీ చేసినారు.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్(ABCL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టములో సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు మరియు చిరునామా దిగువ తెలుపబడినవి)ను కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **భౌతిక ప్రాయంగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL)** వారికి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| క్ర. సం | రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | స్థిరాస్తి (తనఖాపెట్టిన ఆస్తులు) వివరణ | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | 1. శ్రీ గంగాధర నరేందర్, తండ్రి గంగాధర కిషన్, 2. శ్రీమతి గంగాధర కల్పన భర్త గంగాధర నరేందర్, LAN: ABWARSTS000000732078 | డి.ఎన్. తేది: 08.08.2025 నాటికి 07.08.2025 రూ. 35,31,721/- | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరంగల్ (ఆర్ఓ) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద హన్మకొండ జిల్లా, హన్మకొండ మండలం, హన్మకొండ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 1040/బిలో కవర్‌చేసిన 88.72 చ.గ.లు లేదా 74.17 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము జిడబ్ల్యూఎంసి ఇ.నెం. 2-5-146/ఏ/1 గల ఖాళీ స్థలం ఆస్తితో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రమేష్ ఇల్లు, **పడమర:** ఎస్. రాజయ్య ఇ.నెం. 2-5-146, **ఉత్తరం:** 28' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ప్లాట్. ఆస్తి యజమాని: **గంగాధర నరేందర్** ప్రస్తుత కన్‌స్ట్రక్షన్ అండ్ బిల్డింగ్‌తో పాటు. | 22.10.2025 (లాంఛనప్రాయ స్వాధీనత) |
| 2. | 1. మెస్సర్స్ కాలా ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్ కళ్యాణ్ కుమార్ చల్లా, 2. శ్రీ కళ్యాణ్ కుమార్ చల్లా, తండ్రి ఉపేందర్ చల్లా, 3. శ్రీమతి చల్లా లావణ్య, భర్త చల్లా కళ్యాణ్ కుమార్, 4. శ్రీమతి మణెమ్మ చల్లా, భర్త ఎల్లయ్య సిరిగిరి, 5. శ్రీ ఉపేందర్ చల్లా, తండ్రి ఎల్లయ్య చల్లా, LAN: ABWARSTS000000770364 | డి.ఎన్. తేది: 08.08.2025 నాటికి 07.08.2025 రూ. 26,72,820/- | జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ గ్రామం, గ్రామపంచాయతీ మరియు మండలంలో గల 591.97 చ.గ.లు లేదా 495.005 చ.మీ.ల విస్తీర్ణము, ఇ.నెం. 1-130/2 గల ఖాళీస్థలం ఆస్తితో ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** గుంటో దామోదర్ ఇల్లు, **పడమర:** శ్రీనివాస్ ఇల్లు, **ఉత్తరం:** చల్లా బతుకమ్మ ఇల్లు, **దక్షిణం:** రోడ్డు. ప్రస్తుత కన్‌స్ట్రక్షన్ అండ్ బిల్డింగ్‌తో పాటు. | 22.10.2025 (లాంఛనప్రాయ స్వాధీనత) |
| 3. | 1. మెస్సర్స్ వెంకటేశ్వర ట్రాన్స్‌పోర్ట్ ప్రొప్రైటర్ వేణు గోపాల్ రెడ్డి దాడి, 2. శ్రీ వేణు గోపాల్ రెడ్డి దాడి తండ్రి నరసింహా రెడ్డి డి. 3. శ్రీమతి దాడి ఉమా రాణి భర్త వేణు గోపాల్ రెడ్డి దాడి LAN: ABHYDSTS000000503152 | డి.ఎన్. తేది: 08.08.2025 నాటికి 07.08.2025 రూ. 26,71,695.42/- | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, చిర్యాల గ్రామం & గ్రామపంచాయతి వద్దగల మొత్తం ప్లింత్ ఏరియా 800 చ.అ.లు ఏసిసి తో మొత్తం 210 చ.గ.లు లేదా 175.65 చ.మీ.ల విస్తీర్ణం, 74చ.అ.ల ప్లింత్ ఏరియా తో (325 చ.అ.లతో) 78 చ.గ.ల విస్తీర్ణంగల గ్రామకంఠంలో 302 చ.గ.లలో ఓపెన్ ప్లాట్, నివాస ఇం.నం. 1-51 యొక్క భాగము, మరియు 726 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో 132 చ.గ.ల విస్తీర్ణం, గ్రామకంఠంలో ఓపెన్ ప్లాట్, నివాస ఇం.నం. 1-50/1 గల గృహము యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 15'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 5'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** మల్లారెడ్డి ఇల్లు, **పడమర:** బాబుమియా ఇల్లు. ప్రస్తుత కన్‌స్ట్రక్షన్ అండ్ బిల్డింగ్‌తో పాటు. | 21.10.2025 (లాంఛనప్రాయ స్వాధీనత) |

ప్రదేశం : వరంగల్, భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణ, సం/- అధీకృత అధికారి
తేది : 24.10.2025 ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: చిరునామా : శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

**వేలం అమ్మకం నోటీసు సహిత ఇ.-వేలం అమ్మకపు ప్రకటన**
(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, దిగువ తెలిపిన రుణ ఖాతాలలో బకాయిలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన దిగువ ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

**దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) హరి ప్రియ మెడికల్ & జనరల్ స్టోర్స్,** ప్లాట్ నం. 6, సరస్వతి నగర్ కాలనీ, లోతుకుంట, అల్వాల్, హైదరాబాద్ 500010 తెలంగాణ **మరియు** ప్లాట్ నెం. 25 (పార్ట్) సర్వే నెం. 21 (పి) మరియు 23 (పి) గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు, హైదరాబాద్ 500010 తెలంగాణ. **2.) భక్తవత్సల లక్ష్మీ భవాని,** ప్లాట్ నెం. 25 (పి) ప్రశతి విహార్ కాలనీ కౌకూర్ అల్వాల్ హైదరాబాద్ 500010 తెలంగాణ **3) రాధా కృష్ణ భక్తవత్సల,** ప్లాట్ నెం. 25 (పి) ప్రశతి విహార్ కాలనీ కౌకూర్ అల్వాల్ హైదరాబాద్-500010 తెలంగాణ

**రుణ ఖాతా నెం. 31150310, రావలసిన బకాయి మొత్తం: 10.01.2025 నాటికి రూ. 70,90,848/-** (రూపాయలు డెబ్బై లక్షల తొంభై వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేది వరకు తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/ వ్యయాలు.

**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారములు ఏవైనా ఉంటే వాటి వివరాలు: లేవు.**

**స్థిరాస్తుల వివరాలు:** ఐటం నెం: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (ఇంతకుముందు మల్కాజిగిరి మండలం మరియు రంగారెడ్డి జిల్లా) ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, అల్వాల్ సర్కిల్, మండలంలో కౌకూర్ గ్రామంలో గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన 2300 చ.అ.ల బిల్టప్ ఏరియాతో 145.83 చ.గ.లు లేదా 121.91 చ.మీ.ల విస్తీర్ణము సర్వే నెం. 21(పి), 22(పి) మరియు 23(పి), నెం. 25(భాగము) గల ప్లాట్‌పై నివాస సగంపూర్తి అయిన డూప్లెక్స్ ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 24, దక్షిణం: ప్లాట్ నెం. 25(భాగము), తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 34.


| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేది & సమయం | బయానాకు ఆఖరి తేది & సమయం |
|---|---|---|---|---|
| Rs.92,17,181/- | Rs.9,21,718/- | Rs.1,00,000/- | 30.11.2025న ఉ. 11 గం.ల నుండి మ. 12.00 గం.ల వరకు | 29.11.2025న సా. 06.00 గం.ల వరకు |

**టెండర్-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు:**

1) 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న విధంగా ఆయా తేదీలలో వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్‌లో వేలం అమ్మకం ఉంటుంది. 2) ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా https://www.bankeauctions.com తో పేరు నమోదు చేసుకోవడం ద్వారా పొందవచ్చును) తమ బయానాను లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా దాఖలు చేయవచ్చును. బయానాను హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ పేరున తీసి రిజర్వు ధరలోని 10% బయానాను ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలెను. వెబ్‌పోర్టల్‌లో బిడ్డరు రిజిస్ట్రేషన్ (ఒకసారి) తరువాత కాగోరు బిడ్డరు/కొనుగోలుదారు బిడ్ డాక్యుమెంట్లు దాఖలుకు ఆఖరి తేదీ & సమయంలోగా వెబ్‌పోర్టల్ నందు దిగువ డాక్యుమెంట్ల యొక్క కాపీలను అప్‌లోడ్ చేయవల్సిందిగా కోరబడుతున్నారు. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) ధృవీకరణ రుజువు/ చిరునామా రుజువు (కెవైసీ) అనగా ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలగునవి. ఇవి లేని బిడ్డు తిరస్కరించబడును. అనుబంధం-2 & 3 యొక్క స్కాన్ చేసిన కాపీ అప్‌లోడింగ్ (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును). తగువిధముగా పూర్తి చేసిన తరువాత సంతకం చేయవలెను. 3) ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ రూపొందించడంలో, బిడ్ డాక్యుమెంట్‌ల దాఖలులో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/డిమాన్‌స్ట్రేషన్‌లో సహాయం అవసరం అయితే **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెం బిల్డింగ్ నెం. 301, గుర్‌గావ్, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్ట్ హెల్ప్‌లైన్ నెంబర్లు: 124-4302020/21/22/23, 7291981124 / 1125 / 1126, సేల్స్ ఎంక్వయిరీస్: sales@bankeauctions.com, 7291981129** వారిని సంప్రదించవచ్చును. 4) వేలం కొరకు కాగోరు బిడ్డర్లు వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె కొరకు అతను/ఆమె వేసిన బిడ్డింగ్‌ను ప్రభావితం చేస్తూ వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు. 5) కాగోరు బిడ్డర్లు మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: **శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇ.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016 నుండి టెండర్ ఫారమ్‌లను పొందవచ్చును.** 6) కాగోరు బిడ్డర్లు ప్రకటించబడిన టెండరు సహిత వేలం అమ్మకం యొక్క **29.11.2025న సా.6.00** గం.ల వరకు లేదా ఆలోగా "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలోని 10% బయానాను పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, అధీకృత అధికారికి సీలు వేసిన ఎన్వలప్‌లో సూచించిన టెండర్ ఫారమ్‌లో మాత్రమే తమ బిడ్లను దాఖలు చేయవలెను. 7) ఆస్తి మరియు ఇతర వివరాల తనిఖీ కొరకు కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇం.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016 అధీకృత అధికారి ఎ. నర్సింగ్‌రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)** వారిని సంప్రదించవచ్చును. ఆస్తి/లు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన విక్రయించబడతాయి. 8) ప్రకటించబడిన టెండరు-సహిత-వేలం అమ్మకం యొక్క **30.11.2025న ఉదయం 11:00** గంటలలోగా కాగోరు బిడ్డర్‌ల సమక్షంలో సీలు చేయబడిన టెండర్లు తెరవబడతాయి. సాధారణంగా ఇది సీలు వేసిన టెండర్ల ద్వారా జరిగినప్పటికీ, ముగిసిన టెండరు ప్రక్రియలో అత్యధిక బిడ్ కంటే ఎక్కువ కోట్ వేయాలనుకునే ఆసక్తి గల బిడ్డర్ల మధ్య అధీకృత అధికారి తన ఏకైక విచక్షణ మేరకు బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు ఇట్టి పరిస్థితులలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి అమ్మకం సంక్రమించబడును. అయినప్పటికీ అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది. 9) విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో సహా) అమ్మకం పూర్తి అయిన మరుసటి పని దినము దాటకుండా లేదా అదే రోజున వెంటనే చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం నిర్ధారించబడిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించవలెను. విఫలమైతే మొదటి 25% డిపాజిట్‌ను జప్తు చేసుకోబడును. ఎట్టి పరిస్థితుల్లోనూ అది తిరిగి చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ పైన తెలిపిన విధముగా పూర్తి బిడ్ మొత్తంలోని 25%ను చెల్లింపు చేయడంలో విఫలమైనట్లయితే, తరువాత విజయవంతమైన బిడ్డర్ అమ్మకమును పూర్తి చేయబడానికి పరిగణించబడతారు. 10) నిర్దేశించిన సమయంలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలము పొందిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారు పేరున అధీకృత అధికారి ద్వారా అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడును. 11) విజయవంతమైన కొనుగోలుదారు చట్టం ప్రకారం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్ కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి. 12) విజయవంతమైన బిడ్డర్ ప్రభుత్వ రంగ సంస్థ మరియు స్థానిక సంస్థలు, ప్రభుత్వానికి చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే వాటిని కూడా చెల్లించవలెను. 13) ఎటువంటి ముందస్తు నోటీస్ లేకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలో దేనినైనా మార్పుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో దేనినైనా మార్పుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకనే వేలమును నిలిపివేయు/వాయిదా వేయు/రద్దుచేయు మరియు టెండరు లేదా ఏదేని బిడ్ లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 23.10.2025 సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్తీక మాసం పర్వదినాల సందర్భంగా గురువారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
హైదరాబాద్, (నినాదం)



# తల్లి బిడ్డకు సరైన పోషణతోనే ఆరోగ్యం

### ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం):** తల్లిబిడ్డకు సరైనపోషణతో ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.గురువారం గుండారంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుం దని పేర్కొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, తల్లులు, చిన్నారులకు గుడ్లు,పాలు, బాలామృతం, స్నాక్స్ వంటి నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేస్తోందన్నారు.సరైనపోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపు నిచ్చారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 33అంగన్వాడి భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.పాతభవనాలకు మరమ్మతులు, లైటింగ్, బాత్రూములు, వంటగదుల సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు పంపించామని, త్వరలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లోఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మినీ అంగన్వాడి సెంటర్లలో పనిచేస్తున్న టీచర్లను అప్గ్రేడ్ చేసి సమాన వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నర్సరీ తరగతులను ప్రారంభించబోతోందని, నర్సరీ నుండి నాలుగవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. తరువాత పోషకాహార పదార్థాలు తయారు చేసిన అంగన్వాడీ టీచర్లకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని పండ్లు, దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఐసీడీఎస్ పీడీ రసూల్ బీ, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## ఖరీఫ్ నాటికి సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తిచేయాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు..
పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను
పరిశీలించిన కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 23:(నినాదం):** 2026 ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీరు అందించే విధంగా ప్రణాళికతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు,దమ్మాయిగూడెంలలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకే జీలోని పాలేరు లింకుకెనాల్ టన్నెల్ పను లను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగిం చుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని సూచిం చారు. నిర్మాణంలో ఎదురవు తున్న ఇబ్బం దులను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవం తంగా అయ్యేలా చూడాలని అధికారు లను ఆదేశించారు. 8.2కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి లని, సీతా రామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్య టనలో కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలా యపాలెం మండల తహసీల్దారు విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేలైన పచ్చి మేత పశుగ్రాసాల పాడితో ఆర్థిక అభివృద్ధిని

### పశు వైద్య అధికారి ఉమాకుమారి



**మధిర, అక్టోబర్ 23 (నినాదం):** మధిర మండలంలో చిలుకూరు, నిదానపురం, మడుపల్లి గ్రామాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధినివారణ టీకాల శిబిరాలను పశువైద్యాధికారి ఉమా కుమారి ప్రారంభించి శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా పశుపోషకులను ఉద్దేశించి ముఖ్యంగా గ్రామాలలో సన్న కారు చిన్న కారు రైతులు తక్కువ పెట్టుబడి తో పాడి పశువులను శాస్త్రీయ పద్దతిలో మేలైన పశుగ్రాసాలతో మేపినట్లైతే అధికపాల దిగుబడితో ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకాలను పశు వైద్య సిబ్బందితో వేయించాలని తెలియజేశారు.

## జిల్లా వ్యాప్తంగా 599 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

### రూ.14,15,917 నగదు స్వాధీనం

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం) :** నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 19 నుంచి 22 వరకు పేకాట ఆడుతున్న 599 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో మొత్తం 138 కేసులు నమోదు చేసి రూ.14,15,917 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిజామాబాద్ డివిజన్ లో పరిధిలో 42 కేసులు నమోదు చేసి 180 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.5,13,402 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో 44 కేసులు నమోదు చేసి 232 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.5,51,785 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బోధన్ డివిజన్ పరిధిలో 52 కేసులు నమోదు చేసి, 187 మందిని అరెస్ట్ చేసి రూ.3,50,730 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

### సోలార్ పవర్ సరఫరా చేసే

## విద్యుత్‌లైన్ల ఏర్పాట్లపై పరిశీలన

### ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి



**మధిర, అక్టోబర్ 23 (నినాదం):** మధిర సబ్ డివిజన్ పరిధిలో ఎర్రు పాలెం మండలం వెంక టాపురం సబ్ స్టేషన్కు అనుసంధానంగా సోలార్ విద్యుత్తు అందించే క్ర మంలో భాగంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్ప త్తి లక్ష్యంగా విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు రాజుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రస్తుతం ఉన్న వెంకటాపురం సబ్ స్టేషన్కు సమీపంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును సరఫరా చేసేందుకు ఏర్పాటు చేయబోయే విద్యుత్ లైన్స్ ను ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళా స్వయంసహాయక గ్రూపులకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే విధంగా ఎస్‌జిహెచ్ గ్రూపు నిర్వహణలో ఏర్పాటు చేసే ఈ ప్లాంట్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి గావించి దానిని వెంకటాపురం సబ్ స్టేషన్కు అనుసంధానం చేయ నున్నారు.కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ, సర్కిల్ ఆఫీస్ కమర్షియల్ ఏడిఈ నాగమల్లేశ్వరరావు, ట్రాన్స్ఫార్మ్స్ ఏఈ భోజ్యా, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈజి అనూష, ఎర్రుపాలెం మండలం ఏడిఓ సురేందర్, ఏపిఎం హరి నారాయణ పాల్గొన్నారు.

# ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు

### కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

గంజాయి కేసులతో సంబంధం ఉన్న వ్యక్తులకు కౌన్సిలింగ్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్23(నినాదం):** గంజాయి కేసులతో సంబంధం ఉన్న వారు ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చైతన్యం - (డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం)లో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి కేసులతో సంబంధం ఉన్న వ్యక్తులకు తన కార్యాలయంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి కేసులో సస్పెక్ట్ షీట్స్ తెరవబడి ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా పెట్టడం జరిగిందని అన్నారు. గతంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయం, సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రవర్తన మార్చుకోని వ్యక్తులపై ఖచ్చితంగాచర్యలు తీసుకుంటామని తెలిపారు. కష్టపడి సంపాదించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా గడపాలని సూచించారు.డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించడంలో పోలీసువారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించి భద్రతా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, జూలూరుపాడుసీఐ శ్రీలక్ష్మి, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా

## అభివృద్ధి సాధించాలి

### తహసిల్దార్ రాంబాబు



**మధిర, అక్టోబర్ 23 (నినాదం):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనితహసిల్దార్ రాంబాబు సూచించారు, మహిళా శక్తిలో భాగంగా గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన జిరాక్స్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఏపిఎం సత్యనారాయణ రాజు, మాజీ సర్పంచ్ పులి బండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు దుం పా వెంకటేశ్వర రెడ్డి, ఐకెపి సీసీలు రమాదేవి, పుల్లయ్య, మురళి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, భారతి, సీఈవో శ్రీనివాసరావు, గ్రామ దీపికలు దారెల్లి రమాదేవి, లబ్ధిదారు కొరకప్పు నాగమణి, మండల సమైక్య అధ్యక్షురాలు కొట్టే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోద్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం నగరంలోని బ్యాంక్ కాలనీలోని ప్రమోద్ నివాసానికి షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్ లు వెళ్లి ప్రమోద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు లక్షల రూపాయలు అందించారు. ప్రభుత్వం తరఫున కోటి రూపాయలు పరిహారం కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం నిజామాబాద్ పట్టణంలో 300 గజాల ఇంటి స్థలం అందిస్తున్నా టమన్నారు. ఆర్థికంగా సహాయం చేయగలం కానీ వారి కుటుంబానికి మానసికంగా జరిగిన గాయాన్ని ఎవరు పూడ్చ లేరన్నారు. ప్రమోద్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. నిజామాబాద్‌లో రౌడీషీటర్ దాడిలో వీరమరణం పొందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పోలీసు వర్గాల్లో కొంతమేర ఉపశమనం కలిగించిందన్నారు.ప్రమోద్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన త్యాగం పోలీసు శాఖ గౌరవాన్ని పెంచి ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెరిగిందన్నారు. పోలీస్ శాఖ సిబ్బంది భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు.



భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు నివారించేందుకు పోలీసులకు ప్రభుత్వం నైతిక బలం అందిస్తుందన్నారు. ప్రమోద్ కుటుంబానికి అందించే ఈ సాయం ఆయన చేసిన సేవలకు ప్రభుత్వ గౌరవ సూచకమని, ఇది పోలీసు శాఖలో ప్రతి సభ్యుడికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రమోద్ త్యాగం పోలీసు వ్యవస్థలో కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలిచిపోతుందని కొనియాడారు.

### నూతన విద్యార్థులందరికీ

## హాస్టల్ అడ్మిషన్ ఇవ్వాలి




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం) :** తెలంగాణ యూనివర్సిటీలో నూతనంగా ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాల మంజూరు అయ్యాయని విద్యార్థులకు అందరికీ హాస్టల్ అడ్మిషన్ ఇవ్వాలని, రెండో పీజీ విద్యార్థులకు హాస్టల్ అడ్మిషన్స్ ఇవ్వొద్దని పిడిఎస్‌యూ యూనివర్సిటీ నాయకులు అక్షయ్,గౌతంరాజ్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కు తే. యూపిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ లోనూతనకోర్సులు వచ్చాయని, కోర్సులకు సంబంధించి నటువంటి ఫ్యాకల్టీ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.గర్ల్స్‌కు నూతన హాస్టల్స్ నిర్మించాలని, యూనివర్సిటీలో నూతన కోర్సులకు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యార్థుల దగ్గర హాస్టల్ డిపాజిట్ ను తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో అనేకమంది రెండో పిజి చేసే విద్యార్థులకు హాస్టల్ అవకాశమిచ్చారని వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు రాకేష్, హుస్సేన్, బీమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాక్లూర్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

### గొట్టుముక్కలలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను,గొట్టుముక్కలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీ స్కూల్ ను సందర్శించి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడి గుడ్లు, నిర్ణీతరోజులలో మాంసాహారం, అరటి పండ్లు అందిస్తు న్నారా అని ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. బాలికలకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.నాసిరకమైనబియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కాగా, పాఠశాలలో తుది దశలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయించాలని ఏ.ఈ ఉదయ్ కిరణ్ కు సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులు ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

గొట్టిముక్కల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, రికార్డులలో పొందుపర్చిన వివరాలను తనిఖీ చేశారు. నిర్దేశించిన విధంగా వివరాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత అధికా రులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా కొనసాగేందుకు వీలుగా అవలంభించాల్సిన పద్ధతుల గురించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోకుం డా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే మిల్లులకు తరలించి, ట్రక్ షీట్లు తెప్పించుకోవాలని, వేగంగా ట్యాబ్ ఎంట్రీలు జరిపించాలని ఆదేశించారు.

### బాబా ఆలయంలో బిఆర్ఎస్

## నాయకులు ప్రత్యేక పూజలు



**ఖమ్మం, అక్టోబర్ 23(నినాదం):** షిరిడి సాయిబాబా ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం ఖమ్మం నగర పరిధిలోని మధురానగర్ షిరిడి సాయిబాబా ఆలయంలో పూజా కార్యక్రమంలో షిరిడిసాయి నాధుని దర్శించుకున్న అనంతరంఅన్నదానకార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ సుడా చైర్మన్ బస్సు విజయకుమార్, మాజీ పువ్వాడ అజయ్‌కుమార్ పువ్వాడ అజయ్ కుమార్ రవికిరణ్, బి.ఆర్.ఎస్ యువజన విభాగం నాయకుడు దేవబత్తని కిషోర్, మెడబోయిన నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలి

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను
అప్రమత్తం చేయాలి..
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్
బోడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ
సిబ్బందికి పలు సూచనలు..
పలు రికార్డులు పరిశీలన






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్23 (నినాదం):** బాధితులకు సత్వర న్యాయం అందించేం దుకు పోలీసులు కృషి చేయాలని, సైబర్ నేరాల బారిన పడ కుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ నిత్యం అవగా హన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బోడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.బోడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు.పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలిం చారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకో వాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్‌స్టషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100కు ఫోన్‌రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### 29న రక్తదాన శిబిరాన్ని

## విజయవంతం చేయండి

### ఎస్సై సంతోష్..



**పాలేరు,అక్టోబర్ 23(నినాదం)** నేలకొండపల్లి పోలీస్ అమర వీరుల వారోత్స వాల్లో సందర్భం గా ఈనెల, 29న నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నేల కొండపల్లి ఎస్సై సంతోష్ కోరారు. రోడ్డు ప్రమాద బాధితులు, తలసే మియా,సికిల్ సెల్, డెంగ్యూ వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల సమయానికి బ్లడ్ బ్యాంకులో రక్త నిలువలు లేక పోవడం వల్ల మరణాలకు గురవుతున్నారని, అలాంటి వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొ ని రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తు న్నామని,ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని సూచించారు. శిబిరానికి మండల ప్రజలు, యువతీ, యువ కులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నర్సింగ్ స్టూడెంట్స్ ' క్యాపింగ్ డే సెరోమని'

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి

**ఖమ్మం,అక్టోబర్ 23(నినాదం):** టేకుల పల్లి (వి)లోని ఎం.పి. హెచ్. డబ్ల్యు.(స్త్రీ )ట్రైనింగ్ స్కూల్‌లో జిల్లా మేనేజర్ వేల్పుల విజయలత ఆధ్వర్యంలో “క్యాపింగ్ డే కార్యక్రమం” ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. కళావతి బాయి హాజరై విద్యార్థినులను ఆశీర్వదించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డీపీహెచ్ఎన్ఓ. శేషు పద్మ, వైద్యాది. కారులు,





బోధక సిబ్బందిపాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతిబాయి మాట్లా డుతూ ట్రైనింగ్ పూర్తి చేసుకుం టున్న విద్యార్థినులు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని, తమ సేవలను సమాజానికి అంకితం చేయాలని, విద్యార్థి నులు వైద్య సేవా ప్రమాణాలు తీసుకొని తమ వృత్తిపట్ల నిబద్ధతను ప్రకటించా లన్నారు.క్యాపింగ్ డే వేడుక ఎంతో ఉత్సాహంగా, గౌరవప్రదంగా సాగింది.

# ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు..

### పాల్వంచ మండలంలో ఎమ్మెల్యే కూనంనేని బిజీబిజీ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్23(నినాదం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో దంతేల బోర ,జగన్నాధపురం, కేశవాపురం, బసవతార కాలనీ, సూరారం గ్రామాలలో రెండు కోట్ల 30 లక్షల అంచనా కలిగిన సిసిరోడ్లకు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..పాల్వంచ మండలంలో ప్రజలు 24 వేలకు పైగా మెజారిటీ ఇచ్చి నన్ను గెలిపించుటకు కృషిచేసిన అందరికీ రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతోనే రాష్ట్రం,కేంద్రం,ఇంకా అనేకరకాల నిధులు తెచ్చి కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, పట్టణంలో ప్రతివీధి, ప్రతిగల్లీకి. రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్య, తదితర సమస్యలు పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాని తెలిపారు. రోడ్లు లేని గ్రామం, పట్టణం, వీధి అంటూ లేకుండా చేస్తానని, ప్రభుత్వ సహకారంతో నిధులు రాబట్టి గ్రామాల్లో, పట్టణవీధుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని. దీనికి అన్నివర్గాల వారు మంచిగా సహకరిస్తున్నారన్నారు.కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర నాయకులు. కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు ఇట్టి వెంకట్రావు,అన్నారపు వేంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, సెనగరరపు శ్రీనివాస రావు, నరహరి నాగేశ్వరావు, వైఎస్ గిరి, రెహమాన్, గౌస్, ఖరీం, మన్నెం వెంకన్న, విజయ్ కుమార్, హరి,మద్దెల వీర మోహన్ రావు, చందూలాల్,ప్రేమ్ కుమార్,అల్లి వేంకటేశ్వర్లు, ఎరుకుల వేంకటేశ్వర్లు, పి.వేంకటేశ్వర్లు, సతీష్, చెన్నయ్య, శ్రీరామ్, సత్యనారాయణ, వివిధ శాఖ అధికారులు, మిత్రపక్షనాయకులు తదితరులు పాల్గొన్నారు.





HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయము: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.


| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ యేల్చూరి వెంకట చంద్ర శేఖర్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి యేల్చూరి విజయ లక్ష్మి .....సహ-రుణగ్రహీత, డి.నెం. 27-2-182, 11వ క్రాస్ రోడ్డు, బాలాజీ నగర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524002. రూ. 42,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000506. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 41,59,892/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్ - 2, బాలాజీ నగర్, 17వ క్రాస్ రోడ్, వార్డ్ నెం. 27-1, డోర్ నెం. 689 దగ్గర, పట్టా నెం. 33, సర్వే నెం. 538, ఎ. 5.02 సెంట్ల భూమి ఉంది, దీనిలో ఎ. 4.00 సెంట్లు లేఅవుట్ ప్లాన్‌లుగా విభజించబడ్డాయి, దాని దక్షిణం వైపు 21 అంకణాలు 40 చ.అ.లు లేదా 172.44 చ.గు.ల స్థలం, దానిలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు మొదలైనవి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వేపకొమ్మ సీతాలక్ష్మమ్మ భర్త వి. వెంకట నరసయ్య స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: అది కృష్ణయ్య మొదల్యార్ తండ్రి ఆది మాణిక్య మొదల్యార్ స్థలం. ఈ సరిహద్దుల లోపల 21 అంకణాలు 40 చ.గు.లు లేదా 172.44 చ.గు.ల స్థలం, దానిలో 1224 చ.అ.లు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్.సి.సి. రూఫ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సెట్టర్, సెక్యూరిటీ డిపాజిట్ హ్యాండ్ పంప్, మొదలైనవి మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో. | | |
| 2 | 1. శ్రీ వెంకటేశ్వర్లు కష్పాల ....రుణగ్రహీత 2. శ్రీమతి పద్మ కష్పాల ....సహ-రుణగ్రహీత, డి.నెం. 17-28-38, శివ సంజీవని కాలనీ, నరసరావుపేట, అర్బన్, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522601. రూ. 5,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000258. | 06-10-2025 | 14/10/2025 & 11/10/2025 నాటికి రూ. 5,02,028/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, నరసరావుపేట పట్టణంలో, టి.ఎస్. నెం. 167లో 48.4 చ.గు.ల విస్తీర్ణంలోని స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్, పడమర: చల్లా వెంకటేశ్వర్లు స్థలం, ఉత్తరం: చిలక చిట్టి బాబు స్థలం, దక్షిణం: కొమెర అంకమ్మ స్థలం. | | |
| 3 | 1. శ్రీ వంశీ యెల్లా ....రుణగ్రహీత, 2. శ్రీ ప్రకాష్ యెల్లా ....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి కుమారి యెల్లా ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 4-67/ఎ, తొక్కిరెడ్డిగూడెం గ్రా॥, బాబు జగ్జీవన్ రామ్ వీధి, గోపాలపురం మం॥, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదురుగా, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, రూరల్, గోపాలపురం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 534316. రూ. 7,10,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/ELRU/A000000494. | 06-10-2025 | 10/10/2025 & 09/10/2025 నాటికి రూ. 7,33,156/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, భీమవోలు గ్రామ పంచాయతీ, తొక్కిరెడ్డిగూడెం గ్రామం - భీమోలు కుగ్రామం, తొక్కిరెడ్డిగూడెం గ్రామం తాలూకా ఆర్. సర్వే నెం: 61, సమీప డోర్ నెం: 4- 43, 145.2 చ.గు.ల విస్తీర్ణములో ఉన్న స్థలంతో పాటు ఆర్.సి.సి. దాబా యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: సరిహద్దులు: ఉత్తరం: చాపల వెంకాయమ్మ స్థలం మరియు 3 అడుగుల వెడల్పు మార్గం, దక్షిణం: గాలిని నాగేంద్ర వరప్రసాద్ ఇల్లు, తూర్పు: జొన్నకూటి ప్రసాదరావు స్థలం, పడమర: చాపల వెంకట్రావు ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ వలి అహమద్ షేక్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఫర్హాన షేక్ ....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 1-317, వెంకటపాలెం, వెంకటపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522503, రూరల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522503, రూ. 12,80,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000714. | 06-10-2025 | 09/10/2025 & 09/10/2025 నాటికి రూ. 11,75,439/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్: గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ దుగ్గిరాల, దుగ్గిరాల మం॥, కంటంరాజు కొండూరు గ్రా॥, కంటంరాజు కొండూరు గ్రామ పంచాయతీ ఏరియా, 189 1/4 చ.గు.లు లేదా 161.87 చ.మీ.ల విస్తీర్ణంలోని గ్రౌండ్ ఫ్లోర్ భవనంతో కూడిన భూమి మరియు ఆర్‌సిసి భవనం డి.నెం. 186, డోర్ నెం. 1-30, అసెస్మెంట్ నెం. 34, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు (ఆర్‌సిసి 1058): తూర్పు: షేక్ ఖుదా భాషు సాహెబ్‌కు చెందిన కాంపౌండ్ వాల్ - 371 1/2 లింకులు, దక్షిణం: షేక్ ఖాసిం సాహెబ్ స్థలం - 102 లింకులు, పడమర: పంచాయతీ రోడ్డు - 37 1/2 లింకులు, ఉత్తరం: షేక్ సుభానీ బీబీకి చెందిన స్థలం - 106 లింకులు. | | |
| 5 | 1. శ్రీ తిరుపతయ్య మొండితోక ....రుణగ్రహీత, 2. శ్రీ కుమారి మొండితోక ....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 5-86, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, మాగల్లు, మాగల్లు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్ - 521185,మాగల్లు, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521185. రూ. 9,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/ VJDA/A000000086. | 06-10-2025 | 09/10/2025 & 09/10/2025 నాటికి రూ. 8,59,940/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, నందిగామ మం॥, మాగల్లు గ్రామ పంచాయతీ వద్ద ఆర్.ఎస్. నెం. 383/1లో 121 చ.గు.ల విస్తీర్ణములో నిర్మించిన భూమి మరియు ఆర్.సి.సి. భవనము డోర్ నెం. 1-204ఎ, అసెస్మెంట్ నెం. 200లో గల యావదాస్తి. ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: డాక్యుమెంట్ నెం: 5692/2020. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: వై. వీర వసంతయ్య కు చెందిన ఆస్తి, పడమర: ఎం. కృష్ణ కు చెందిన ఆస్తి, ఉత్తరం: ఎం. రామ కోటేశ్వరరావుకు చెందిన ఆస్తి. | | |
| 6 | 1. శ్రీ తిన్నెలపూడి శ్రీనివాసులు ....రుణగ్రహీత, 2. శ్రీమతి తిన్నెలపూడి మారుతి ....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 00, పల్లెపాలెం, మన్నేలు, మన్నేలు, పల్లెపాలెం, మన్నేలు, రూరల్, గూడూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524405. రూ. 8,20,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NPT/NAID/A000000058. | 06-10-2025 | 14/10/2025 & 11/10/2025 నాటికి రూ. 8,20,764/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మనుబోలు మండలం, బద్దెవోలు గ్రామ పంచాయతీ పరిధిలు, బద్దెవోలు గ్రామం, ఎల్.పి.ఎం. నెం. 267, సర్వే నెం. 212-బి, 38.04 అంకణాలు లేదా 304.32 చ.గు.ల స్థలం, ఆర్.సి.సి.నిర్మిత స్లాబ్ గృహము అసెస్మెంట్ నెం. 435 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గుమ్మడి గోపాలయ్య ఖాళీ స్థలం, దక్షిణం: వరిగొండ తిరుపాలు ఇల్లు, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: సిసి రోడ్డు. ఈ సరిహద్దులలో 30.84 అంకణాలు లేదా 304.32 చ.గు.ల స్థలం, ఆర్‌సిసి 462 చ.అ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన స్లాబ్ ఇల్లు, అన్ని ఫిట్టింగులు & ఫిక్చర్లతో సహా, దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 7 | 1. శ్రీ సూర్య నారాయణ కొట్టేటి ...రుణగ్రహీత, 2. శ్రీమతి లలిత కొట్టేటి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-54, ఈపూరు గ్రా॥, అంద్రేయపురం ప్రాంతం, పెదపాడు మండలం, నూజివీడు రైల్వే గేట్ దగ్గర, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, గ్రామీణ, పెదపాడు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521105. రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/ELRU/A000000480. | 06-10-2025 | 09/10/2025 & 09/10/2025 నాటికి రూ. 14,99,623/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, ఎస్ఆర్ఓ వట్లూరు, పెదపాడు మం॥, ఏపూరు గ్రామపంచాయతీ, ఏపూరు గ్రా॥, ఆర్ఎస్ నెం. 95/1బి వద్ద 197.3 చ॥గు॥ల విస్తీర్ణములో ఉన్న ఆస్తి అందులోని నిర్మాణాలతో పాటు డోర్ నెం. 1-43, అసెస్మెంట్ నెం. 43 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సబ్బే జ్ఞానానందం కు చెందిన స్థలం, దక్షిణం: 2 గజాల వెడల్పు గల బజార్, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: షేక్ హుస్సేన్‌కు చెందిన స్థలం. | | |
| 8 | 1. శ్రీ సుబ్రమణ్యం కోమట్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి పార్వతి కోమట్ల ...సహ-రుణగ్రహీత, డి.నెం. 15-28, తుమ్మలపల్లి గ్రా॥, కార్లపాలెం మం॥, బాపట్ల, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522111. రూ. 8,70,000/-. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000292. | 06-10-2025 | 14/10/2025 & 11/10/2025 నాటికి రూ. 8,53,788/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఉప జిల్లా, కర్లపాలెం మండలం, తుమ్మలపల్లి గ్రామ పంచాయతీ పరిధి, పేరలి గ్రామం, డి.నెం. 795లో 200 చ॥గు॥ల స్థలం విస్తీర్ణంలో 276 చ॥అ॥ల ఆర్‌సిసి దాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పానుగంటి మాల్యాద్రి ఇల్లు, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: కోమట్ల వెంకట సుబ్బారెడ్డి ఇల్లు, ఉత్తరం: కోమట్ల దుర్గారెడ్డి ఇంటి స్థలం. | | |
| 9 | 1. శ్రీ సత్య బాల సుబ్రహ్మణ్యం మారేడు ...రుణగ్రహీత, 2. శ్రీమతి మారేడు భవాని ....సహ-రుణగ్రహీత, డోర్ నెం: ఎ/255, ఇందిరమ్మ కాలనీ, ఎండిఓ కార్యాలయం వెనుక, లింగపాలెం, లింగపాలెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్: 534462, ఇందిరమ్మ కాలనీ, లింగపాలెం, ఎండిఓ ఆఫీస్ వెనుక, రూరల్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 534462. రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/ELRU/A000000093. | 06-10-2025 | 09/10/2025 & 09/10/2025 నాటికి రూ. 7,53,493/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, చింతలపూడి, లింగపాలెం మం॥, లింగపాలెం గ్రా॥, లింగపాలెం పంచాయతీ ఏరియా, సర్వే నెం. 65/2లో ఉన్న ఎ. 0.02 సెంట్లు లేదా 96.8 చ॥గు॥ల విస్తీర్ణములోని భూమి మరియు సగంపూర్తైన గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం గల ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: తాళ్ళ నాగమ్మ కు చెందిన స్థలం, ఉత్తరం: గుంటు లక్ష్మికి చెందిన స్థలం. | | |
| 10 | 1. కుమారి శాంతమ్మ దొమ్మ ...రుణగ్రహీత, 2. శ్రీ సాంబశివ రావ్ దొమ్మ ....సహ-రుణగ్రహీత, డి.నెం: 6 183, గోరంట్ల, గోరంట్ల, గోరంట్ల, గుంటూరు, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522034. రూ. 8,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000829. | 06-10-2025 | 09/10/2025 & 09/10/2025 నాటికి రూ. 7,90,801/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, కొల్లిపార ఎస్ఆర్ఓ & కొరిటెపాడు ఎస్‌డిఓ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోరంట్ల గ్రా॥లోని సర్వే నెం 34/2లో 72 చ॥గు॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 5-36 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గూడుపూరి రత్నం గారి ఎసిసి ఆస్తి స్థలం, పడమర: దొమ్మ కోటేశ్వర రావ్ ఆస్తి, ఉత్తరం: బెజ్జం సంధ్యారాణి కొంతవరకు ఆస్తి, కొంతవరకు ఉమ్మడి దారి, దక్షిణం: ధార ప్రకాస్ రావ్ స్థలం. | | |
| 11 | 1. శ్రీ రావూరి సుబ్బారావ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి రావూరి లావణ్య ....సహ-రుణగ్రహీత, డి.నెం: 2-120, మెయిన్ వీధి, ఆలూరు గ్రా॥, కొత్తపట్నం మం॥, కారవాడి, ప్రభుత్వ పాఠశాల దగ్గర, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523182. రూ. 9,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000111. | 06-10-2025 | 14/10/2025 & 11/10/2025 నాటికి రూ. 8,87,089/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్.ఆర్., కొత్తపట్నం మండలం, ఆలూర్ గ్రామ పంచాయతీ ఏరియా - ఆలూర్ గ్రామం, సర్వే నెం. 252/1, అసెస్మెంట్ నెం. 612, డోర్ నెం. 2-120 - ఆర్‌సిసి భవనము మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అమ్మకానికి ఉన్న రామయ్య ఆస్తి, దక్షిణం: అమ్మకానికి ఉన్న సుబ్బయ్య స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, ఈ సరిహద్దుల లోపల 1980 చ॥అ॥లు లేదా 27.36 గడీలు లేదా 220 చ॥గు॥లు లేదా 183.94 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 1332 చ॥అ॥లలో అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఆర్‌సిసి భవనం. | | |
| 12 | 1. శ్రీ రాంబాబు బీబీ ...రుణగ్రహీత, 2. శ్రీమతి విమల బీబీ ....సహ-రుణగ్రహీత, డి.నెం. 4-42, రిక్షా కాలనీ, రిక్షా కాలనీ, పిడుగురాళ్ళ, కృష్ణ జిల్లా, సెమీఅర్బన్, గుడివాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521322. రూ. 5,95,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/GDVD/A000000321. | 06-10-2025 | 13/10/2025 & 10/10/2025 నాటికి రూ. 2,49,022/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిమితులు, బిల్లపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, బిల్లపాడు గ్రామం తాలూకా ఆర్. సర్వే నెం: 51/1, డోర్ నెం. 4-186 & అసెస్మెంట్ నెం: 919, 72.00 చ.గు.ల స్థలంతో పాటు దాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: బి మంగా ఆస్తి, తూర్పు: పార్లర్ ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్. | | |
| 13 | 1. శ్రీ పూసల అనిల్ కుమార్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పూసల అమ్మమ్మ ....సహ-రుణగ్రహీత, 28-5-74/1, రాజీవ్ గాంధీ కాలనీ రోడ్డు, కిషన్ నగర్, మలికోట, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524002. రూ. 35,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000001007. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 35,75,884/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట ఉప జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్ -2 ప్రాంతం, పట్టా నెం. 218, సర్వే నెం. 334/2, కిసాన్ నగర్, మలికోట, సోప్ ఫ్యాక్టరీ ప్రాంతం, వార్డ్ నెం. 28, డోర్ నెం. 290 దగ్గర, దానిలో 44 అంకణాల స్థలం, దానిలో దక్షిణం వైపు 15.415 అంకణాలు లేదా 123.32 చ.గు.ల స్థలం, దానిలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ దిశలో 22'-00", దక్షిణం: రేణంగి అమ్మయ్య 14 అంకణాల స్థలం ఈ దిశలో 47'-00", పడమర: రేణంగి సెలెనారు - ఈ దిశలో 25'-00" ... ఉత్తరం: ఈ దిశలో 47'-06" ఈ సరిహద్దుల లోపల 15.415 అంకణాలు లేదా 123.32 చ॥గు॥ల స్థలం, దానిలో 13 అంకణాలు లేదా 936 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామాగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగులు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి, మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 14 | 1. శ్రీ పురిణి దయాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పురిణి జ్యోతి ....సహ-రుణగ్రహీత, డి.నెం. 101, మార్కెట్ సెంటర్, కొత్తపట్నం, మెయిన్ రోడ్ దగ్గర, కొత్తపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523286. రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000451. | 06-10-2025 | 14/10/2025 & 11/10/2025 నాటికి రూ. 10,85,810/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్.డి. - కొత్తపట్నం మండలం - కొత్తపట్నం గ్రామ పంచాయతీ - హెచ్/ఓ. అల్లూరు కొత్తపత్రి గ్రామకంఠం, సర్వే నెం. 1379 - డోర్ నెం. 2-26 దగ్గర గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాగల పోలయ్య ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: కోడూరు శ్రీరాములు ఆస్తి. సరిహద్దుల్లో 336 చ॥గు॥లు లేదా 281 చ॥మీ॥ల స్థలంలోని అన్ని ప్యాసేజ్ మరియు సౌలభ్యం హక్కులతో సహా. | | |
| 15 | 1. శ్రీ పాండురంగ స్వామి జొన్నలగడ్డ ...రుణగ్రహీత, 2. శ్రీమతి రాజేశ్వరి జొన్నలగడ్డ ....సహ-రుణగ్రహీత, డి.నెం. 9/463-2, బాలరామునిపేట, బాలరామునిపేట, మచిలీపట్నం, రూరల్, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521001. రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/GDVD/A000000053. | 06-10-2025 | 13/10/2025 & 10/10/2025 నాటికి రూ. 14,26,197/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, మచిలీపట్నం ఉప జిల్లా, మచిలీపట్నం పట్టణం, బలరామునిపేట, మున్సిపల్ వార్డ్ నెం. 9లోని డోర్ నెం. 9/463-2లో 153 చ॥గు॥ల స్థలం ఆర్‌సిసి దాబా ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు - 31.3 అడుగులు, దక్షిణం: మున్సిపల్ సిమెంట్ రోడ్డు - 56.0 అడుగులు, పడమర: తమ్ము రమేష్ ఇల్లు, స్థలం - 19.3 అడుగులు, ఉత్తరం: వల్లెపు దుర్గ ఇల్లు, స్థలం - 53.1 అడుగులు. | | |
| 16 | 1. శ్రీ నాగార్జున గుంటపూడి ...రుణగ్రహీత, 2. శ్రీమతి మద్దెల సుప్రజ ....సహ-రుణగ్రహీత, నివాసం: కోలాదిన్నె, బోగోలు మం॥, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కావలి, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524142. రూ. 31,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000454. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 31,52,168/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కావలి మునిసిపాలిటీ, కావలి టౌన్, 1వ వార్డు, కొన్నదిన్నెగిరిజన కాలనీ, డోర్ నెం. 1-20-97 దగ్గర, కావలి బిట్-2 గ్రామం, సర్వే నెం. 1275-ఎలో ఎ. 0.24 సెంట్లు, సర్వే నెం. 1278-ఎ దానిలో ఎ. 0.12 1/4 సెంట్లు, సర్వే నెం. 1374-1ఎ, దానిలో ఎ. 0.87 1/2 సెంట్లు, సర్వే నెం. 1275-బి, దానిలో ఎ. 0.24 సెంట్లు, సర్వే నెం. 1278-బి, దానిలో ఎ. 0.12 1/4 సెంట్లు, సర్వే నెం. 1374-1బి దానిలో ఎ. 0.87 1/2 సెంట్లు, సర్వే నెం. 1275-డి, దానిలో ఎ. 0.24 సెంట్లు, సర్వే నెం. 1278-%బి, దానిలో ఎ. 0.12 1/4 సెంట్లు, సర్వే నెం. 1374-1బి, దానిలో ఎ. 0.27 1/2 సెంట్లు, సర్వే నెం. 1275-సి, దానిలో ఎ. 0.24 సెంట్లు, సర్వే నెం. 1278-సి, దానిలో ఎ. 0.12 1/4 సెంట్లు, సర్వే నెం. 1374-1సి, ఎ. 0.27 1/2 సెంట్లు, మొత్తం ఎ. 3.75 సెంట్ల భూమిని లే-అవుట్ ప్లాన్ ప్లాట్లుగా విభజించారు, దానిలో ప్లాట్ నంబర్ 15లో 27 అంకణాలు లేదా 216 చ॥గు॥ల స్థలంలోని డోర్ నంబర్ లేకుండా, అసెస్మెంట్ నంబర్ 1030028081 రూఫ్డ్ ఇల్లు, స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల స్థలం - పరిమాణం ఈ దిశలో 30' - 00", దక్షిణం: ప్లాట్ నంబర్ 16-డైమెన్షన్‌లోని స్థలం ఈ దిశలో 64' - 00", పడమర: 30 అడుగుల వెడల్పు లే-అవుట్ రోడ్డు - ఈ దిశలో 30'-00", ఉత్తరం: ప్లాట్ నంబర్ 14-డైమెన్షన్‌లోని స్థలం ఈ దిశలో 65'-8". ఈ సరిహద్దులలో 27 అంకణాలు లేదా 216 చ॥గు॥ల స్థలం, దానిలో 1656 చ॥అ॥లు, ఆర్.సి.సి. రూఫ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, పైకప్పు సామాగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ మొదలైనవి, దానికి అనుబంధంగా అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 17 | 1. శ్రీ నాగ బాజి కుక్కాల ...రుణగ్రహీత, 2. శ్రీ బసవరెడ్డి కుక్కాల ....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 7-102, రెడ్లపాలెం, పిత్తలవానిపాలెం, బాపట్ల (జిల్లా), ఆంధ్రప్రదేశ్- 522329, రెడ్లపాలెం, పోల్లమ్మ దేవాలయం, అర్బన్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522329. రూ. 8,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000074. | 06-10-2025 | 14/10/2025 & 11/10/2025 నాటికి రూ. 7,16,308/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ మంతెనవారిపాలెం, పిట్టలవానిపాలెం మం॥, పిట్టలవానిపాలెం గ్రా॥, పిట్టలవానిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, అసెస్మెంట్ నెం. 185, డోర్ నెం. 2-11, డి నెం. 169/5 వద్ద ఉన్న 121.91 చ॥గు॥లు లేదా 101.93 చ॥మీ॥ల విస్తీర్ణములో 600 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము, 43 చ॥అ॥ల ఆర్‌సిసి బాత్‌రూమ్ కలిగి గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణము గల భూమి మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు - 29 అడుగులు, దక్షిణం: పంచాయతీ రోడ్డు - 38 అడుగులు, పడమర: పులుగు వెంకట రామి రెడ్డి ఆస్తికి అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ వాల్ - 28 అడుగులు, ఉత్తరం: కుక్కల నంద కుమార్ ఆస్తికి అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ వాల్ - 39 అడుగులు. | | |
| 18 | 1. శ్రీ మార్నిడి రామకృష్ణ ...రుణగ్రహీత, 2. శ్రీ మార్నేని ఫణీంద్ర బాబు ....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 140, రామయపాలెం, మద్రిపూడి మం॥, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523270. రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000846. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 11,23,594/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా- ఒంగోలు జిల్లా- పొదిలి ఉప జిల్లా - మద్రిపూడి మండలం రామాయపాలెం గ్రామపంచతి- రామాయపాలెం గ్రామం రామాయపాలెం గ్రామంలోని సర్వే నెం. 75-3, 193.6 చ॥గు॥ల స్థలం - 1వ అంతస్తు ఆర్‌సిసి ఇంటి యావదాస్తి. సరిహద్దులు: (డి.నెం. 1-1,1-1ఎ): తూర్పు: రోడ్డు, దక్షిణం: మార్నేడి కోటేశ్వరరావుకు చెందిన బ్యారాని, పడమర: యర్రామోతు రామయ్యకు చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం: మర్నేడి లక్ష్మయ్యకు చెందిన ఖాళీ స్థలం, ఈ సరిహద్దులలో 193.6 చ॥గు॥ల స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి ఇంటి విస్తీర్ణం 972 చ॥అ॥లు అన్ని హక్కులతో. జిపి=>486 చ॥అ॥లు, 1వ అంతస్తు => 486 చ॥అ॥లు. | | |
| 19 | 1. శ్రీ కంచి రజినికాంత్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కంచి మేనక ....సహ-రుణగ్రహీత, డి.నెం. బి/13/423/1, బాంబే రెడ్డి, వవేరు బ్యాంక్ ఎదురుగా, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524305. రూ. 20,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000854. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 19,18,524/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, బుచ్చిరెడ్డిపాలెం గ్రామం పంచాయతీ ప్రాంతం, వవ్వేరు మజారా, బుచ్చిరెడ్డిపాలెం గ్రామం, వార్డ్ నెం. 06, బ్లాక్ నెం. 11, ఆకులవారి వీధిలోని సున్న వీధి, సర్వే నెం. 221/1, 12 అంకణాల విస్తీర్ణం 18 చ॥అ॥లు లేదా 98 చ॥గు॥లు లేదా 81.93 చ॥మీ॥ల స్థలం, ఇంటి డోర్ నెం. బి11-316/2 మరియు బుచ్చిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ఆమోదించిన ఆర్‌సిసినిర్మిత స్లాబ్ ఇంటి యొక్క అసెస్మెంట్ నెం. 976, బి.ఎ. 83/1993-94, తేదీ. 31.03.1994 & బి.ఎ. నెం. 49/2014-2015, తేది: 22.12.2014 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చేపూరు సుబ్బరత్నమ్మ, స్లాబ్ ఇల్లు, దక్షిణం: జొన్నలగడ్డ సత్యనారాయణ ఇంటి కాంపౌండ్ వాల్, పడమర: కాసిరెడ్డి జయరామిరెడ్డి & రవీంద్రనాథ్ రెడ్డి అమ్మిన ఇంటి స్థలం, ఉత్తరం: పబ్లిక్ స్ట్రీట్. ఈ సరిహద్దులలో 12 అంకణాలు 18 చ॥అ॥లు లేదా 98 చ॥గు॥లు లేదా 81.93 చ॥మీ॥ల స్థలం, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్‌లో 765 చ॥అ॥ల విస్తీర్ణంలో స్లాబ్ ఇల్లు నిర్మించబడింది. ఆర్‌సిసి మొదటి అంతస్తులో 765 చ॥అ॥ల విస్తీర్ణంలో, రెండవ అంతస్తులో రెండవ అంతస్తులో 765 చ॥అ॥ల విస్తీర్ణంలో, మూడవ అంతస్తులో 434 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించబడిన స్లాబ్ ఇల్లు, అన్ని ఫిట్టింగులు & ఫిక్చర్లు, అన్ని సౌకర్య హక్కులతో సహా. | | |
| 20 | 1. కుమారి జల్లి సుగుణమ్మ ...రుణగ్రహీత, 2. శ్రీ జల్లి ఈశ్వరయ్య ....సహ-రుణగ్రహీత, డి.నెం. 11-359, మండలిల్లు, వెంకటగిరి, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524132. రూ. 6,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000752. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 5,88,414/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తిరుపతి జిల్లా, వెంకటగిరి ఉప-రిజిస్ట్రార్, వెంకటగిరి మండలం, కుర్దగుంట గ్రామ పంచాయతీ. పూలరంగడుపల్లి గ్రామ రెవెన్యూ, సర్వే నెం. 39. డోర్ నెం. 1-358, ఆర్.సి.సి. స్లాబ్ ఇంటి స్థలం యొక్క అసెస్మెంట్ నెం. 358 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వీధి, దక్షిణం: గౌడుగు పద్మమ్మ ఇల్లు, పడమర: ఎగ సుధాకర్ స్థలం, ఉత్తరం: వీధి, ఈ సరిహద్దుల లోపల తూర్పు-పడమర 65 అడుగులు, ఉత్తరం-దక్షిణం 34 అడుగులు, మొత్తం విస్తీర్ణం 2210 చ॥అ॥లు లేదా 245.55 చ॥గు॥లు లేదా 30.69 అంకణాల స్థలం, దానిలో 441 చ॥అ॥ల ఆర్.సి.సి. స్లాబ్ గృహము, ఈ ఇంటికి, కరెంటు సర్వీస్, మీటర్ మరియు దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 21 | 1. శ్రీ జక్కంపూరి శంకర్ ...రుణగ్రహీత, 2. శ్రీ జక్కంపూరి బాలకోటయ్య ....సహ-రుణగ్రహీత, డి.నెం. 383, నిమ్మవరం, బుచ్చన్నపాలెం, పొదిలి మం॥, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523240. రూ. 5,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000549. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 5,52,512/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - ఒంగోలు జిల్లా ఎస్‌డి - పొదిలి ఎస్.డి. - పొదిలి మండలం - ఆముదాలపల్లి గ్రామ పంచాయతీ - ఆముదాలపల్లి గ్రామకంఠం, సర్వే నెం. 60 - 121 చ॥గు॥ల స్థలంలోని డోర్ నెం. 1-33- అసెస్మెంట్ నెం. 311 - 120 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: జక్కంపూడి రామకోటయ్య స్థలం, ఉత్తరం: గూడే నారాయణ స్థలం. సరిహద్దుల లోపల 121 చ॥గు॥ల స్థలం, దీనిలో అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో కూడిన 120 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి భవనము. | | |
| 22 | 1. శ్రీ గురవయ్య నాయక్ కేతావతు ...రుణగ్రహీత, 2. శ్రీమతి భాగ్య లక్ష్మి బాయి కేతావతు ....సహ-రుణగ్రహీత, డి.నెం. 19-1074/13, రసూల్‌పేట, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522413, మెయిన్ రోడ్, రూరల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522413. రూ. 5,75,000/-. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000307. | 06-10-2025 | 10/10/2025 & 09/10/2025 నాటికి రూ. 5,54,201/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా - నరసరావుపేట (ఆర్.డి) - పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ - పిడుగురాళ్ళ గ్రామం -డి.నెం. 339 - ఎ. 4-30 సెంట్లలో ఎ. 1-09 1/2 సెంట్లు, 146 చ॥గు॥లలో డోర్ నెం. 19-1049/8-2, - అసెస్మెంట్ నెం. 1132012073 - 73.25 చ॥గు॥ల స్థలం గల ఆర్.సి.సి. ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నీరుమల్ల విశ్వనాథం ఆస్తి 13 3/4 అడుగులు, దక్షిణం: కావూరి బాజీ ఆస్తి, 48 అడుగులు పడమర: 19 అడుగుల వెడల్పు బజార్, 13 1/4 అడుగులు, ఉత్తరం: మాల్‌చెడి విజయలక్ష్మి మరియు ఇతరుల స్థలం 48 అడుగులు. | | |
| 23 | 1. కుమారి దేవరకొండ ఆదిలక్ష్మమ్మ ...రుణగ్రహీత, 2. శ్రీ దేవరకొండ జీవయ్య ....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 00, ఎరుకలపాలెం, బ్రాహ్మణక్రాక, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524223. రూ. 5,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000688. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 5,46,462/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రార్, జలదంకి మండలం, బ్రాహ్మణక్రక గ్రామ పంచాయతీ ప్రాంతం, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, బ్రాహ్మణక్రక గ్రామం, సర్వే నెం. 649-2, ఇంటి అసెస్మెంట్ నం. 2036, స్థలం సరిహద్దులు: తూర్పు: శ్రీరాం భీమయ్య ఇల్లు, దక్షిణం: శ్రీరామ్ సీనయ్య ఇల్లు, పడమర: శ్రీరామ్ దుర్గా ప్రసాద్ ఇల్లు, ఉత్తరం: బజార్. ఈ సరిహద్దుల లోపల 16 అంకణాలు లేదా 128 చ॥గు॥ల స్థలం, దానిలో 432 చ॥అ॥ల నిర్మాణ ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, బాత్రూమ్, మరుగుదొడ్డి, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, వైరింగ్ మొదలైనవి, మరియు దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 24 | 1. శ్రీ దేవప్రసాద్ చిలక ...రుణగ్రహీత, 2. శ్రీమతి అన్నమ్మ చిలక ....సహ-రుణగ్రహీత, 3-167, 3-167, గుడిపూడి, కొమ్మిట్టి హాల్ దగ్గర, రూరల్, సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522403. రూ. 7,80,000/-. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000504. | 06-10-2025 | 13/10/2025 & 09/10/2025 నాటికి రూ. 7,68,300/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉపజిల్లా, సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామ పంచాయతీ పరిధి, గుడిపూడి గ్రామం, డి.నెం. 362/1ఎ2ఎలో, డోర్.నెం. 3-167, ఆర్‌సిసి దాబా ఇంటి పాటుగా 151 చ॥గు॥ల స్థలం యావదాస్తి. సరిహద్దులు: 550-ఆర్‌సిసి, అసెస్మెంట్ నెం. 1012. తూర్పు: వర్ల ప్రసాద్ ఆస్తి-44 అడుగులు, దక్షిణం: వర్ల సుబ్బారావు ఆస్తి-31 అడుగులు, పడమర: మేకల వెంకట్రావు, దార్ల పుల్లయ్య మరియు ఇతరులు ఆస్తి-44 అడుగులు, ఉత్తరం: బజార్-31 అడుగులు. | | |
| 25 | 1. శ్రీ దాసరి వేణు బాబు ...రుణగ్రహీత, 2. శ్రీమతి దాసరి సంజీవ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-109, జి.టి.సి కాలనీ, ములగుంటపాడు, సింగరాయకొండ, శివరామిరెడ్డి హాస్పిటల్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523101. రూ. 8,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000104. | 06-10-2025 | 14/10/2025 & 09/10/2025 నాటికి రూ. 8,09,780/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - సింగరాయకొండ జిల్లా - సింగరాయకొండ రెవెన్యూ మండలం - ములగుంటపాడు గ్రామ పంచాయతీ - బ్లాక్ నెం. 2 - ములగుంటపాడు గ్రామం, సర్వే నెం. 88/3 - అసెస్మెంట్ నెం. 740 - డోర్ నెం. 2-109 - ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాచూరి శ్యామల ఇల్లు, దక్షిణం: బజార్, పడమర: గొల్ల జనపాల్ ఇల్లు, ఉత్తరం: బజార్. సరిహద్దుల లోపల 145.4444 చ॥గు॥లు లేదా 122.173 చ॥మీ॥ల స్థలం, దీనిలో 459 చ॥అ॥ల ఆర్‌సిసి ఇల్లు మరియు 182 చ॥అ॥ల బాత్రూమ్ అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో. | | |
| 26 | 1. శ్రీ బొజ్జ యెహోషువ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బొజ్జ లదియ ....సహ-రుణగ్రహీత, డి.నెం. 1-331, ఎస్‌సి కాలనీ, నాగంభొట్ల పాలెం, తాళ్ళూరు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523264. రూ. 10,40,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000438. | 06-10-2025 | 14/10/2025 & 11/10/2025 నాటికి రూ. 3,24,366/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - ఒంగోలు ఆర్.డి. - దర్శి ఎస్.డి. - తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెం గ్రామ పంచాయతీ పరిధి - నాగంబొట్లపాలెం గ్రామం, సర్వే నెం. 380/5, ప్రస్తుతం నాగంబొట్లపాలెం గ్రామ నివాస ప్రాంతం ఎ. 0-02 1/2 సెంట్లు లేదా 121 చ॥గు॥ల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, దక్షిణం: బొజ్జ ఇస్రియల్ ఇలుల, పడమర: బొజ్జ లాజరు ఖాళీ స్థలం, ఉత్తరం: సిసి రోడ్డు, సరిహద్దుల పరిధిలో ఎ. 0-02 1/2 సెంట్లు లేదా 121 చ॥గు॥ల విస్తీర్ణములోని అన్ని ప్యాసేజ్ మరియు సౌలభ్యం హక్కులతో సహా. | | |
| 27 | 1. శ్రీ భాస్కరరావ్ ఎల్లమతి ...రుణగ్రహీత, 2. శ్రీమతి సౌజన్య ఎల్లమతి ....సహ-రుణగ్రహీత, 1-41, చాంపాడు, వేమూరు, చాంపాడు, అర్బన్, వేమూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522261. రూ. 7,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000824. | 06-10-2025 | 09/10/2025 & 09/10/2025 నాటికి రూ. 6,93,510/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, కొల్లూరు ఎస్ఆర్ఓ, వేమూరు మం॥, వేమూరు శివారు, వేమూరు శివారు, చాంపాడు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, డోర్ నెం. 1-19 వద్ద ఆర్.ఎస్. నెం. 415/3, అసెస్మెంట్ నెం. 19లో 128.20 చ॥గు॥లు లేదా 107.19 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 5 అడుగుల వెడల్పు రోడ్డు -31.10 అడుగులు, దక్షిణం: 15 అడుగుల వెడల్పు రోడ్డు - 37.10 అడుగులు, పడమర: పేరవుల యేసుదాసు ఆస్తి - 31.10 అడుగులు, ఉత్తరం: చింతగుంట్ల సుధ ఆస్తి -37.10 అడుగులు. | | |
| 28 | 1. శ్రీ బండ్ల వేణుగోపాల్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బండ్ల పావని ....సహ-రుణగ్రహీత, డి.నెం. 00, వావిళ్ళ, విడవలూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 524218. రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000001446. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 11,15,299/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం, విడవలూరు మండలం, వావిళ్ల రెవెన్యూ గ్రామం, వావిళ్ల గ్రామ పంచాయతీ, వావిళ్ల గ్రామం, సర్వే నెం. 324-2 (ఎల్.పి. నెం. 557) యొక్క స్థలం, ఇల్లు మొదలైన వాటి అసెస్మెంట్ నెం. 81 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చీకిరెడ్డి దశరథ రామి రెడ్డి ఇల్లు, దక్షిణం: కొండా శ్రీనివాసులు రెడ్డి ఖాళీ స్థలం కొంతవరకు, కొంతవరకు కార్యనిర్వాహకుడు ఇల్లు పడమర: మిరియాల వెంకట రమణ రెడ్డి ఇల్లు, ఉత్తరం: వీధి. ఈ సరిహద్దుల లోపల 48 అంకణాలు లేదా 384 చ॥గు॥ల స్థలం, దానిలో 18 అంకణాలు లేదా 1296 చ॥అ॥ల ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, కరెంట్ సర్వీస్, మీటర్ మొదలైనవి మరియు దాని అన్ని సౌలభ్యాలతో సహా దానికి సంబంధించిన హక్కులు. | | |
| 29 | 1. శ్రీ బండారు రవి ...రుణగ్రహీత, 2. శ్రీమతి బత్తుల అన్నమ్మ ....సహ-రుణగ్రహీత, డి.నెం. 2-80, చండవరం గ్రా॥, దొనకొండ మం॥, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523305. రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000596. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 12,03,313/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్, 2 దర్శిసబ్ రిజిస్ట్రార్, దొనకొండ మం॥, చండవరం గ్రామపంచాయతీ, చండవరం గ్రా॥లోని ఆర్.ఎస్. నెం. 180 వద్ద 217.8 చ॥గు॥ల విస్తీర్ణములోని 300 చ॥అ॥ల ఆర్‌సిసి డోర్ నెం. 2-80, అసెస్మెంట్ నెం. 294 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దొనకొండ రోడ్డు, దక్షిణం: బండారు శ్యామ్ కు చెందిన ఇల్లు, పడమర: వీరంరెడ్డి వెంకటేశ్వ రెడ్డి కి చెందిన స్థలం, ఉత్తరం: టంగుటూరు విశాలాక్షి కి చెందిన ఇల్లు. | | |
| 30 | 1. శ్రీ అనిల్ గొర్రాజు ...రుణగ్రహీత, 2. శ్రీ నాగేశ్వర రావ్ గొర్రాజు ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి రాధ చిన్ని గొర్రాజు ....2వ సహ-రుణగ్రహీత, డి.నెం. 9 265 1, కుమ్మరి బజారు, తిరువూరు, కుమ్మరి బజారు, తిరువూరు, అర్బన్, తిరువూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521235. రూ. 14,90,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000905. | 06-10-2025 | 09/10/2025 & 09/10/2025 నాటికి రూ. 15,10,160/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్-ఎ: ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు మం॥, నడిం తిరువూరు రెవెన్యూ మరియు నగర పంచాయతీ, డోర్ నెం. 9-185 వద్ద ప్లాట్ నెం. 1, ఆర్.ఎస్. నెం. 144/1లోని ఉత్తరం వైపు మొత్తం విస్తీర్ణము 351.23 చ॥గు॥లలో 150.06 చ॥గు॥లు లేదా 125.450 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలం, అన్ని ఈజ్‌మెంట& హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జీడిమల్ల రాము ఆస్తి, దక్షిణం: ఈ ప్లాట్‌లోని చలమల హరి ప్రసాద్ ఆస్తిలో కొంత భాగం, పడమర: 25 లింకుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: పులిపాటి రాములు ఆస్తి. | | |
| 31 | 1. కుమారి అనపర్తి విసరత్నమ్మ ...రుణగ్రహీత, 2. శ్రీ అనపర్తి బ్రహ్మయ్య ....సహ-రుణగ్రహీత, డి.నెం. 4-70ఎ, ఎస్‌సి కాలనీ, తాళ్ళూరు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523264. రూ. 7,05,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000749. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 6,61,856/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా-ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా-దర్శి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా తాళ్లూరు మండలం-శివరామపురం గ్రామపంచాతి ప్రాంతం-శివరామపురం గ్రామకంతం శివరామపురం గ్రామంలో 121 చ॥గు॥లలో ఉన్న డోర్ నెం. 4-70ఎ దగ్గర, అసెస్మెంట్ నెం. 432 గల ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: యెరసానికి యేసు దాసుకు చెందిన స్థలం, పడమర: ముప్పవరం పేరయ్యకు చెందిన స్థలం, ఉత్తరం: అనపర్తి కక్కయ్యకు చెందిన స్థలం. ఈ సరిహద్దుల లోపల 121 చ॥గు॥ల స్థలం ఉంది, ఇక్కడ అన్ని హక్కులతో. | | |
| 32 | 1. శ్రీ అనమనేని సుబ్బారావ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి అనమనేని సుధారాణి ....సహ-రుణగ్రహీత, డి.నెం. 12-213, సారాయి ఫ్యాక్టరీ వీధి, ఇందిరా నగర్, పేర్నమిట్ట, సంతనూతలపాడు, ఒంగోలు మం॥, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523225. రూ. 8,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000583. | 06-10-2025 | 16/10/2025 & 11/10/2025 నాటికి రూ. 8,56,250/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, సంతనూతలపాడు మం॥, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, పెర్నమిట్ట గ్రా॥లోని ఆర్ఎస్ నెం. 214 వద్ద 128 చ॥గు॥ల విస్తీర్ణములో ఉన్న డోర్ నెం. 12-213, అసెస్మెంట్ నెం. 1035052260 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: జాజుల చిన్న వెంకటేశ్వర్లు ఆస్తి, ఉత్తరం: అనమనేని సుధా రాణి ఖాళీ స్థలం. | | |
| 33 | 1. శ్రీ బండెల అజయ్ భాస్కర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బండెల మేరి ....సహ-రుణగ్రహీత, డి.నెం. 5-56-42, కోబాల్డ్‌పేట, గుంటూరు, మెయిన్ రోడ్, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522002. రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000937. | 06-10-2025 | 13/10/2025 & 09/10/2025 నాటికి రూ. 12,41,975/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు ఉప-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరు నగరం, రైస్ మిల్లు పక్కన, గుంటూరు గ్రామం, ఎ. 0-19 1/4 సెంట్లలో డి.నెం. 124లో ఎ. 0-04 3/4 సెంట్ల భూమిని కలిగి ఉంది, డి.నెం. 125లో ఎ. 0.04 సెంట్లు, డి.నెం. 129 ఎ. 0-05 సెంట్లు మరియు డి.నెం. 130లో ఎ. 0.04 3/4 సెంట్లు, రీ-సర్వే ప్రకారం, మున్సిపల్ ఓల్డ్ వార్డ్ నం. 18, ప్రస్తుత వార్డ్ నం. 5, బ్లాక్ నెం. 30, టి.ఎస్. నెం. 2172, ఎ. 0-3081.9 చ॥గు॥లలో మున్సిపల్ డోర్ నెం. 5-56-42. మున్సిపల్ అసెస్మెంట్ నెం. 3100, 400 చ॥గు॥లు, దక్షిణ వైపున 100 చ॥గు॥లు, దక్షిణ వైపున 50 చ॥గు॥లు ఎసిసి పైకప్పు ఉన్న ఇల్లు ఉన్న స్థలం దాని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సరిహద్దులు: తూర్పు: మొహమ్మద్ జిలావుద్దీన్ ఆస్తి, 10 అడుగులు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, 45 అడుగులు, పడమర: మున్సిపల్ రోడ్డు, 10 అడుగులు, ఉత్తరం: ఆస్తి బండేలా రవి కుమార్ వాటాకు పడిపోయింది, 45 అడుగులు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 24.10.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.


# భారీ వర్షాలపై సీఎం టెలికాన్ఫరెన్స్

## ప్రత్యేక నిధుల విడుదలకు ఆదేశాలు జారీ




అమరావతి, అక్టోబర్23 (నినాదం): రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

అమరావతి, అక్టోబర్23 (నినాదం): కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు.

## హైదరాబాద్ అభివృద్ధికి
# చంద్రబాబుకు సంబంధమే లేదు

### -ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



అమరావతి, అక్టోబర్23 (నినాదం): హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్ల పాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధ మే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదల్కొందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.

## శ్రీవారికి దర్శనానికి 18 గంటలు

తిరుమల, అక్టోబర్23 (నినాదం): భక్తగ్రేసరుడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 21 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధదికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,853 మంది భక్తులు దర్శించుకోగా 22,551 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

అమరావతి, అక్టోబర్23 (నినాదం): సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికపై అత్యాచా రానికి పాల్పడిన నిందితులు పాము అజయ్‌తో పాటు అతని స్నేహితుడు కె. సత్యస్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. నిందితుడు అజేయ్ ఐటీఐ చదివాడని తెలిపారు. అతడు ఉత్సవాలు, ఊరేగింపుల్లో గారడీ డాన్సులు చేస్తుంటాడని వివరించారు. నిందితుడు అజయ్‌పై ఇప్పటికే ఆలమూరు పోలీసుస్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడికి సహకరిం చిన సత్య స్వరూప్ రావులపాలెంలో సెలూన్ నడుపుతున్నాడని చెప్పారు. అక్టోబర్ 20వ తేది సాయంత్రం 5 గంటలకు దీపావళి వేడుకల కోసం క్రాకర్స్ కొనుక్కోవటానికి బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చిందన్నారు.
ఆ బాలికను బైక్‌పై నిందితులు రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలోకి తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికపై అజయ్ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఆ తర్వాత ఆమెను హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో నిందితులపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ భవ్య కిషోర్ వివరించారు.

## శ్రీకాకుళం జిల్లాల్లో
# డీఐజీ ఆకస్మిక తనిఖీలు

అమరావతి, అక్టోబర్23 (నినాదం): వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు. ఫేక్ ఐడిలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామని.. వినియోగం పైనా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ఫేక్ వాట్సాప్ మెసేజ్ లు, మెయిల్స్ నమ్మవద్దన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టు ప్రాబల్యం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు మావోయిస్టు ఉద్యమంలో ఉంటే బేషరతుగా లొంగిపోవాలని ఇప్పటికే పిలుపునిచ్చామని వివరించారు.

### హైదరాబాద్ అభివృద్ధికి
# చంద్రబాబుకు సంబంధమే లేదు
### ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

**అమరావతి, అక్టోబర్23 (నినాదం):** హైదరాబాద్ అభివృద్ధి చెందింది ఏపీ సీఎం చంద్రబాబు కారణం కాదని, అది అయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేస్తూ హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలిపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో ప్రకటించి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలప్పుడు, ఉద్యోగులకు మేనిఫెస్టో పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు ఐదేళ్లకు పీఆర్సీ ఇస్తానని, ఓపీఎస్ లేదని, ఉద్యోగులకు మాత్రం ఏది ఇవ్వకుండా విశ్వత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెల ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు
### ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు
### కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు
### సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబర్23 (నినాదం):** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, అప్పటి రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ పెట్టి బెదిరించారని ఆరోపణ చేశారు... ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే ఇంతటి ఆరోపణ చేస్తున్నా, సీఎం గుర్తు లేకుండా మౌనంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్ చేశారు. ...

(రాష్ట్రంలో అవినీతి, సెటిల్‌మెంట్లు, మంత్రుల మధ్య గొడవలు, కాంగ్రెస్ కార్యకర్తల ఆగడాలు, పోలీసుల వ్యవహారశైలిపై కేటీఆర్ విమర్శలు కొనసాగాయి. ఈ మిగతా భాగాన్ని స్పష్టంగా చదవలేకపోయాను.) ... తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. ... కాంగ్రెస్ పరిపాలనలో అవినీతి తప్ప, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమిషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

# చిత్తశుద్ధితోనే గాజాలో శాంతి

**గాజా:** కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి పది రోజులు గడిచినా తమ జీవితాల్లో చెప్పుకోదగ్గ మార్పు లేదని కనిపించడం లేదని అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయెల్ వాసులు వాపోతున్నారు. ... (మిగతా వ్యాసం స్పష్టంగా చదవలేకపోయాను.)


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ వెంకట దుర్గా భాస్కర్ అనుములపూడి ....రుణగ్రహీత, 2. శ్రీమతి శ్రీదేవి సత్యవతి అనుములపాడు ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ అప్పారావు అనుములపాడు 1వ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 6-135/1, మెయిన్ రోడ్, సుబ్బరాయుడు పేట, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 534329. రూ. 8,20,000/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై వేలు మాత్రమే). రుణ దరఖాస్తు నెం. AP/RAJ/RJDR/A000000134. | 06-10-2025 | 16-10-2025 రూ. 7,78,599/- 14-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: (డాక్యుమెంట్ నెం. 977/2013లోని ఆస్తి షెడ్యూల్ "డి") పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు సబ్ రిజిస్ట్రార్, ఉండ్రాజవరం మండలం, వెలివెన్ను గ్రామ పంచాయతీ ప్రాంతం, వెలివెన్ను, ఆర్.ఎస్. నెం. 209/2, 154 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు టెర్రస్ గృహము డోర్ నెం. 6-135/2, అసెస్‌మెంట్ నెం. 1906 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, 41'0", దక్షిణం: దుద్దపూడి రాఘవులు స్థలం, 36'-04", పడమర: బి షెడ్యూల్ 1వ బిట్ ఆస్తి 41'-0", ఉత్తరం: బి షెడ్యూల్ ఆస్తి 2వ బిట్ ప్యాసేజ్ మార్గం 31'-5". విస్తీర్ణం: 154 చ॥గ॥ల స్థలం మరియు అందులోని ఆర్‌సిసి భవనం. 1. రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ నెం. 977/2013 తేది: 23-02-2013, ఎస్ఆర్ఓ నిడదవోలు. | | |
| 2 | 1. శ్రీమతి సువ్వారి సరస్వతి ....రుణగ్రహీత, 2. శ్రీ సువ్వారి మోహన ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 2-73, అవరాజం, కొండకర్ల పోస్ట్, అచ్యుతాపురం మం॥, ఆంధ్రప్రదేశ్ - 531033. రూ. 6,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VKP/VSKP/A000000424. | 06-10-2025 | 13-10-2025 రూ. 5,26,229/- 10-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. యలమంచిలి పరిధి, విశాఖపట్నం జిల్లా, అచ్యుతాపురం మం॥, అవరాజం గ్రా॥, సోమవరం హెచ్/ఓ. లోని గ్రామ కంఠం సర్వే నెం. 158తో కవర్ చేయబడి 133.777 చ॥గ॥లు లేదా 112.37 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న 980 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగి ఆర్‌సిసి స్లాబ్ గృహము డోర్ నెం. 3-34, అసెస్‌మెంట్ నెం. 392 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కామన్ దారి, దక్షిణం: తేటెకల్ల రామునాయుడు స్థలం, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: గండి రమణ & ఇతరుల ఇల్లు. | | |
| 3 | 1. శ్రీ సత్యద అప్పారావ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి సత్యద వెంకటలక్ష్మి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 57-14-12, సుభాష్ నగర్, కంచరపాలెం, రూరల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. రూ. 35,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VKP/VSKP/A000000795. | 06-10-2025 | 13-10-2025 రూ. 36,84,536/- 10-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: విశాఖపట్నం జిల్లా, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కంచరపాలెం వార్డు, పాత కరెంట్ కనెక్షన్ నెం. 050778, కొత్త కరెంట్ కనెక్షన్ నెం. 1111141405 31096724164709, సర్వే నెం. 4/3 భాగముతో కవర్‌చేయబడి 41.80 చ॥గ॥లలో 50 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న 450 చ॥అ॥ల ఏసిసిషీట్ గ్రౌండ్ ఫ్లోర్ తూర్పు భాగము, డోర్ నెం. 57-14-12, పాత అసెస్‌మెంట్ నెం. 71483, అసెస్‌మెంట్ నెం. 100004/86632 యావదాస్తి. మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: శ్రీమతి మహాలక్ష్మి కి చెందిన డోర్ నెం. 57-14-12, దక్షిణం: శ్రీమతి దుక్క రమణమ్మకు చెందిన డోర్ నెం. 57-14-13, పడమర: శ్రీమతి రహమ్మ కు చెందిన ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: 12 అడుగుల రోడ్డు, కొలతలు: తూర్పు విభాగం: 45'-0" లేదా 13.71 మీటర్లు, దక్షిణం విభాగం: 10'-0" లేదా 03.04 మీటర్లు, పడమర విభాగం: 45'-0" లేదా 13.71 మీటర్లు, ఉత్తర విభాగం: 10'-0 లేదా 03.04 మీటర్లు. | | |
| 4 | 1. శ్రీ ప్రతాప్ పీటల ....రుణగ్రహీత, 2. శ్రీమతి కృష్ణ వేణి బూక ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి సత్యవేణి పీటల ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: వెలుగు స్కూల్ దగ్గర, రూరల్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 534316. రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/THRD/A000000770. | 06-10-2025 | 13-10-2025 రూ. 9,99,682/- 07-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్ ఎ: పశ్చిమ గోదావరి జిల్లా, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్, గోపాలపురం మండలం, గోపాలపురం గ్రామ పంచాయతీ, గోపాలపురం, ఆర్.ఎస్. నెం. 463/6, ఎ. 0-08 సెంట్లు - ఎ. 0.03 సెంట్లు = ఎ. 0-05 సెంట్లు లేదా 242 చ॥గ॥ల స్థలం మరియు 769 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి భవనములోని డోర్ నెం. 1-5 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 5 గజాల వెడల్పు గల ప్యాసేజ్ మార్గం, దక్షిణం: కౌలూరి ప్రసన్న కుమార్ ఇల్లు, పడమర: 4 గజాల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: పాలపర్తి లక్ష్మి ప్రసన్న స్థలం. విస్తీర్ణం: ఎ. 0-05 సెంట్ల స్థలం మరియు దానిలోని ఆర్‌సిసి భవనం. | | |
| 5 | 1. శ్రీమతి పెదపాటి మీసమ్మ ....రుణగ్రహీత, 2. శ్రీ పెదపాటి శ్రీను ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 4-86/2, ఎస్‌సి పేట స్కూల్ దగ్గర, కాలవచర్ల, రాజనగరం, గోదావరి జిల్లా, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533297. రూ. 5,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/THRD/A000000551. | 06-10-2025 | 13-10-2025 రూ. 7,78,599/- 07-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. రాజనగరం పరిధి, తూర్పు గోదావరి జిల్లా, రాజనగరం మం॥, కాలవచర్ల గ్రామ పంచాయతీ వద్ద ఆర్.ఎస్. నెం. 244/1లో 161 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించబడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము డోర్ నెం. 4-71/ఎ, అసెస్‌మెంట్ నెం. 244/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కె. గిరి కుమార్ కు చెందిన స్థలం, దక్షిణం: పామ్ ఆయిల్ తోట, పడమర: పి. వాణి కి చెందిన స్థలం, ఉత్తరం: రోడ్డు. | | |
| 6 | 1. నేతల కృష్ణ ....రుణగ్రహీత, 2. శ్రీమతి నేతల వెంకటలక్ష్మి ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 4-71/1, ఎస్‌సి కాలనీ, రాజనగరం మం॥, అంబేద్కర్ వీధి దగ్గర, కాలవచర్ల, తూర్పు గోదావరి జిల్లా - 533297. రూ. 6,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/THRD/A00000619. | 06-10-2025 | 13-10-2025 రూ. 5,72,270/- 10-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. రాజనగరం పరిధి, తూర్పు గోదావరి జిల్లా, రాజనగరం మం॥, కాలవచర్ల గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 244/1లో 145.2 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించబడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము డోర్ నెం. 4-71/ఎ, అసెస్‌మెంట్ నెం. 716 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొవ్వాడ చంద్రా రావ్ ఇంటి స్థలం, దక్షిణం: పామ్ ఆయిల్ తోట, పడమర: బి. మంగన్న స్థలం మరియు ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. | | |
| 7 | 1. శ్రీ నాగ నరసింహ ప్రతాప్ భాస్కర్ల ....రుణగ్రహీత, 2. శ్రీమతి చక్రమహాలక్ష్మి భాస్కర్ల ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-232, తాటిపక్క, రాజోల్ మం॥, అమలాపురం, రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533242. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/AMLP/A000000202. రూ. 17,40,000/-. | 06-10-2025 | 13-10-2025 రూ. 16,52,932/- 10-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, రాజోలు మండలం, రాజోలు సబ్-రిజిస్ట్రీ కార్యాలయం, తాటిపాక గ్రామ పంచాయతీ ప్రాంతం, తాటిపాక గ్రామం, గ్రామకంఠం, ఆర్.ఎస్. నెం. 131/3 (ఎండోమెంట్స్ భూమి ఎ. 1-28 సెంట్లు మరియు షెడ్యూల్ ఆస్తి ఎండోమెంట్స్ భూమిలో లేదు) ఎ. 0-3.4 సెంట్లు దానికి సమానమైన 165 చ॥గ॥ల స్థలంలో ఉన్న ఆర్‌సిసి పై అంతస్తు భవనం డోర్ నెం. 4-11 యావదాస్తి. ఎ. 15.46 లలోని సరిహద్దులు: తూర్పు: భాస్కర్ల కుసుమకు ప్రహరీ గోడ, స్థలం, దక్షిణం: పంచాతీ సిమెంట్ రోడ్డు, పడమర: కోటిపల్లి శ్రీదేవి స్థలం, ఉత్తరం: మద్దుల అమ్ములు స్థలం. | | |
| 8 | 1. శ్రీ మార్గాని ప్రభాకర్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి మార్గన్ సత్య ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి మార్గాని వీర వెంకటమ్మ ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-126, సూర్య కాలనీ, మురమండ కడియం, ఆంధ్రప్రదేశ్ - 533126. రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/RJM/KKND/A000000147. | 06-10-2025 | 13-10-2025 రూ. 14,52,297/- 10-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి వివరణ: డాక్యుమెంట్ నెం. 2376/2019 కొరకు షెడ్యూల్: మార్గాని ప్రభాకర్ కు చెంది ఉండి తూర్పు గోదావరి జిల్లా, మురమ్మడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ బోర్డు, సర్వే నెం. 157/4 లో 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి మొదటి అంతస్తులో 120 చ॥గ॥లలో 1/2 ఉమ్మడి విభజించబడని మరియు పేర్కొనబడని వాటాతో పాటు ఆర్‌సిసి భవనం డి.నెం. 1-126, పంచాయతీ అసెస్‌మెంట్ నెం. 126, 1వ బ్లాక్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 34.06 అడుగులు: తుమ్మలపల్లి నాగేశ్వరరావుకు చెందిన టిన్ షీట్, దక్షిణం: 31.03 అడుగులు: మలు శ్రీనివాస్ కు చెందిన స్థలం, పడమర: 34.06 అడుగులు: కర్దం గంగరాజు కు చెందిన టెర్రస్డ్ ఇల్లు, ఉత్తరం: 31.03 అడుగులు: పంచాయతీ రోడ్డు. ఆ పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల ఆర్‌సిసి మొదటి అంతస్తులో 120 చ॥గ॥లలో 1/2 ఉమ్మడి విభజించబడని మరియు పేర్కొనబడని వాటాతో పాటు సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో కూడిన ఆర్‌సిసి భవనం. డాక్యుమెంట్ నెం. 2376/2019 కొరకు షెడ్యూల్: మార్గాని వీర వెంకటమ్మ మార్గాని ప్రభాకర్ మరియు మార్గాని చింతలు కు చెంది ఉండి తూర్పు గోదావరి జిల్లా, మురమ్మడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ బోర్డు, సర్వే నెం. 157/4 లో 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి మొదటి అంతస్తులో 120 చ॥గ॥లలో 1/2 ఉమ్మడి విభజించబడని మరియు పేర్కొనబడని వాటాతో పాటు ఆర్‌సిసి భవనం డి.నెం. 1-126, పంచాయతీ అసెస్‌మెంట్ నెం. 126, 1వ బ్లాక్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 34.06 అడుగులు: తుమ్మలపల్లి నాగేశ్వరరావుకు చెందిన టిన్ షీట్, దక్షిణం: 31.03 అడుగులు: మలు శ్రీనివాస్ కు చెందిన స్థలం, పడమర: 34.06 అడుగులు: కర్దం గంగరాజు కు చెందిన టెర్రస్డ్ ఇల్లు, ఉత్తరం: 31.03 అడుగులు: పంచాయతీ రోడ్డు. ఆ పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల ఆర్‌సిసి మొదటి అంతస్తులో 120 చ॥గ॥లలో 1/2 ఉమ్మడి విభజించబడని మరియు పేర్కొనబడని వాటాతో పాటు సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో కూడిన ఆర్‌సిసి భవనం. రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ డూప్లికేట్ ఒరిజినల్ నెం. 2376/2019, తేది: 23.07.2019, ఎస్ఆర్ఓ అనపర్తి. | | |
| 9 | 1. శ్రీ అప్పలనాయుడు ఉరికిటి ....రుణగ్రహీత, 2. శ్రీ రాజు ఉరికిటి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-127, రమణపాలెం, బయ్యవరం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్ - 531031. రూ. 7,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VKP/ANAK/A000000157. | 06-10-2025 | 16-10-2025 రూ. 7,43,122/- 07-09-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనకాపల్లి జిల్లా, ఎస్ఆర్ఓ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా అనకాపల్లి, కాశింకోట మం॥, రామన్నపాలెం గ్రా॥ మరియు పంచాయతీ, బయ్యవరం శివారు వద్ద సర్వే నెం. 132తో కవర్‌చేయబడి 162.25 చ॥గ॥లు లేదా 135.66 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లోని 422 చ॥గ॥ల బిల్టప్ ఏరియా ఆర్‌సిసి నివాస భవనము డోర్ నెం. 3-127 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అవాల కన్నారావ్ ఇల్లు, పడమర: 10 అడుగుల వెడల్పు రహదారి, ఉత్తరం: రెడ్డిరాజు ఖాళీ స్థలం, దక్షిణం: సిసి రోడ్డు, సెటిల్‌మెంట్ డీడ్ నెం. 13586/2024, తేది: 02.04.2024, ఎస్ఆర్ఓ అనకాపల్లి. | | |
| 10 | 1. శ్రీమతి ఖాదరున్నీసా షేక్ ....రుణగ్రహీత, 2. శ్రీ మొహమ్మద్ గౌస్ ఖాన్ ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి మొహమ్మద్ గుల్జార్ బేగం ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 10-52, పెందుర్తి, మర్రిచెట్టు స్కూల్ దగ్గర, రూరల్, పెందుర్తి, ఆంధ్రప్రదేశ్ - 531173. రూ. 8,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VKP/GPTM/A000000140. | 06-10-2025 | 13-10-2025 రూ. 8,22,989/- 10-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పెందుర్తి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెందుర్తి గ్రా॥లోని సర్వే నెం. 276/4తో కవర్ చేయబడి "గ్రీన్ గార్డెన్స్", బి.సి. కాలనీ వద్ద 245 చ॥గ॥లు లేదా 204.851 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న 1180 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్డ్ గృహము డోర్ నెం. 10-52 యావదాస్తి. మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: మొహమ్మద్ గుల్జార్ బేగం ఖాళీ స్థలం, దక్షిణం: ఉదయ్ కుమార్ ఖాళీ స్థలం, పడమర: ఇతరుల ఇల్లు, ఉత్తరం: రోడ్డు. కొలతలు: తూర్పు విభాగం: 52.5 అడుగులు లేదా 16.00 మీటర్లు, దక్షిణ విభాగం: 42.0 అడుగులు లేదా 12.80 మీటర్లు, పడమర విభాగం: 52.5 అడుగులు లేదా 16.00 మీటర్లు, ఉత్తరం విభాగం: 42.0 అడుగులు లేదా 12.80మీటర్లు. ఇది కేటాయించబడిన ఆస్తి కాదు సాక్షిగా, చెప్పబడిన పార్టీ 02 జనవరి, 2025న వారి సంబంధిత చేతులను సెట్ చేసి సబ్-స్క్రైబ్ చేసింది. పైన పేర్కొన్న రోజు మరియు సంవత్సరం మొదట వ్రాయబడింది. లోపల పేరున్న తనఖాదారు సంతకం చేసి పంపిణీ చేశారు. | | |
| 11 | 1. శ్రీ అనంతారపు రాము....రుణగ్రహీత, 2. శ్రీమతి అనంతారపు ఝాన్సీబి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-81, ధారపాలెం పోస్ట్, రాంబిల్లి మం॥, అర్బన్, పంచద్రాల, అనకాపల్లి - 531061. రూ. 8,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/VKP/VSKP/A000000540. | 06-10-2025 | 13-10-2025 రూ. 7,26,148/- 10-10-2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనకాపల్లి జిల్లా, ఎస్ఆర్ఓ యలమంచిలిలోని రిజిస్ట్రేషన్ సబ్‌జిలాల, రాంబిల్లి మం॥, పంచదార్ల గ్రా॥ & గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 164/2సితో కవర్‌చేయబడి, ఎలక్ట్రిసిటీ ఎస్.సి. నెం. 113458బి010000306, 214.86 చ॥గ॥లు లేదా 179.650 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న 658.44 చ॥అ॥ల బిల్టప్ ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి స్లాబ్ ఇంటి డోర్ నెం. 2-128, అసెస్‌మెంట్ నెం. 328 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కాలువ, దక్షిణం: 10 అడుగుల సి.సి. రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: చందక ధర్మారావ్ కు చెందిన ఖాళీ స్థలం. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది: 24.10.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

### అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ గుడిపాటి మనోహర్ రెడ్డి తండ్రి జి.రామచంద్రారెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీ గుడిపాటి లక్ష్మీదేవి భర్త జి.రామచంద్రారెడ్డి (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: %=/శీ%.4-17, పెనుమాడ, కంబాలపాడు, కృష్ణగిరి మండలం, కర్నూలు - 518225. రుణ ఖాతా నెం. AP/KUR/KURL/A000000555. | 17-06-2025 Rs. 7,82,696 /- | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆర్ఓ. కర్నూల్, డోన్ ఎస్ఆర్ఓ., కర్నూల్ జిల్లా, కృష్ణగిరి మండలం, కంబలపాడు జిపి మరియు మజార, పెనుమద గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 768 పైకి లోని 72.00 చదరపు గజాల ఇంటి నెం. 4-17 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శంకర్ రెడ్డి స్థలం, దక్షిణం: బోయ రంగన్న స్థలం, తూర్పు: రస్తా, పశ్చిమం: ఇ.నాగేంద్ర గౌడ్ స్థలం. | | |
| 2 | 1. శ్రీ బత్తిని పృథ్వీరాజ్ తండ్రి బి.సుధాకర్ (రుణగ్రహీత), 2. శ్రీమతి పండిటి శ్రీవాణి కేరాఫ్ బత్తిని పృథ్వీరాజ్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 3-27, కొండకిందిపల్లె, వాగల్ల కంభంవారిపల్లె, చిత్తూరు జిల్లా- 517213. రుణ ఖాతా నెం. AP/NLR/TPTI/A000000197. | 21-06-2025 Rs.10,32,613 /- | 18-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: చిత్తూరు జిల్లా, పీలేరు ఉప జిల్లా, కె.వి.పల్లి మండలం, వాగల్ల గ్రామం మరియు గ్రామపంచాయతీ, హామ్లెట్ కొండకిందిపల్లి ప్రాంతం సర్వే నం: 319/2 లోని సైట్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బద్దల నాగిరెడ్డి భూమి తూర్పు: రోడ్డు, పశ్చిమం: అమృతపురి వెంకటస్వామి ఇల్లు. ఈ మధ్యలో కొలతలు: తూర్పు-పడమర: 42.6 అడుగులు లేదా 12.993 మీటర్లు ఉత్తరం-దక్షిణం: 34.6 అడుగులు లేదా 10.522 మీటర్లు విస్తీర్ణం 163.33 చదరపు గజాల స్థలం పూర్తిగా. | | |
| 3 | 1. శ్రీమతి రత్నమ్మ గంగాధర్ నెల్లూరు భర్త చంద్రయ్య జి (రుణగ్రహీత), 2. శ్రీ చంద్రయ్య జి తండ్రి జి.చిన్నబ్బ (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: 3-10, నడింపల్లె, పంటపల్లె, పోలవరం, పూతలపట్టు, చిత్తూరు జిల్లా-517124. రుణ ఖాతా నెం. AP/NLR/TPTI/A000000345. | 18-06-2025 Rs. 7,67,893/- | 18-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్-జిల్లా, చిత్తూరు జిల్లా, డోర్ నెం 3-29, అసెస్‌మెంట్ నం. 93, సర్వే నెం:113, నడింపల్లి గ్రామకంఠం, పంతపల్లి గ్రామ పంచాయతీ, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా, పూతలపట్టు వద్ద గల యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హేమ ప్రసాద్ ఇల్లు, దక్షిణం: రాఘవయ్య ఇల్లు. తూర్పు: జయమ్మ ఇల్లు, పశ్చిమం: సి.సి. రోడ్డు తూర్పు - పడమర: 33 అడుగులు, లేదా 10.051 %వీం%, ఉత్తరం- దక్షిణం :62 అడుగుల 18.89 మీ.లు. 2046 చదరపు అడుగులు లేదా 227.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం పూర్తిగా మరియు ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం తూర్పు - పడమర కొలతలు: 21 అడుగులు, లేదా 6.40 మీటర్లు, ఉత్తరం - దక్షిణం : 33 అడుగులు, లేదా 10.05 చదరపు అడుగులు కొలతలు కలిగి ఉంది. 693 చదరపు అడుగులు మరియు భవనం స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, విద్యుత్ ఐటములు, చెక్క వస్తువులు, గోడలు, పై అంతస్తు, పంచాయతీ నీటి కనెక్షన్, ఎలక్ట్రిక్ సర్వీస్ పూర్తిగా మరియు అక్కడ ఉన్న అన్ని కట్టబడిన ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు. | | |
| 4 | 1. శ్రీ యలకటూర్ మునిరత్నం తండ్రి వై.రాజీ గోపాల్ (రుణగ్రహీత), 2. శ్రీమతి శోభ భర్త వై.మునిరత్నం (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నం. 12-23, గుట్టమీద హెచ్/డబ్ల్యూ, పచ్చికాపల్లం, గంగమ్మ దేవాలయం, తిరుపతి జిల్లా- 517569. రుణ ఖాతా నెం. AP/NLR/TPTI/A000000149. | 18-06-2025 Rs.6,07,656 /- | 18-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: చిత్తూరు జిల్లా, కార్వేటినగరం ఉప జిల్లా, వెదురుకుప్పం మండలం, పచ్చికపల్లం గ్రామ ఖాతాలు, పచ్చికపల్లం గ్రామం, సర్వే నం. 270-9, మొత్తం విస్తీర్ణం 1.98 సెంట్లు గల ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: కె. చంద్రమ్మ ఖాళీ స్థలం తూర్పు: విరాటపురం రోడ్. పశ్చిమం: కె. ప్రభావతి ఖాళీ స్థలం కొలతలు: తూర్పు - పడమర: 33 అడుగులు లేదా 10.058 మీటర్లు ఉత్తరం - దక్షిణం: 27 అడుగులు లేదా 8.229 మీటర్లు 891 చదరపు అడుగులు లేదా 99 చదరపు గజాలు పూర్తిగా ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 99 చదరపు గజాలు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 24-10-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

### అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బొక్క రామేశ్వరరావ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి బొక్క పుష్ప (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 2-99, బొక్కవారి వీధి, గాంధీ బొమ్మ సెంటర్, రూరల్, వీరవాసారం, ఆంధ్రప్రదేశ్ - 534245. రుణ ఖాతా నెంలు. AP/VWD/BMVR/A000000196. | 20-06-2025 రూ. 7,36,500/- | 18-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, వీరవాసరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, వీరవాసరం గ్రామ పంచాయతీ ఏరియా, వీరవాసరం గ్రామం, గ్రామకంఠం ఆర్. సర్వే నెం. 566, డోర్ నెం. 2-90, అసెస్‌మెంట్ నెం: 204, 85.40 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి దాబాతో పాటు స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు రెండు ఐటంల కొలతలు: ఐటెమ్-1: 70.70 చ॥గ॥ల ఆర్‌సిసి దాబా సరిహద్దులు: ఉత్తరం: బొక్క శ్రీనివాసరావు స్థలం 22.6 అడుగులు, దక్షిణం: బొక్క భాస్కరరావు స్థలం మరియు పంచాయితీ రోడ్డు 22.9 అడుగులు, తూర్పు: బొక్క వెంకటేశులు ఇంటి స్థలం, పడమర: బొక్క అర్జునరావు స్థలం 24 అడుగులు. | | |
| 2 | 1. శ్రీ గంగాధర్ వీధి (రుణగ్రహీత), 2. శ్రీమతి నాగలక్ష్మి వీధి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 15-154/2, రాజు గూడెం, పెనుగొండ మండలం, పెనుగొండ, పశ్చిమ గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ -534320. రుణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000453. | 12-06-2025 రూ. 8,13,955/- | 21-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ అత్తిలి పరిధి, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రేణుమంత్ర మం॥, జుట్టిగ గ్రామ పంచాయతీవద్ద ఆర్.ఎస్.నెం. 32/1లోని పాత డోర్ నెం. 4-23/6, ప్రస్తుత డోర్ నెం. 4-23/9/ఎ, ప్లాట్ నెం. 17లోని 96.8 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు భూమి మరియు ఆర్.సి.సి. భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: ప్రభుత్వ భూమి, ఉత్తరం: బి. మంగతాయకు చెందిన స్థలం. | | |
| 3 | 1. శ్రీమతి గెద్దం గంగా (రుణగ్రహీత), 2. గెద్దం రాఘవులు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 5-68, ఏ.పి.ఎస్.సి. కాలనీ, మలకపల్లె, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 534340. రుణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000500 & AP/RAJ/THRD/A000000892. | 12-06-2025 రూ. 8,91,353/- | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ వేగేశ్వరపురం పరిధి, పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్ళపూడి మం॥, మలకపల్లి గ్రామపంచాయతీ వద్ద ఆర్.ఎస్. నెం. 293/7లోని అసెస్‌మెంట్ నెం. 726, డోర్ నెం. 5-68లో ఉన్న 115.38 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు భూమి మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. 577.3 చ॥అ॥ల ఆర్‌సిసి గృహము ప్లింత్ ఏరియా. సరిహద్దులు: తూర్పు: జి. సూరమ్మకు చెందిన ఇల్లు, దక్షిణం: కె. రాజుకు చెందిన ఇల్లు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, | | |
| 4 | 1. శ్రీ కండవల్లి అర్జున్ (రుణగ్రహీత), 2. శ్రీమతి రషిక కండవల్లి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 60-8-4, పి అండ్ టి కాలనీ, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533101. రుణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000204. | 19-06-2025 రూ. 29,74,680/- | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): షెడ్యూల్ "ఎ": తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి ఎస్ఆర్ఓ, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వార్డు నెం. 10, బ్లాక్ నెం. 24, టి ఎస్ నెం. 633, వీరభద్రపురం డోర్ నెం. 10/769, ప్రస్తుతం సి.ఎస్. నెం. 22-4-5, భౌతిక స్వాధీనం ప్రకారం 563.91 చ॥గ॥ల స్థలం గల దాబా గృహము ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్ - 68.0 అడుగులు, దక్షిణం: మున్సిపల్ రోడ్ - 74.0 అడుగులు, పడమర: కె. రంగనాయకులు ఆస్తి - 66.0 అడుగులు, ఉత్తరం: చంద్రకళా పి రావు ఆస్తి - 60.0 అడుగులు. పైన పేర్కొన్న సాది సరిహద్దులలో 563.91 చ॥గ॥ల విస్తీర్ణం = 471.48 చ॥మీ॥ల స్థలం దానిలో విభజించబడని పేర్కొనబడని వాటా 57.19 చ॥గ॥లు = 47.81 చ॥మీ॥లు, అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. షెడ్యూల్ "బి": పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్‌లోని ఆస్తి స్టిల్ట్+జి+3 అపార్ట్‌మెంట్ నిర్మాణంలో ఉంది, దాని ఫ్లాట్ నెం. 401లో రామ చంద్ర స్ప్రింగ్ పేరు మరియు శైలిలో మూడవ అంతస్తులో పశ్చిమం వైపు 1420 చ॥అ॥ల విస్తీర్ణంలో ఉంది. ఇందులో బాల్కనీలు కార్ పార్కింగ్ మరియు కింది సరిహద్దులలోని సాధారణ ప్రాంతాలు తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: కామన్ కారిడార్, స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 5 | 1. శ్రీమతి లక్ష్మి పెనుమాక (రుణగ్రహీత), 2. శ్రీ వెంకటేశ్వర రావ్ పెనుమాక (సహ-రుణగ్రహీత), 3. శ్రీ ఆనంద్ పెనుమాక (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 1-102/1, చర్చి వీధి, అచ్చన్నపాలెం, నల్లజెర్ల, అనంతపల్లి, రాజమండ్రి, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534111. రుణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000443. | 18-06-2025 రూ. 4,65,647/- | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా నల్లజెర్ల శివారులోని, అచ్చన్నపాలెం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్. నెం. 328-2లోని పాత డోర్ నెం. 3-82లో 220 చ॥గ॥ల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన భూమి మరియు ఆర్.సి.సి. భవనం యొక్క ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాజమండ్రి నుండి ఏలూరు రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: శ్రీ కె. పులయ్య ఇంటి స్థలం, ఉత్తరం: శ్రీ కె. ప్రసాద్ స్థలం మరియు భవనం. | | |
| 6 | 1. కుమారి విజయ శ్రీ కర్తాకుల (రుణగ్రహీత), 2. శ్రీ ప్రకాష్ బాబు కనకవల్లి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 4-32, ఆర్.ఎస్. నెం. 167/2, ఎల్లవాణిగరువు, పాలకొల్లు మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534260. రుణ ఖాతా నెంలు. AP/VWD/BMVR/A000000089. | 12-06-2025 రూ. 21,81,967/- | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఐటమ్ -1: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం: 519/2005) పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు ఎస్ఆర్ఓ పరిధి, యల్లవానిగరువు - పాలకొల్లు కుగ్రామం, పాలకొల్లు నాన్ మున్సిపల్ గ్రామం, తాలూకా ఆర్. సర్వే నెం: 167/2 (లేఅవుట్ పి.ఆర్. నం. 6421, తేది: 30111984), ప్లాట్ నెం. 4, సమీప డోర్ నెం: 5-10, 100 చ॥గ॥ల ఆర్.సి.సి. దాబా స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: కర్తకుల విజయ శ్రీ స్థలము, దక్షిణం: లేఅవుట్ ప్లాట్ నం. 5 48.6 అడుగులు, తూర్పు: ఆర్ఎస్ నెం. 167/1బి స్థలము, పడమర: 18 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు. ఐటెం-2 (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం: 520/2005) పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు ఎస్ఆర్ఓ పరిధి, యల్లవానిగరువు - పాలకొల్లు హామ్లెట్, పాలకొల్లు నాన్ మునిసిపల్ గ్రామం తాలూకా ఆర్. సర్వే నెం. 167/2, (లేఅవుట్ పి.ఆర్. నెం. 6421, తేది: 30-11-1984), ప్లాట్ నెం. 4, సమీప డోర్ నం: 5-10, 89.836 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: లేఅవుట్ ప్లాట్ నెం. 1 38.6 అడుగులు, దక్షిణం: కర్తకుల విజయ శ్రీ ఇంటి స్థలం, తూర్పు: ఆర్.ఎస్.నెం. 167/1బి భూమి, జీరోయిటీ భూమి పడమర: 18 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 24.10.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


### రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి
# చరమగీతం పడేనా

**వాషింగ్టన్: రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.**

యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపో వడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావ డంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ..ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయి తే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానిం చారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావి స్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యు ద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమ యం ఆసన్నమైం దని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కల వాలని, ఆంక్ష లకు కట్టుబడి ఉండాలని పిలుపుని చ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపా లకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకుగాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమో దం తెలిపింది. రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధిం చడం కూడా ఇందులో ఉంది. ఇది లాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విష యంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమ తులను భారీగా తగ్గిస్తుందన్నారు. తగ్గింపు క్రమంగా ఉంటుందని, ఇది మంచి చర్య అని ఆయ న వ్యాఖ్యానించారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చిందని కూడా తెలిపారు. ఈ విష యంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకట నలు చేస్తూ వస్తుండగా.. భారత్ వాటిని ఖండి స్తుంది. అయినా, అగ్రరాజ్యం అధ్యక్షుడు మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ఎత్తుగడలు ఇతరదేశాలకు కంటగిం పుగా మారాయి. ఎప్పుడు ఎలా వ్యవహరిస్తారో తెలియని దుస్థితి నెలకొంది.

# దీపావళి వారి వెలుగులు తీసేసింది
### వేడుకల్లో పేలుడు వల్ల 125మంది కంటికి గాయాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్23 (నినాదం):** జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి పండుగ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలోని కొన్ని కుటుంబాల్లో చీకటిని నింపింది. నేటి రోజుల్లో దీపావళి రోజు బాణాసంచా కాల్చడం పతాక స్థాయికి చేరింది. కొత్త కొత్త బాణాసంచా వీధుల్లో అందుబాటులోకి రావడంతో పిల్లలతో సహా పెద్దలు కూడా వాటిని కొనుగోలు చేసి కాల్చుతున్నారు. తాజాగా బాణాసంచా కాలుస్తుండగా అనుకోని ఘటన జరిగింది. తుపాకీ ఆకారంలోనే ఉండే బాణాసంచాను పిల్లలు పేలుస్తుండగా.. అందులోని విషపు రసాయనాలు పిల్లల కంటిపై పడి తీవ్ర ప్రభావం చూపింది. కేవలం రూ. 150-200 ఖర్చుతో తయారయ్యే కాల్షియం కార్బైడ్ తుపాకీ, పిల్లల జీవితాల్లో అంధకారం సృష్టించిం ది. ఆసుపత్రులు తెలిపిన వివరాల ప్రకా రం ఇప్పటివరకు 125 మందికి పైగా ఈ పేలుడు బారిన పడ్డారు. భోపాల్ ఆసుపత్రుల నివేదికల ప్రకారం, వందకు పైగా బాధితుల్లో 20-30 శాతం మం దికి తీవ్రమైన డ్యామేజ్ అయిందని పేర్కొంది. కొందరికి వెంటనే శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని.. కొంతమందికి కార్నియా ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, అక్టోబర్23 (నినాదం):** నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడిరది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడిరచారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏ1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, ఏ2 షేక్ సోహైల్, ఏ3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిరదన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
నినాదం అవని
శుక్రవారం 24.10.2025


# మౌత్ వాష్ మంచిదేనా..?

నోటి పరిశుభ్రతను పాటించే విషయానికి వస్తే.. చాలామంది బ్రషింగ్ లేదా మౌత్ వాష్‌లను ఉత్తమ పద్ధతులుగా భావిస్తారు. మౌత్ వాష్ ఉపయోగించడం కూడా మీ నోటిని ఆరోగ్యంగా మరియు శుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, మౌత్ వాష్ ఉపయోగించడం మీ ఆరోగ్యానికి మంచిదా లేదా అనేది ఒకసారి చూద్దాం.



**మౌత్ వాష్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు:** మౌత్ వాష్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి.. ఇది మీ నోటిలోని బ్యాక్టీరియా మొత్తాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నోటిలోని బ్యాక్టీరియా చెడు శ్వాస, కుహరాలు, చిగుళ్ళ వ్యాధికి దారితీస్తుంది. యాంటీ బాక్టీరియల్ పదార్థాలను కలిగి ఉన్న మౌత్ వాష్ ఈ బ్యాక్టీరియాను చంపడానికి పని చేస్తుంది. అలాగే నోటి ఆరోగ్య సమస్యలను నివారించడానికి కూడా సహాయపడుతుంది. నోటిలోని బ్యాక్టీరియాను చంపడంతో పాటు.. మౌత్ వాష్ దంతాలపై ఫలకం, టార్టార్ నిర్మాణాన్ని తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. ప్లేక్ అనేది దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియా జిగట పొర. ఇది దంత క్షయం, చిగుళ్ళ వ్యాధికి దారితీస్తుంది. మౌత్ వాష్ ఉపయోగించడం వల్ల ఫలకాన్ని విచ్ఛిన్నం చేయడానికి, అది గట్టిపడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. మౌత్ వాష్ ఉపయోగించడం వల్ల కలిగే మరో ప్రయోజనం ఏమిటంటే.. ఇది శ్వాసను ఫ్రెష్ చేయడానికి సహాయపడుతుంది. పుదీనా లేదా పిప్పరమింట్ వంటి పదార్థాలతో కూడిన మౌత్ వాష్ మీ నోటిని శుభ్రంగా, రిఫ్రెష్‌గా ఉంచుతుంది. ఇది చెడు శ్వాసతో బాధపడేవారికి గొప్ప ఎంపికగా ఉంటుంది.

**మౌత్ వాష్ ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు:** మౌత్ వాష్ ఉపయోగించడం వల్ల మీ నోటి ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వాటి వల్ల కలిగే నష్టాల గురించి కూడా తెలుసుకోవడం చాలా అవసరం. కొన్ని మౌత్ వాష్ లలో ఆల్కహాల్ ఉంటుంది. ఇది నోటిలోని చిగుళ్ళు, శ్లేష్మ పొరలకు చికాకు కలిగించవచ్చు. ఆల్కహాల్ ఆధారిత మౌత్ వాష్లు కూడా నోటిని ఎండబెడతాయి. ఇది చెడు శ్వాసకు దారితీస్తుంది. ఇంకా నోటి కుహరాల ప్రమాదాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, కొన్ని అధ్యయనాలు మౌత్ వాష్ ను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల నోటిలోని బ్యాక్టీరియా సహజ సమతుల్యతను దెబ్బతీస్తుందని సూచించాయి. ఇది హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలకు దారితీస్తుంది. దాంతో నోటి ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. మౌత్ వాష్ అనేది బ్రషింగ్, ఫ్లోసింగ్‌కు ప్రత్యామ్నాయం కాదని గమనించడం కూడా ముఖ్యం. మౌత్ వాష్ శ్వాసను ఫ్రెష్ చేయడానికి, బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడగలదు.

# పోషకాల పవర్ హౌస్ బచ్చలికూర...



*బచ్చలికూర లేదా పాలకూర తినడం రుచికరమైనది మాత్రమే కాదు.. మీ ఆరోగ్యానికి కూడా చాలా ఆరోగ్య ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఆకుపచ్చ ఆకు కూర మీ శ్రేయస్సు కోసం వివిధ అంశాలను మెరుగుపరచడంలో సహాయపడే పోషకాలతో నిండి ఉంటుంది. బచ్చలికూర అనేది పోషకాలు అధికంగా ఉండే సూపర్ ఫుడ్. ఇది మొత్తం ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె, ఐరన్, కాల్షియం, మెగ్నీషియంలకు మంచి మూలం. ఈ పోషకాలు వివిధ శారీరక విధులకు మద్దతు ఇవ్వడంలో, సరైన ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బచ్చలికూర తినడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఒకసారి చూద్దాం.*

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** బచ్చలికూర తినడం వల్ల కలిగే ముఖ్య ఆరోగ్య ప్రయోజనాల్లో ఒకటి జీర్ణక్రియను మెరుగుపరచగల సామర్థ్యం. బచ్చలికూరలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నిరోధించడానికి సహాయపడుతుంది. బచ్చలికూరలోని ఫైబర్ ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్ ను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియ, మొత్తం గట్ ఆరోగ్యానికి అవసరం.

**గుండె ఆరోగ్యం:** బచ్చలికూరను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బచ్చలికూరలో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇంకా హృదయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

**బరువు నిర్వహణ:** మీ ఆహారంలో బచ్చలికూరను చేర్చడం వల్ల బరువు నిర్వహణలో సహాయపడుతుంది. బచ్చలికూరలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ., పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన బరువును కొనసాగించాలని కోరుకునే వారికి అద్భుతమైన ఎంపిక. బచ్చలికూరలోని ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని పూర్తిగా, సంతృప్తిగా ఉంచడానికి సహాయపడుతుంది. అతిగా తినే అవకాశాన్ని తగ్గిస్తుంది.

**ఎముకల ఆరోగ్యం:** బచ్చలికూర విటమిన్ కె యొక్క మంచి మూలం. ఇది ఎముక ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎముక జీవక్రియ, ఆరోగ్యకరమైన ఎముక కణజాలం ఏర్పడటానికి విటమిన్ కె అవసరం. బచ్చలికూరను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముక సాంద్రతను మెరుగుపరచడానికి, బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

**కంటి ఆరోగ్యం:** బచ్చలికూరలో ల్యూటిన్, జియాక్సాంటిన్ అనే రెండు యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు హానికరమైన %ఖఎ% కిరణాలు, ఆక్సీకరణ నష్టం నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి. వయస్సు సంబంధిత మాక్యులర్ క్షీణత, కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీ ఆహారంలో బచ్చలికూరను చేర్చడం వల్ల మంచి దృష్టి, కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

# పటిక బెల్లంతింటే ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా...



సహజ స్వీటెనర్ల విషయానికి వస్తే పటిక బెల్లం ఒక ముఖ్యమైన ఎంపిక. ఇది వంటకాలకు తీపిని జోడించడమే కాకుండా.. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలతో కూడా వస్తుంది. బెల్లం అని కూడా పిలువబడే ఈ ప్రత్యేకమైన స్వీటెనర్, ముడి, సాంద్రీకృత చెరకు రసం నుండి తయారు చేయబడుతుంది. ఇకపోతే తెల్ల చక్కెర వలె ప్రాసెసింగ్ కు గురికాదు. అయితే పటిక బెల్లం వివిధ ఆరోగ్య ప్రయోజనాలను, ఇంకా దానిని మీ ఆహారంలో చేర్చడాన్ని మీరు ఎందుకు పరిగణించాలో ఒకసారి చూద్దాం.

**పోషకాలు సమృద్ధిగా:** పాటికా బెల్లం ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి.. ఇది అవసరమైన పోషకాలతో నిండి ఉంటుంది. ఈ సహజ స్వీటెనర్ మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైన ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఇతర ఖనిజాలకు మంచి మూలం. ప్రాసెసింగ్ సమయంలో పోషకాలను తొలగించే వైట్ షుగర్ మాదిరిగా కాకుండా.. పటిక బెల్లం దాని సహజ మంచితనాన్ని నిలుపుకుంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా మారుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:** పటిక బెల్లం రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షించడానికి, అలాగే రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడే యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఈ సహజ స్వీటెనర్ ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లను నివారించడానికి, అలాగే మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.

**రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:** పటిక బెల్లం అనేది తెల్ల చక్కెర లాగా రక్తంలో చక్కెర స్థాయిలలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణం కాదు. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. అంటే ఇది జీర్ణమవుతుంది. ఇంకా మరింత నెమ్మదిగా గ్రహించబడుతుంది. ఇది రక్తంలో చక్కెర వచ్చే చిక్కులను నివారించడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి లేదా వారి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించాలని కోరుకునే వారికి ఇది మంచి ఎంపిక.

**జీర్ణక్రియకు తోడ్పడుతుంది:** పటిక బెల్లం జీర్ణ ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది సహజ విరోచనాల మందుగా కూడా పనిచేస్తుంది. అలాగే ప్రేగు కదలికలను ప్రేరేపించడం ద్వారా.. జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పటిక బెల్లంలో ఉండే ఖనిజాలు పోషకాలను గ్రహించడంలో కూడా సహాయపడతాయి. మొత్తం గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

**చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** పటిక బెల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు కూడా చర్మానికి ప్రయోజనం చేకూరుస్తాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం స్థితిస్థాపకత మెరుగుపడుతుంది. వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది. ఇంకా ఆరోగ్యకరమైన చర్మ ప్రకాశాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది మొటిమలు, తామర వంటి చర్మ పరిస్థితులకు కూడా సహాయపడుతుంది.

## బీట్‌రూట్ కుర్మా



**కావలసిన పదార్థాలు...** బీట్‌రూట్ ముక్కలు: ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి (పెద్దది), పచ్చిమిర్చి: రెండు, కరివేపాకు: ఒక రెబ్బ, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు: అర టీస్పూన్, కారం: రెండు టీస్పూన్లు, గరం మసాలా: పావు టీస్పూన్, ఉప్పు: తగినంత, జీలకర్ర, ఆవాలు: అర టీస్పూన్ చొప్పున, పెరుగు: ఒక కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు

**తయారీ విధానం...** బీట్‌రూట్ ముక్కల్ని ఒక కప్పు నీళ్లుపోసి సన్నని మంటపై పది నిమిషాలపాటు ఉడికించి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నూనెవేసి వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. అన్నీ బాగా వేగాక అల్లంవెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ఉప్పు, గరం మసాలా వేయాలి. మరో రెండు నిమిషాలు వేయించాక అందులో ఉడకబెట్టి పెట్టుకున్న బీట్‌రూట్ ముక్కల్ని నీటితోపాటు వేయాలి. ఐదు నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించి దించేయాలి. చివరగా గడ్డలు లేకుండా చిలికిన పెరుగు వేసి బాగా కలిపితే నోరూరించే బీట్‌రూట్ కుర్మా సిద్ధం.


## మార్కెట్

### వరుసగా ఆరో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు





భారత స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేర్ల లో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు గురువారం కూడా లాభాలతో ముగిశాయి. అయితే ట్రేడింగ్ చివరలో లాభాల స్వీకరణ జరగడంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సూచీలు కిందకు దిగొచ్చాయి. ఇవాళ్టి ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 864 పాయింట్ల వరకు లాభపడి 85,290 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. కానీ చివరికి 130 పాయింట్ల స్వల్ప లాభంతో 84,556 వద్ద ముగిసింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 26,104 స్థాయికి చేరినప్పటికీ చివరకు కేవలం 23 పాయింట్ల లాభంతో 25,891 వద్ద ఫ్లాట్‌గా స్థిరపడింది. ఉదయం వచ్చిన లాభాలను నిఫ్టీ పూర్తిగా కోల్పోయింది. ఐటీ రంగ షేర్లు ఈ ర్యాలీని ముందుండి నడిపించాయి. ఇన్ఫోసిస్ ప్రమోటర్‌లు రూ.18,000 కోట్ల షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనబోమని ప్రకటించడంతో ఆ సంస్థ షేరు ఏకంగా 4 శాతం పెరిగింది. దీనికి తోడు భారత్-అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చున్న వార్తల నేపథ్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు కూడా రెండు శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ ఐటీ ఇండెక్స్ 2.2 శాతం పెరిగింది. లాభపడిన ఇతర షేర్లలో యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ ఒక శాతానికి పైగా వృద్ధిచెందాయి. మరోవైపు ఎటర్నల్ 3 శాతంతో టాప్ లూజర్‌గా నిలువగా, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు 1 నుంచి 2 శాతం మధ్య నష్టపోయాయి. అయితే బ్రాడర్ మార్కెట్‌లో సెంటిమెంట్ బలహీనంగానే ఉంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం చొప్పున క్షీణించాయి. ఇదే సమయంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చున్న ఆశలతో రూపాయి బలపడింది. డాలర్‌తో పోలిస్తే 19 పైసలు లాభపడి 87.82 వద్ద స్థిరపడింది.

# విమానాల్లో పవర్ బ్యాంక్‌లపై నిషేధం?




దేశీయ విమాన ప్రయాణాల్లో పవర్‌బ్యాంక్‌ల వాడకంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (%ణ+జూ%) కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. విమాన ప్రయాణాల్లో వీటి వాడకాన్ని పూర్తిగా నిషేధించడం లేదా వాడకంపై కఠిన నిబంధనలు అమలు చేయడం వంటి అంశాలను పరిశీలిస్తోంది. ఇటీవల ఢిల్లీ విమానాశ్రయంలో జరిగిన ఇండిగో విమాన అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో ఈ సమగ్ర సమీక్ష చేపట్టింది. ఇటీవల ఢిల్లీ నుంచి దిమాపూర్‌కు బయలుదేరిన ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడి పవర్ బ్యాంక్ పేలడంతో మంటలు చెలరేగాయి. సిబ్బంది వెంటనే అప్రమత్తమవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని ఇండిగో తెలిపింది. ప్రయాణికుడి వద్ద ఉన్న ఎలక్ట్రిక్ పరికరం పేలడం వల్లే విమానంలో మంటలు చెలరేగాయని, తర్వాత విమానాన్ని భద్రతా తనిఖీలు పూర్తి చేసి సాధారణ కార్యకలాపాలకు అనుమతించామని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎయిర్‌లైన్స్ పవర్ బ్యాంకును ఎలా వాడుతున్నారనే అంశంపై డీజీసీఏ దృష్టిసారించింది. ఇందులో భాగంగా విమానంలో పవర్ బ్యాంక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం లేదా వాటి సామర్థ్యంపై పరిమితులు విధించడం లేదా కేవలం భద్రతా ప్రమాణాలు పాటించని పవర్ బ్యాంకులను మాత్రమే నిషేధించడం వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై పౌర విమానయాన మంత్రిత్వశాఖ, డీజీసీఏతో కలిసి కొత్త మార్గదర్శకాలు రూపొందించే ప్రయత్నంలో ఉంది. ఇక అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ ఇప్పటికే కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. ఇటీవల ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంకుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించింది. ప్రయాణికులు 100 వాట్-అవర్‌ల కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంకులు మాత్రమే తీసుకెళ్లవచ్చు. వాటిని విమాన ప్రయాణ సమయంలో ఛార్జ్ చేయడం, పరికరాలకు కనెక్ట్ చేయడాన్ని కఠినంగా నిషేధించింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ కూడా ఏప్రిల్‌లో ఇలాంటి నిబంధనలు అమలు చేసింది. కేథే పసిఫిక్, ఖతార్ ఎయిర్‌వేస్ వంటి సంస్థలు కూడా పవర్ బ్యాంకులు ఎక్కడ ఉంచాలనే దానిపై కఠిన మార్గదర్శకాలు జారీ చేశాయి. పవర్ బ్యాంకుల్లో లిథియం-అయాన్ బ్యాటరీలు ఉండటం వల్ల అవి అధిక శక్తిని నిల్వ ఉంచగలవు. కానీ తక్కువ నాణ్యత గల చవక మోడళ్లు భద్రతా ప్రమాణాలు లేకుండా తయారు చేయడం వల్ల కొన్నిసార్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

## మళ్లీ పెరిగిన బంగారం ధర.. 10 గ్రాములకు ఎంతంటే..?



అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో నిన్న దిద్దుబాటుకు గురైన బంగారం, వెండి ధరలు గురువారం మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.2,600 పైనే పెరిగింది. నేటి మార్కెట్లో 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల ధర రూ.1,28,300కు చేరింది. ఇక, 22 క్యారెట్ల ధర రూ.1,14,650గా ఉంది. అటు వెండి ధర కూడా దాదాపు రూ.3వేలకు పైనే పెరిగింది. నేటి మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.1,59,500 పలికింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు పుత్తడి ధర 4,121 డాలర్లుగా ఉంది. ఇక, ఔన్సు వెండి ధర 49.18 డాలర్లకు చేరింది. రికార్డు గరిష్ఠాలకు చేరిన ఈ లోహాల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, భారత్ సహా వివిధ దేశాల సుంకాల విషయంలో అమెరికా దిగి వస్తోందనే సంకేతాలతో నిన్న బంగారం, వెండి ధరలు కాస్త దిగొచ్చాయి. అయితే, రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయంగా గిరాకీ ఉండటంతో వీటి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి.

# నవంబర్ 1 నుంచి బ్యాంకుఖాతాకు నలుగురు నామినీలు




బ్యాంకు ఖాతాలకు సంబంధించి కీలక మార్పు నవంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఖాతాదారులు ఇకపై తమ ఖాతాకు నలుగురేసి నామినీలను నియమించుకోవచ్చు. దీనికి సంబంధించి బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టం, 2025లో మార్పులు చేసిన సంగతి తెలిసిందే. నామినేషన్‌కు సంబంధించిన కీలక నిబంధనలు నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. తన మరణానంతరం అకౌంట్లో ఉన్న డబ్బును బ్యాంక్ ఎవరికి చెల్లించాలన్న విషయాన్ని వినియోగదారుడి ఖాతా తెరిచే సమయంలోనే తెలియజెప్పాలి. ప్రస్తుతం ఒకరినే బ్యాంక్ ఖాతాకు నామినీగా నియమించే వీలుంది. ఇకపై నలుగురిని నామినీలుగా పెట్టుకునేలా చట్ట సవరణ చేశారు. నామినీలను ఒకేసారి గానీ, ప్రాధాన్యతల ఆధారంగా ఒకరి తర్వాత ఒకరికి చెందేలా ఏర్పాటు చేసుకోవచ్చు. నూరు శాతంలో ఎవరికి ఎంత చెందాలో పేర్కొనడం ఒక పద్ధతి. నామినీలుగా పేర్కొన్న వ్యక్తుల్లో మొదటి వ్యక్తి మరణిస్తే రెండో వ్యక్తికి, రెండో వ్యక్తి మరణిస్తే మూడో వ్యక్తికి.. ఇలా సొమ్ము చేరేలా ఏర్పాటు చేసుకోవడం రెండోది. లాకర్లకూ ఇదే నిబంధన వర్తిస్తుంది.

**ఇ-కామర్స్ వెబ్‌సైట్లలో 'డార్క్' మోసాలు.. ఫిర్యాదు చేయండిలా..!**

బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 15న నోటిఫై చేశారు. ఇందులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాక్ట్, 1934బీ బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949బీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాక్ట్, 1955బీ బ్యాంకింగ్ కంపెనీస్ యాక్ట్, 1970, 1980కి సంబంధించి మొత్తం 19 సవరణల కోసం ఈ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీనికి సంబంధించి జులైన 29 గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా.. దీంట్లోని కొన్ని ప్రొవిజన్లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చాయి. నామినేషన్‌కు సంబంధించిన నిబంధనలు నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

## ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్..!



సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవెర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. ప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులను రక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. యూజర్లు ఇప్పుడు వాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పద మెస్సేజ్‌లు వస్తే.. యూజర్‌ను హెచ్చరిస్తుంది. అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకు ఎవరు చేర్పించాలో నిర్ణయించడంలోనూ సహాయపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.

## వరుసగా రెండో రోజూ తగ్గిన గోల్డ్ రేటు..

### రూ.1.26 లక్షల దిగువకు 10 గ్రాముల ధర

గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు.. అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం ఆల్‌టైమ్ హై రికార్డులతో పరుగులు పెట్టిన రేట్లు.. ఇప్పుడు రివర్స్ గేర్ తీసుకున్నాయి. నేడు వరుసగా రెండో రోజుకూడా బంగారం ధరలు తగ్గాయి. మార్కెట్ వర్గాల ప్రకాం.. గురువారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,880కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,15,390గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,26,030గా, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,15,540గా ఉంది. అటు వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,74,900గా ఉంది. ఇక బుధవారం ఒక్కరోజే పది గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.5వేల వరకూ తగ్గిన విషయం తెలిసిందే.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, అక్టోబర్ 23 (నినాదం):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో 60 లక్షల రూపాయలతో సూర్యనగర్ కాలనీ బాంక్ కాలనీ ప్రధాన రహదారి బీటీ రోడ్డు కార్పెటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. శంకుస్థాపన కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యా నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోతి యాదగిరి గౌడ్, బాంక్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెట్టంగి రవి యాదవ్, స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి, అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, చిన్న, రవీందర్ రెడ్డి, పవన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, పీరు నాయక్, జబ్బార్, వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.

## భూదేవి నగర్ రైల్వే స్టేషన్ మెట్ల దారి ప్రారంభించిన కార్పొరేటర్



**అల్వాల్, అక్టోబర్ 23 (నినాదం):** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ భూదేవినగర్ రైల్వే స్టేషన్ కు మెట్ల దారి ఏర్పాటు కు కృషి చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్. పలు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి మెట్ల దారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టు పక్కల కాలనీ వాసులు రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే 3 కిలోమీటర్ల దూరం తిరిగి వెళ్ళాల్సి వచ్చేదని ఇపుడు ఈ మెట్ల దారి ఏర్పాటు చేయడం వలన చుట్టూ పక్కల ఉన్న కాలనీ వాసులకు సులువుగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందచేశామని తెలిపారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రైల్వే అధికారులతో మాట్లాడి మెట్ల దారి ఏర్పాటు కు కృషి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ ,విజయ్ శేఖర్ ,రాజు, మురళి గౌడ్, రమణ రెడ్డి ,సంజయకిరణ్ ,విక్రమ్ సేన్ స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

### నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొలను హనుమంత రెడ్డి

## సహకారంతో సీసీ రోడ్లు మంజూరి

### సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నేతలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప సాయిబాబా ఆలయం నుండి వై ఎస్ ఆర్ గారి విగ్రహం వరకు కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు మంజూరు అయినాయి. గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి లు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రాజీవ్ గృహకల్ప శ్రీ సద్గురు సాయిబాబా ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషు పంతులు,శ్రీ పంగా శ్రీనివాసరావు, రామచందర్ నాయక్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణ బాబు, లక్ష్మణ్, బాలకృష్ణ, కృష్ణమూర్తి,రవి నాయక్,వినోద్ నాయక్,చిరంజీవి, రామానాయుడు, ప్రసాద్, మధు, చందు, ప్రకాష్,సత్యవతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు స్వాగతం పలికిన నాయకులు



**వికారాబాద్, అక్టోబర్ 23(నినాదం):** రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికార పర్యటన లో భాగంగా విదేశీ పర్యటన ముగించుకొని గురువారం స్వ దేశానికి విచ్చేసిన సందర్భంగా పలువురు నాయకులు శాంషా బాద్ విమానశ్రయంలో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి వెంకటయ్య, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, ఇక్బాల్, నర్సింలు, రాజు, తదితరులు స్వాగతం తెలిపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ



**సిద్దిపేట(దుబ్బాక) నినాదం:** రైతు వేదికలో దుబ్బాక ఆత్మ కమిటీ ఛైర్మెన్ గాంధారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు లకు జాతీయ నూనె గింజల పథకం (%చీవీజూ-నూ%)లో భాగంగా పొద్దు తిరుగుడు విత్తనాలు రాయితీ పై పంపిణి చేసారు .ఆత్మ కమిటీ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతు రైతులు నూనె పంటలకు డిమాండు అధికంగా ఉంది కావున ,సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు .అదేవిధముగా జాతీయ ఆహార భద్రత పోషక మిషన్ పథకంలో భాగంగా రైతులకు మక్క జొన్న విత్తనాలు పంపిణి చేసారు .రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ బుక్ ,మరియు ఆధార్ కార్డు తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు ,రైతులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు ,మండల వ్యవసాయ అధికారి మొ వారు పాల్గొన్నారు .

## విన్న క్లాసును విద్యార్థులు ఉపన్యాసంగా మార్చండి

**జ్యోతిరావు పూలే పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మను చౌదరి**

**సౌకర్యాల పరిశీలన ఏర్పాట్లపై అధికారులకు సిబ్బందికి సూచనలు ఆదేశాలు**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్23,(నినాదం):** నలుగురిలో మాట్లాడాలంటే మీలోని భయాన్ని, బిడియాన్ని వదిలి మీ ఆలోచనలను బయటికి తేవాలంటే మీరు మీ తరగతి గది నుండే నేర్చుకోవాలని, క్లాస్ అయిన తర్వాత టీచర్ చెప్పిన సబ్జెక్టు పై క్లుప్తంగా ఉపన్యాసం ఇవ్వాలని తద్వారా మీలోని స్కిల్స్ మెరుగుపడడంతోపాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పదవ తరగతి విద్యార్థులకు బోధించారు.కీసర మండలంలోని బోగారంలో నిర్వహిస్తున్న మల్కాజిగిరి, ఘట్కేసర్ ల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మీ లోని భయాన్ని విడిచి నలుగురిలో మాట్లాడడం నేర్చుకోవాలని అది మీకు భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతుందని, సందర్భోచితంగా మీ ఆలోచనలను బయటికి తేవాలని, తద్వారా మీలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి క్లాస్ అయిన తరువాత ఆ క్లాస్ లో చెప్పిన సబ్జెక్టు పై స్టూడెంట్ క్లుప్తంగా స్పీచ్ ఇవ్వాలని అందువల్ల మీలోని స్కిల్స్ మెరుగుపడడంతోపాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఆకస్మాత్తుగా ఎవరైన ఉపన్యాసం ఇవ్వమన్నప్పుడు ఆ సంబంధిత సబ్జెక్టు పై మీకున్న అవగాహనతో పరిచయం, బాడి, ముగింపు వంటి అంశాలతో క్లుప్తంగా ముగించాలని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ మీకు ఏఏ సబ్జెక్టు కష్టంగా ఉందని అడుగగా, విద్యార్థులు గణితం అని బదులిచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యకు ఒకే పద్ధతిలో పరిష్కారం కాకుండా ప్రత్యామ్నాయంగా కూడా పరిష్కరించే పద్ధతిని నేర్చుకోవాలన్నారు అందుకు టీచర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏమేమి కావాలనుకుంటున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకొని, కలెక్టర్ వారికి అవసరమైన సలహాలు సూచనలతో పాటు ఆయారంగాల పై మార్గనిర్దేశం చేసారు. పదవ తరగతి తర్వాత మీ భవిష్యత్తు ప్రణాళికకు అనుగుణమైన సబ్జెక్టులను ఎంచుకొని ఆయారంగాలలో రాణించాలని, పదవ తరగతి బాగా కష్టపడి చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. కలెక్టర్ అందించిన మార్గనిర్దేశ సూచనలకు విద్యార్థులు ఎంతోగానో ఆనందించి కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డైనింగ్ హాల్, వంట సామాగ్రిని పరిశీలించారు. మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అసిస్టెంట్ ప్రిన్సిపల్ పారిజాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సిద్ధంగా ఉన్న భోజనాన్నిరుచి చూసి, ఉప్పు, కారం తక్కువగా ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో కీసర తహసీల్దారు యాదగిరిరెడ్డి, పాఠశాల సిబ్బంది సృజన, మల్లిక, భారతి, ఆశ్రియ, పార్వతి, పూర్ణిమ, లైబ్రెరియన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్ లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ, మరింత భద్రతను ఇస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సంక్షేమ సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పుప్పాల నాగ రాజు, సభ్యులు ఇంద్రా రెడ్డి, సురేష్ గుప్తా పాల్గొన్నారు.

## కెసిఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమైన మెతుకు ఆనంద్



**వికారాబాద్, అక్టోబర్ 23(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇన్చార్జిలతో గురువారం సమావేమైన నేపథ్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీ ఆర్ సమావేశం అనంతరం ఆయన బి ఆర్ ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌ను ప్రత్యేకంగా ఇంటికి పిలుచు కొని పలు రాజకీయ విషయాలపై చర్చించడం జరిగిందని ఆనంద్ తెలిపారు. జూబ్లీహిల్స్ గెలవడమే గాక భవిష్య త్తులో కూడా వికారాబాద్ లోని అన్ని నియోజకవర్గాలలో గెలుస్తున్నామని ఆయన భరోసా ఇచ్చినట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షుడిగా బాగా పనిచేస్తున్నట్లు కితాబు నిచ్చినట్లు తెలిపారు.

## జవహర్‌నగర్ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు అందించండి

### జేఎంసీ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు వీరభాస్కర్ రావు



**జవహర్ నగర్, అక్టోబర్ 23 (నినాదం):** మినీ భారత్గా పేరుగాంచిన జవహర్ నగర్ అభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేసి జవహర్ నగర్ సర్వతో ముఖాభివృద్ధికి సహకరించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పసుపులేటి వీర భాస్కరరావు కోరారు. గురువారం కాప్రా మండల ఎమ్మార్వో గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బైరెడ్డి రాజేష్ ని మర్యాదపూర్వకంగా కాప్రా రెవెన్యూ తహసిల్ హాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వీర భాస్కరరావు మాట్లాడుతూ జవహర్ నగర్ గరీబోళ్ళు బతికే పేదలకు నిలయంగా ఉందని రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు జవహర్ నగర్ ప్రజలవని వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను జవహర్ నగర్ మొత్తం విస్తరించేలా చర్యలు చేపట్టాలని తద్వారా ప్రభుత్వ ఆశయాలు లక్ష్యాలకు అనుగుణంగా జవహర్ నగర్ ను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జనరల్ సెక్రటరీ రేగోటి సురేష్, ఓబిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సదర్ వేడుకలు



**అల్వాల్, అక్టోబర్ 23( నినాదం):** యాదవ సామాజిక సాంస్కృత సాంప్రదాయాలకు ప్రతీక అయినసదర్ ఉత్సవాలు పాల్గొనడం ఆనందకరమని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖరెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ కు చెందిన సుందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ , పంజా శ్రీకాంత్ యాదవ్, సతీష్ యాదవ్, మహేష్ యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై దున్నరాజులకు పూజలు చేశారు. అనంతరం యాదవ కుటుంబీకులతో కలిసి నృత్యం చేశారు. కార్యక్ర మంలో బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తులసి సురేష్,హేమంత్ రెడ్డి, సంపత్ యాదవ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు. ఓల్డ్ నేరేడ్ మెట్, వినాయక్ నగర్ కూడలిలలో యాదవ సంఘం ఆధ్వర్యంలో వేదికను ఏర్పాటు చేసి దున్నరాజులకు స్వాగతం పలికారు. యాదవులు ప్రదర్శించిన విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలుఆకట్టుకున్నాయి.రాధాకృష్ణయాదవ్,అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరి పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం ప్రజలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం):** కుతబ్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద గురువారం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బొడ్డు రవి, లింగం యాదవ్, బాలరాజ్, మోతే శ్రీనివాస్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, సునీల్ చౌదరి, నాయుడు, రంగా, ఎల్లేష్, మూర్తి, కోటేశ్వరరావు, సురేష్, ప్రసాద్, యాదవ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ అన్నారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీకి చెందిన పీల్చల్ యూసఫ్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 2,50,000 ఆర్థిక సహాయాన్ని గురువారం పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఇబ్రహీం, బ్రిక్ శ్రీనివాస్, సాంబయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం డీ

### ఇద్దరు యువకులు దుర్మరణం.. మల్కాపూర్ సమీపంలో ఘటన



**చేవెళ్ల,అక్టోబర్ 23 (నినాదం):** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ గేట్ సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం పగిడియాల గ్రామానికి చెందిన వడ్ల రవికుమార్ చారి (27), అతని స్నేహితుడు సయ్యద్ సల్మాన్ (27) హైదరాబాద్‌లో డెలివరీ బాయ్‌లుగా పనిచేస్తున్నారు. రవికుమార్ పెద్దమ్మ చంద్రమ్మ అనారోగ్యంతో పరిగిలో చికిత్స పొందుతుండగా, ఆమెను పరామర్శించి తిరుగు ప్రయాణంలో కేసారం - మల్కాపూర్ మధ్య గుర్తుతెలియని వాహనం వీరి స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రవికుమార్ తల్లి వడ్ల భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## నిర్మాణంలో ఉన్న భవనాలను లక్ష్యంగా చేసుకున్న దొంగలు

### విద్యుత్ వైర్లే వారి టార్గెట్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** నిర్మాణంలో ఉన్న భవనాలను లక్ష్యంగా చేసుకుని విద్యుత్ వైర్లను దొంగిలిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దాదాపు రూ. 4 లక్షల విలువైన చోరీ సొత్తుతో పాటు నేరాలకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మియాపూర్ ఏసీపీ వివరాలను వెల్లడించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన దీలిప్ కుమార్, హఫీజ్ పేటలో నివాసముంటున్న నిశాల్ కర్లక్కర్ స్నేహితులుగా ఏర్పడి దొంగతనాలకు అలవాటు పడ్డారు. వీరిద్దరూ జల్సాల కోసం డబ్బు సంపాదించేందుకు ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు మొదట పగటిపూట నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద రెక్కీ నిర్వహించేవారు. ఆ తర్వాత రాత్రి సమయాల్లో కారులో వెళ్లి, భవనాల్లో నిల్వ చేసిన విద్యుత్ వైర్ల బేండళ్లను దొంగిలించేవారని తెలిపారు. నిందితుల నుంచి పోలీసులు రూ.4 లక్షల విలువైన 81 విద్యుత్ వైర్ల బేండళ్లను, దొంగతనాలకు ఉపయోగించిన మారుతి స్విఫ్ట్ కారు, బజాజ్ పల్సర్ బైకును స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులపై గతంలో అనేక కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. వీరిపై మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 3 కేసులు సహా మొత్తం 11 కేసులు ఉన్నట్లు ఏసీపీ వెల్లడించారు. దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవన యజమానులు తమ విలువైన వస్తువుల భద్రత పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ కె హైమావతి



**సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 23(నినాదం):** చేర్యాల మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో పాడి క్లీనర్, తేమ శాతం కొలత యంత్రాలు, కాంటలు, టార్పలిన్ కవర్లు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. గత పది రోజులుగా సెంటర్ లో ఆరబోయగ తేమశాతం వచ్చిన కూడా కొనుగోలు చేయట్లేదని రైతులు కలెక్టర్ కి విజ్ఞప్తి చెయ్యగా తేమశాతం వచ్చిందని వడ్లు క్లీనింగ్ చేయించి వెంటనే గన్నిలలో నింపి లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బంది మరియు తహసిల్దార్ ను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చెయ్యాలని విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందిని ఆదేశించారు. మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు పర్యవేక్షణ చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం ప్రాంగణం లోని మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# ఇరుకు సందుల మున్సిపాలిటీకి వీళ్లే చైర్మన్లు!

## పదవి కాలం తక్కువ.. దోపిడీ ఎక్కువ..!







**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 23 (నినాదం):** కనిపించని చెత్త ట్రాక్టర్లకు బిల్లులు నొక్కిన ఘనులు.. లక్షల్లో లంచాలుమెక్కి అక్రమంగా కార్మికుల నియామకాలు. చేసిన పౌర సేవకులు. ఎఫ్ టి ఎల్ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ఆదర్శం .. ఇన్చార్జి చైర్మన్ గిరిలో అడ్డగోలు అవినీతి.. ముగ్గురు చైర్మన్లు కలిసి 13 మంది కమిషనర్లను మార్చిన ఘనత వీళ్లది.. ఐదేళ్ల పదవి కాలాన్ని. ముగ్గురు పంచుకున్నారు. రాష్ట్ర ఏర్పడి బంగారు తెలంగాణ అనే బక్వాస్ ప్రభుత్వంలో సేవలందించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్లపై ప్రత్యేక కథనం మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై కలెక్టర్ ల కు ఎన్ని ఫిర్యాదులు చేసినా బుట్టదాకలే తప్ప చర్యలు తీసుకోని దుస్థితి. దీంతో లక్షల్లో మున్సిపల్ ఆదాయం వ్యక్తుల జేబులోకి చేరింది. కలెక్టర్లున్నారు. కమిషనర్లు ఉన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఉంది. చైర్ పర్సన్ ఉన్నారు పర్యవేక్షణ చేయాల్సిన ఎమ్మెల్యే ఉన్నారు . మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి ఆగలేదు. అందరూ శాకాహారులే రొయ్యల ముల్లె మాయమైనట్టు.బల్దియా కథ చిత్రానికి , స్క్రీన్ ప్లే, డైరెక్షన్ ఎమ్మెల్యే నే.. నట ! టిఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి.. అడ్డగోలు వసూలు మున్సిపల్ సిబ్బంది అధికారులకు బెదిరింపులు బంధువుల భూకబ్జాలు . డీజిల్ దోపిడి శానిటేషన్ ఎల్ఆర్ఎస్ లో తేడాలు చివరికి చీపుర్ల కొనుగోలు కూడా కట్టడి చేసే అధికారులంతా కరప్షన్ తో చేతులు కలిపారని ఎమ్మెల్యేకు చైర్పర్సన్ కు మధ్య విభేదాలు ముదిరి పార్టీకి పదవికి రాజీనామా చేసి తప్పుకున్నారు.

ఎమ్మెల్యే అత్యంత సన్నిహితుడుగా ఉన్న మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఇన్చార్జి గా సీట్లో కూర్చున్నారు. అడ్డగోలు అనుమతులు మంజూరు చేయడంతో పాటు అవినీతిని అరికట్టకపోగా మరింత ప్రోత్సహించి మున్సిపాలిటీకి లక్షల్లో నష్టాన్ని జమ చేశారు. ట్రేడ్ లైసెన్సులు ఫుట్పాత్ వ్యాపారాలు చేతివాటం ప్రదర్శించినట్టు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఇంతలో సాధారణ ఎన్నికలు రావడం. టిఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవిశ్వాస తీర్మానం పెట్టి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్ అడువాల జ్యోతిని చైర్ పర్సన్ గా నియమించారు. ఈమె 9 నెలల పరిపాలనలో మున్సిపల్ కమిషనర్ తో పాటు ఇద్దరు ఉద్యోగులు అరెస్ట్ కావడం విశేషం. డీజిల్ అవినీతి శానిటేషన్ లోపం అక్రమంగా కార్మికుల నియామకం అడ్డగోలు అనుమతులు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. కమిషనర్ తో దురుసు ప్రవర్తన కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ ముగ్గురి పరిపాలన జగిత్యాల మున్సిపాలిటీ నిండా మునిగిందనేది వాస్తవం. కాగా ఐదు సంవత్సరాలు గడిచిన ఒక్క వాడకట్టు బాగుపడినట్టు రుజువులు లేవు. మున్సిపల్ ఉద్యోగులు ఎవరైనా ఏదేళ్లు పదవిలో ఉండి అడ్డగోలు సంపాదనలతో ఇంటి ముఖం పట్టి న చైర్మన్ల మళ్లీ అదే హోదాలో కొనసాగడం కోసం ఇప్పటినుంచే పార్టీ అధిష్టానాన్ని కాకాబట్టే పనిలో నిమగ్నమయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ సీట్లో కూర్చొని ఎమ్మెల్యేలు ఎంపిలుగా ఫీల్ అయిపోయిన చైర్ పర్సన్ ల వల్ల జగిత్యాల పట్టణ ప్రజలు జరిగిన మేలు శూన్యమని పట్టణ ప్రజలు చెబుతున్నారు. జగిత్యాల మున్సిపాలిటీ 1952లో ఏర్పడగా గడిచిన ఐదేళ్లలో జరిగిన అవినీతి మున్సిపల్ చరిత్రలో ఎప్పుడు జరగలేదనేది పట్టణ ప్రజలు రికార్డు చేస్తున్న వాస్తవం.





# నేటి నుంచి సిసిఐ కొనుగోలు

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 సెంటర్లు
### కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్
### జమ్మికుంటలో కొనుగోలు సెంటర్లు ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం):** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 సెంటర్లలో సిసిఐ (భారత పత్తి సంస్థ) కొనుగోలు ప్రారంభించనున్నారు . ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని కరీంనగర్లో శక్తి మురుగన్ ఇండస్ట్రీస్, మల్లారెడ్డి కాటన్ ఇండస్ట్రీస్, రామినేని అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, జమ్మికుంటలో లక్ష్మీ కాటన్, మురుగన్ ఇండస్ట్రీ, నరసింహ ఇండస్ట్రీ, వైభవ్ కాటన్ కార్పొరేషన్, మంజునాథ ఇండస్ట్రీస్, రాజశ్రీ కాటన్ ఇండస్ట్రీ, సరిత కాటన్ ఇండస్ట్రీస్, సీతారామ కాటన్ ఇండస్ట్రీస్, చొప్పదండి లో శివ శివాని ఇండస్ట్రీ, గోపాలరావుపేటలో కావేరి ఇండస్ట్రీలలో సిసిఐ కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసినట్టు మార్కెట్ నిర్వాహకులు తెలిపారు. జమ్మికుంట పట్టణంలో అత్యధికంగా 8 సెంటర్లలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులు ఎనిమిది నుండి 12 శాతం వరకు సిసిఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులందరూ తమ పత్తిని ఇంటి వద్దనే శుభ్రంగా ఆరబెట్టి 12 శాతం లోపు తేమ ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మార్కెట్ సెక్రటరీ మల్లేశం తెలిపారు. 8% ఉన్నట్లయితే మద్దతు ధర 8110, 9% ఉంటే8028, 10% ఉన్నట్లయితే 7947, 11% ఉన్నట్లయితే 7866, 12% ఉన్నట్లయితే 7785 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ సిసిఐ కి పత్తిని అమ్ముకునే రైతులు తప్పకుండా కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుకొని రావాలని స్లాట్ బుక్ చేసుకోకుండా వచ్చిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని తెలిపారు. కపాస్ కిసాన్ మొబైల్ యాప్ లో రిజిస్ట్రేషన్ కాని రైతులు వారి వారి గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. సీసీఐ పత్తి అమ్ముకునే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పుస్తకం బ్యాంక్ ఖాతా తో పాటు అనుసంధానమైన ఫోను తమ వెంట తీసుకొని రావాలని వెల్లడించారు. రైతులకు కావలసినటువంటి అన్ని సౌకర్యాలు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేశామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పాలకవర్గము అధికారుల దృష్టికి తీసుకుని వచ్చినచో తక్షణమే పరిష్కారం చూసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

**సీసీఐ కేంద్రాలు ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్**

జమ్మికుంట పట్టణంలోని ఎనిమిది కాటన్ సెంటర్లలో ఏర్పాటుచేసిన సిసిఐ కొనుగోలు సెంటర్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడు ప్రారంభించనున్నట్లు మార్కెట్ సెక్రెటరీ మల్లేశం తెలిపారు. రైతులు తేమ లేకుండా పత్తిని తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు.



# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు

**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించాలని తద్వారా విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో, పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎస్జిఫ్ రాష్ట్రస్థాయి అండర్- 14, 17 బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో రకాలుగా లాభాలు చేకూర్తాయని ముఖ్యంగా వారికి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని, క్రీడల ద్వారా విద్యార్థులు ఖ్యాతి గడిస్తారని అభిప్రాయం చెప్పారు.క్రీడల యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రాథమికంగా పాఠశాలలో అర్హత పరీక్ష నిర్వహించి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ లో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి అండర్ 17 విభాగంలో పాఠశాలకు చెందినటువంటి బి సిద్ధార్థ, బి.రణధీర్, టి.ముగ్ద ఎస్. జస్టిన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్
### ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** కొత్తపల్లి హవేలీ లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. కొత్తపల్లిలో మొత్తం 181 ఇళ్లు మంజూరు కాగా15 ఇళ్లకు నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మిగిలిపోయిన అర్హులకు కూడా మంజూరు చేస్తామని స్థానిక నాయకులు వెంటనే మిగిలిపోయిన లబ్దిదారుల జాబితా తయారు చేసే సంబంధిత పత్రాలు ఇవ్వాలని సూచించారు.అర్హులైన చివరి లబ్దిదారుని వరకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు,అబ్దుల్ అలీ, నర్సయ్య,గడ్డం శ్రీనివాస్,దుబ్బాసి కుమార్,చిల్ల హనుమత్ రెడ్డి,ఎర్రం కనకరెడ్డి,యస్వాడ రాజు,జేరిపోతుల వాసు, కుతటి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి, బూసా వీరు, గున్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్గా గరిమా అగ్రవాల్

### ఇంచార్జి కలెక్టర్గా సైతం..
### సెలవులో కలెక్టర్ ఎం హరిత

**వేములవాడ, అక్టోబర్ 23(నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్గా గరిమా అగ్రవాల్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకున్న వారికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న ఇంచార్జి కలెక్టర్

**వేములవాడ, అక్టోబర్ 23(నినాదం):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ కు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదం అందజేశారు.



# పోలీసు పరేడ్ గ్రౌండ్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

### పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం నాడు పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ సీపీ గౌస్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, డాగ్ స్క్వాడ్ పోలీసు జాగిలాలు, ఆయుధాలు, అన్ని రకాల తుపాకులు, అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్స్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. అలాగే, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, పోలీసులు వినియోగించే కమాండ్ కంట్రోల్ వాహనం, అల్లరిమూకలను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ షెల్స్ ను పేల్చేందుకు వీలుగా వుండే వజ్ర వాహనంతో పాటు ప్రదర్శనలో ఉంచారు. షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో, ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.





# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం):** జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో 10వ తరగతి చదివిన 1991-92 విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు.1991 92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు జమ్మికుంట పట్టణంలో గల వినాయక గార్డెన్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ సంతోషంగా గడిపారు. చిన్నతనంలో విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు లక్ష్మీపతి నాగభూషణం, రాజిరెడ్డి, పైడిపల్లి చంద్రమౌళి, జగదీష్, రాజేశ్వరులను విద్యార్థులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తమ ఎదుగుదలకు తోడ్పాటునందించిన ఉపాధ్యాయులను చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుంచుకొని నేడు మమ్మల్ని ఆహ్వానించి సన్మానించి సత్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. మావద్ద విద్యార్థులు నేర్చుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వంగా ఉందని భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని వారిని ఆశీర్వదించినట్లు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

### ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు..
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం):** డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు, పిల్లలు దివ్యాంగులు %ు% వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళలకు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్ధాలను తెలియపరిచే రంగోలి పోటీలు నిర్వహించారు. కలెక్టరేట్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన ఈ రంగోలీ పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి, వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్ పాల్గొన్నారు.





# జమ్మికుంటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

### నాణ్యమైన మొక్కజొన్నలు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందండి..
### కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం):** జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం ప్రారంభించారు. జిల్లా సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన మొక్కజొన్నలను ఈ కేంద్రానికి తీసుకొని వచ్చి మద్దతు ధర 2400 రూపాయలు పొందాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని నాణ్యమైన సరుకు తీసుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి గ్రేడ్ వన్ సెక్రటరీ ఆర్ మల్లేశం గ్రేడ్ 2 సెక్రటరీ ఏ రాజా సెంటర్ ఇన్చార్జి ఏగిత అశోక్ తోపాటు పలువురు రైతులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఆశ్రమానికి సౌండ్ బాక్స్ బహూకరణ

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం):** హుజూరాబాద్ మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన దుబాసి సౌజన్య సురేష్ దంపతులు సింగరేణి సంస్థలో సౌజన్యకు ఉద్యోగం వచ్చిన సందర్భంగా శ్రీ సత్య సాయి ఆశ్రమానికి పదివేల రూపాయల విలువగల సౌండ్ బాక్స్ సిస్టమును అందజేశారు. ఇందిరా నగర్ గ్రామానికి చెందిన దుబాసి మహేందర్ స్వరూప సలహా సూచన మేరకు ఆశ్రమంలో సౌండ్ బాక్స్ సిస్టం లేదని తెలుసుకొని, వారి సూచన మేరకు సౌండ్ బాక్స్ సిస్టమును ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చిరాములుకి అందజేశామని సౌజన్య తెలిపారు. ఆశ్రమానికి సౌండ్ బాక్స్ సిస్టమును అందించిన దుబాసి సౌజన్య సురేష్ కు దీనికి సహకరించిన దుబాసి మహేందర్ స్వరూప కు మా పేరెంట్స్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరానగర్ మాజీ సర్పంచ్ సిరిమల్లె రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ, ఇందిరా నగర్ గ్రామానికి సమీపాన ఉన్న ఆశ్రమానికి అన్ని రకాల చేయూత అందిస్తామని, దివ్యాంగ పిల్లలు భగవంతుని స్వరూపాలని, సౌండ్ బాక్స్ సిస్టం అందించిన దుబాసి సౌజన్య సురేష్ ను ఆయన అభినందించారు. ఇందిరా నగర్ కు చెందిన విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఆశ్రమాన్ని చాలాసార్లు సందర్శించామని తప్పకుండా ఆదాయానికి గండికొట్టే మా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబాసి మహేందర్ స్వరూప కోడికూటి నరసింహారావు కిషన్ పెద్దల శంకర్ రాములు ప్రవీణ్ తరుణ్ తేజ గద్దల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరుల త్యాగాలు స్మరించుకోవడం అందరి బాధ్యత

**జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే**

**భూపాలపల్లి పీఎస్‌లో ఘనంగా ఓపెన్ హౌజ్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీసుల సేవలు, త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తి %-% సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలను గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లాలోని 7 పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొనగా పోలీసు అధికారులు వారికి పోలీస్ విధులు, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగం, డాగ్ స్క్వాడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఎలా ఇవ్వాలి, విచారణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాలను కూడా వివరించారు. కొన్ని సాంకేతిక పరికరాల వినియోగాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో రూపంలో చూపించారు. డయల్ 100 విధానం, కాల్ అందిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై సవివరంగా వివరించి మార్గదర్శనం చేశారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ , డీఎస్పీ సంపత్ రావు , సీఐ నరేష్ కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోండి



**కోదాడ, అక్టోబర్ 23(నినాదం):** అర్హులైన నిరుద్యోగ యువతకు వివిధ ప్రముఖ కంపెనీలలో వారి అర్హతలు సామర్థ్యాల్ని బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు నేడు మంత్రి నలమాద ఉత్తంకుమార్రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో నిర్వహించే ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్... తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన మాట్లాడుతూ ... నేడు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ సహకారం తో 240 ప్రైవేట్ సంస్థలు రెండువేల నుంచి 5,000 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని తెలిపారు. అర్హతలు 10వ, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, ఎంబీఏ, బిటెక్, పీజీ ఫార్మసీ చదివిన విద్యార్థులు 18 నుంచి 40సంవత్సరాల వరకు గల నిరుద్యోగులు ఈ చక్కటి అవకాశాని హుజూర్నగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొని ఎక్కువ ఉద్యోగాలు పొందాలని కోరారు ఉద్యోగమేలకు నిర్దేశించిన క్యూఆర్ కోడ్ ను https://deet.telangana.gov.in సంప్రదించాలన్నారు.

# ఇందిరమ్మ ఇంటినిర్మాణాల్లో వేగం పెంచాలే

**ప్రతి విద్యార్థి చదువులో ప్రతిభకనబర్చాలే**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం రేగొండ మండలం, లింగాల, చిట్యాల మండలం ముచినిపర్తి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి, ప్రాథమికోన్నత పాఠశాల, నర్సరీ, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాలలో నిర్మాణం పూర్తి అయిన ఇండ్లు ప్రారంభోత్సవాలు చేసేందుకు సిద్ధం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి దారులు అల్లం స్వరూప, దొంగల సునీల్, పేరాల లలిత తదితరులు ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో 50 ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 7 ఇండ్లు పూర్తయ్యా యని మిగిలిన ఇండ్లు వివిధ దశల్లో నిర్మా ణంలో ఉన్నాయని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయా లని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ఇసుక సమస్య ఉందా స్లాబు ఎప్పుడు వేస్తారు, ఇప్పటి వరకు ఎంత బిల్లు వచ్చింది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు దశల వారిగా బిల్లు వచ్చాయని లబ్ధిదారులు తెలిపారు. మిగిలిన బిల్లు లకు తక్షణమే ఎంబిలు రికార్డ్ చేస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొక్కలు పంపిణీ చేసి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలి పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మొక్కలు పెంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు శాలువా కప్పి జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలను, నర్సరీని పరిశీలించారు. గ్రామంలో సేకరించిన తడి పొడి వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లకు తరలించాలని, డంపింగ్ యార్డును విని యోగంలో తీసుకురావాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలు పరిశీలించిన ఆయన ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని సూచిం చారు.

**ప్రతి విద్యార్థి చదువులో ప్రతిభకనబర్చాలే**

ప్రతి విద్యార్థి చదువులో ప్రతిభ కనబరిచి ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలన్నారు ఇ లా కలెక్టర్ రాహుల్ శర్మ. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. వారు చదు వుతున్న పాఠాలను అడిగి తెలుసుకున్నారు. చదువులో ప్రతిభ కనబర్చాలని, విద్యపై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. విలువలతో కూడిన విద్యను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, పట్టుదల అవసరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాలను బలపరిచేలా సూచనలు చేశారు. పిల్లలకు మంచి విద్యను అందించాలని ఆదేశించారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో పాఠాలు చదివించి అభినందించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండదని ఎక్కువగా వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉందని బడిబాటిలో చేర్పించారా లేదని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను అమ్మానాన్న ఏం చేస్తుంటారని చేస్తుంటారని, మీరు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, తహసిలార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల మొబైల్ నంబర్లు అప్డేట్ చేయాలి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 23( నినాదం ):** పత్తి రై తుల చరవాణి నంబర్లు అప్డేట్ చే యాలని రాష్ట్ర వ్యవసాయ, ప శు సంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి చెప్పారు. గురువారం ఆయన నల్గొం డ జిల్లా నార్కెట్ పల్లి మండలం చౌడంపల్లి వద్ద ఉన్న వరమహాలక్ష్మి జి న్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి సందర్శించారు.నల్లగొండ జిల్లాలో ఈ వానాకాలం పత్తి ఉత్పత్తి, జిన్నింగ్ మిల్లులు, అ మ్మకాలు, తదితర విషయాలను ముందుగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులతో అడిగి తెలుసు కు న్నారు.రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల పత్తి రై తులు ఉన్నారని,నల్గొండ జిల్లాలో 2.77 లక్షల మంది పత్తి రైతులున్న ట్లు సమాచారం ఉందని డైరెక్టర్ తెలిపారు.అయితే పత్తి అమ్మకాలకు ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి జిల్లాలోని పత్తి రై తుల మొబైల్ నెంబర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే జిన్నింగ్ మిల్లులు డాష్ బోర్డ్ నిర్వహించాలని, రోజు వారిగా ఎంత మంది రైతులు పత్తిని మిల్లు లకు తీసుకొస్తున్న వివరాలు, అలా గే రాబోయే వారం రోజుల్లో మిల్లు లకు వచ్చే పత్తి రైతుల వివరాల న్నిటిని నమోదు చేయాలన్నారు. చరవాణి అప్డేట్ చేసిన రైతు ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాల న్నింటిని ఆటోమేటిక్ గా సాఫ్ట్ వేర్ లో అప్డేట్ అయ్యే విధంగా సీసీఐ సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందని, అందువల్ల పత్తి రైతుల వివరాలన్నీ అప్డేట్ చేయాలని చెప్పారు. వ్యవసాయ అధికారిని అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద నియ మించాలని, ఏదైనా కారణం చేత కొనుగో లు చేయనట్లయితే మరుసటి రోజు అమ్ముకునేలా చూడలన్నారు

## పలిమెల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్



**మహదేవపూర్ అక్టోబర్ 23, (నినాదం):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ పంకెన కేజీబీవీ విద్యార్థులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్, డయల్ 100, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ క్రైమ్, రికార్డుల నిర్వహణ లాంటి వివరాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులు చేయాలి


**పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి**

**కలెక్టర్ దివాకర టీఎస్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు) (నినాదం):** మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్‌తో పుట్టింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. గురువారం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాకారం అభివృద్ధి పనులను ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘ మండల కమిటి ఎన్నిక



**మహాముత్తారం, అక్టోబర్ 23(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షునిగా లింగమళ్ళ సడవలి రావ్, అధ్యక్షులుగా రామగిరి రాజు, ప్రధాన కార్యదర్శిలుగా పులియాల సురేష్, లింగమల్ల శంకర్, భూతం మధుకర్, ఉపాధ్యక్షులుగా పంగ సురేష్ ఉయ్యాల రాజ్ కుమార్, శంకర్ కార్యదర్శిగా రేవెలి లక్ష్మణ్ సహాయ కార్యదర్శి చాట్ల అంజిబాబు కార్యనిర్వహణ కార్యదర్శిగా పొడెం దామోదర్ ప్రచార కార్యదర్శి గుండు ధర్మ కార్యదర్శిగా వేల్పుల రావణ్ కార్యవర్గ సభ్యులుగా నగేష్ తాళ్ల పెల్లి లక్ష్మణ్ మంతెన రాజబాబు పంగ సురేందర్ రామిల్ల సురేష్ రేణిగుంట్ల సంతోష్, పుట్టల పోచయ్య ముఖ్య సలహాదారుగా గంధం రాజేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కార్యవర్గ సభ్యులు లింగాల రామన్న, సింగరేణి ఎస్సీ ఎస్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు రాజలింగం, ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జి కందుగుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును ఆమోదిస్తారా... రాజీనామా చేస్తారా..?





**బీసీలు ఎదగడం ఇష్టం లేదా..?**

**బీసీల రాజ్యాధికారానికి రాజ్ భవన్ అడ్డు**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం)** బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని లేనిపక్షంలో గవర్నర్ తన పదవికి రాజీనామా చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం చలో రాజభవన్ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున రాజ్ భవన్ ముట్టడికి బయల్దేరిన నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్సను గవర్నర్ తన వద్దనే ఉంచుకుని సంతకం చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్‌లా వ్యవహరిస్తూ బీసీల హక్కులను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని, బీసీల సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని గవర్నర్ నిలువరించడం దురదృష్టకరమని, ఇది బీసీలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్ర అని మండిపడ్డారు. గవర్నర్ వెంటనే ఆర్డినెన్స్‌పై సంతకం చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ధర్నా అనంతరం నాయకులు గవర్నర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. బీసీ మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలరాజు గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జి గణేష్, నాయకులు అయిలి వెంక న్న, దుర్గయ్య గౌడ్, సింగం నగేష్, బైరు శేఖర్, వివి గౌడ్, గోటూరి రవీందర్, గూడూషా పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాస్టల్ నిర్మాణం పూర్తి చేయాలి

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినులతో నిరసన**




**మహాముత్తారం, అక్టోబర్ 23(నినాదం):** మహాముత్తారం మండలం దొబంబలపాడు మోడల్ స్కూల్ హాస్టల్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలంటూ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో దుబ్బలపాడులో మోడల్ స్కూల్‌ను సందర్శించిన నాయకులు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కూల్ గర్ల్స్ హాస్టల్ నిర్మాణం వెంటనే చేపట్టాలని విద్యార్థినీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజ మాట్లాడుతూ మండలంలోని దుబ్బలపాడు గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. గత పది సంవత్సరాల నుంచి గర్ల్స్ హాస్టల్ నిర్మాణం చేయకపోవడం ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు చాలా సార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కానీ ఈ సమస్యలను పట్టించుకోకుండా ఉన్న పరిస్థితి ఉందన్నారు, తక్షణమే సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని సంబంధించిన అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గర్ల్స్ హాస్టల్ నిర్మాణం పనులు వెంటనే చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికైనా విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పంకిడి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ అక్టోబర్ 23 (నినాదం):** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ సర్కార్ సంకల్పమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోనీ పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఈనెల 25న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మెగా జాబ్ మేళాలో పాల్గొనేందుకు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు వద్ద బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేళాలో 200పై చిలుకు కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఉపాధి కోసం నిరీక్షిస్తున్న నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాకీ ఉన్న బోనస్ చెల్లించకుంటే కొనుగోలు

# కేంద్రాలను అడ్డుకుంటాం



**వరంగల్ అక్టోబర్ 23 (నినాదం న్యూస్ ) :** గత యాసంగి సీజన్ లో రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లించకుంటే , ఎమ్మెల్యే ప్రారంభించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి అడ్డుకుంటామని బీఆర్ఎస్ నాయ కులు, ఖానాపురం మాజీ ఎంపీపీ వేము లపల్లి ప్రకాష్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత యాసంగి సీజన్ లో రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించినప్పటికీ ఆరు నెలల కాలం దాటినా బోనస్ అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమ ర్శించారు. ప్రభుత్వం బోనస్ వేస్తుందని నమ్మకంతో ఎక్కువ పెట్టుబడి అయిన తక్కువ దిగుబడి వచ్చే సన్నధాన్యాన్ని సాగు చేస్తే అకాల వర్షాలు , తుఫా నులతో పూర్తిగా పంట దెబ్బతిని నష్టపో యిన రైతాంగానికి బోనస్ తో ఊరట నిస్తుందనుకుంటే ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులందరూ ధాన్యాన్ని విక్రయిస్తే కోతలు, కటింగ్ పేరుతో క్వింటాకు ఐదు కిలోల పైగా కట్ చేసి మిల్లర్లు, అధికార పార్టీ నాయకులు దోచుకున్నారే తప్ప రైతులకు అందాల్సిన కనీస బోనస్ అందించకుండా ప్రభుత్వం దాటవేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతే పరిహారం అందించాల్సిన ఎమ్మెల్యే అడ్రస్ లేకుండా పోయాడని కనీసం ప్రభుత్వంతో మాట్లాడి రైతు పండించిన ధాన్యానికైనా బోనస్ అందించాల్సిన నాయకుడు అసెంబ్లీలో అడుగు పెట్టడమే లేదని ఇది నర్సంపేట ప్రజల దౌర్భాగ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ అందించకుంటే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనీయకుండా బహిరంగంగా వారిని బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థల పరిశీలన



**మిర్యాలగూడ అక్టోబర్ 23 (నినాదం):** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి గుర్తించిన స్థలంలో సరిహద్దులు నిర్ధారించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం ఆమె మిర్యాలగూడ మండలం, జప్తి వీరప్ప గూడెం వద్ద ఉన్న సర్వే నంబర్ 214 లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు, మొత్తం 25 ఎకరాల స్థలంలో పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టేందుకు గాను సరిహద్దులను నిర్ధారించి మ్యాప్ తో సహా పంపించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంలో భాగంగా తరగతి గదులు, హాస్టల్, డార్మెటరీ, లైబ్రరీ, ల్యాబ్ లు,ఆట స్థలం, ఆడిటోరిమ్,అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్, మిర్యాలగూడ తహసిల్దార్ సురేష్, తదితరులు ఉన్నారు.

## న్యాయవాదుల అభ్యున్నతి కోసం పోరాడతా

**కౌన్సిల్ అభ్యర్థి రాపోలు భాస్కర్**



**మిర్యాలగూడ అక్టోబర్ 23( నినాదం) :** న్యాయవాదుల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తా తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థి హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ అన్నారు. గురువారం తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో మిర్యాలగూడలో తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఓటు వేయాలని మిర్యాలగూడ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ నేతి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సుండి శ్రీనివాస్, ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన వాడినని తన గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. వారి వెంట జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి, అడ్వకేట్స్: గుర్రం రామకృష్ణారెడ్డి, కొంక వెంకన్న, రఘురామారావు, కల్యాణ్ బాబు, కృష్ణయ్య , గోదాల వెంకట రెడ్డి, ఇస్రం కరుణాకర్, రాయారపు భాస్కర్, కందిబండ శ్రీనివాస్, జిల్లపల్లి శ్రీనివాస్, తక్కలపల్లి శ్రీనివాస్. మట్టయ్య, హతిరామ్ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ అడ్వకేట్స్, తదితరులు పాల్గొన్నారు.

# 26న జరిగే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలి



**వరంగల్, అక్టోబర్ 23 (నినాదం న్యూస్ ) :** ఈ నెల 26న హనుమకొండ హంటర్ రోడ్డులోని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలని ఖానాపురం మండల వెలమ బాధ్యులు తక్కలపల్లి బాబురావు, పల్లెల్ల సోమేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మండల వెలమ బాధ్యులు మాట్లాడుతూ ఈనెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సు,మెగా హెల్త్ క్యాంపు గురించి ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు తక్కల్లపల్లి రవీందర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని ధర్మారావుపేట, బుధరావుపేట, ఖానాపురం, రంగాపురం గ్రామంలోని వెలుమ సంఘం అధ్యక్షులు బాధ్యులు బంధువులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపుకు అధిక సంఖ్యలో వెలమ బంధువులు తరలివచ్చి రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేయాలని వెలమ బంధువులకు పిలుపునిచ్చారు.అలాగే నూతన సభ్యత్వం తీసుకునేవారు రెండు పాస్ ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ 1116 రూపాయలు నగదుగాని, ఫోన్ పే గానీ, గూగుల్ పే గాని చెల్లించి పెద్దల సమక్షంలో కార్యాలయంలో సభ్యత్వం తీసుకోగలరన్నారు. రైతు సదస్సు ,మెగా హెల్త్ క్యాంపుకు ఉచిత బస్సు సౌకర్యం , వెలమ బంధువులకు టిఫిన్, భోజన సౌకర్యం, హెల్త్ క్యాంపులో ఉచిత చెకప్ ఉచితంగా మందులను అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెలమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిత్యకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మిర్యాలగూడ అక్టోబర్ 23(నినాదం):** తల్లి , తండ్రి, సోదరుడిని కోల్పోయి అనాధగా మిగిలిపోయిన నిత్యకు అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి మం డల కార్యాలయంలో చేపట్టిన ఆధునికీకరణ పనుల పరిశీలన నిమిత్తం వేముల పెల్లికి వచ్చారు. మాడుగుల పల్లి మండలం ఆగమోత్కూరుకు చెం దిన తండ్రి, కొడుకులు పున్న సాంబయ్య ,శివమ ణిలు గణేష్ నిమజ్జనం సందర్భంగా వేములపల్లి వద్ద ఉన్న కాలువలోకి దిగి ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతు కాగా , ఇది వరకే తల్లిని కోల్పోయిన చిన్నారి నిత్య తండ్రి, సోదరున్ని కూడా కోల్పోవడంతో అనాధగా మిగిలిపోయింది. విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ చిన్నారి నిత్యకు అండగా నిలిచే క్రమంలో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో నిత్యకు 5 లక్షల చెక్కును అందించి ధైర్యం చెప్పారు.

## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన గాయత్రీ విద్యార్థులు



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం) :** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 18,19 తేదీలలో కోరుట్ల లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎ.లాస్య ప్రియ,ఎ.మహిమ,కే.తనీష్ 9వ తరగతి పెద్దపెల్లి జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి, ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించారు.మహారాష్ట్ర నవంబర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల యొక్క ప్రతిభను మరియు నైపుణ్యత శైలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## బీసీ జేఏసీ చైర్మన్‌గా దాసరి ఉషకు అవకాశం కల్పించాలి




**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 23 (నినాదం):** బహుజనుల హక్కుల కోసం నిస్వార్థంగా పనిచేసేవారికి అండగా ఉంటామని తెలంగాణ చేనేత ఐఖ్య వేధిక కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిపల్లి సదానందం అన్నారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ చేపట్టిన దీక్ష విజయవంతం చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన దాసరి ఉషా ప్రధాన పాత్ర పోషించిందన్న ఆయన బిసిలను ఏకంచేయడంలో ఆమె విశేషమైన కృషి చేసిందన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఐఐటి పూర్తిచేసిన ఉషా రూ.లక్షల జీతం గల ఉద్యోగాన్ని వదిలిపెట్టి ప్రజాసేవలో తనవంతు పాత్ర పోషిస్తున్నదని వివరించారు. స్వంతంగా ఉపాధి పరిశ్రమలను నెలకొల్పి మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని సదానందం వివరించారు. బిసి జేఏసి చరిమన్ గా దాసరి ఉషకు అవకాశం ఇచ్చినట్లయితే బిసిల పక్షాన ఫైర్ బ్రాండుగా ఉద్యమాలను చేపట్టగలిగే సత్తా ఉందన్నారు.ఈ సమావేశంలో నాయకులు మేరుగు లింగయ్య, బండ నిఖిల్ యాదవ్,దొడ్డ అశోక్,దాసరి రామస్వామి, కనుకుంట్ల మోహన్, సదయ్య గౌడ్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను సాధించడమే లక్ష్యం





**సుల్తానాబాద్, అక్టోబర్ 23 (నినాదం):** కార్మికుల హక్కులను సాధించడమే లక్ష్యమని నూతన సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజ య్య స్పష్టం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. సుల్తానాబాద్ మండల సిఐటియు సమావేశం స్థానిక ఐబి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ముత్యంరావు హాజ రై, నూతన కార్యవర్గాన్ని వెల్లడించారు.మండల క న్వీనర్‌గా తాండ్ర అంజయ్య, కమిటీ సభ్యులుగా బ్రహ్మచారి, పూసాల సంపత్,మాతంగి రాజమల్లు, భగ వాన్, ప్రశాంత్,ఆరెపల్లి సురేష్, ఎండి,మంజూర్, ఆవునూరి కుమార్, పోగుల తిరుపతి, గున్నాల అన్నపూర్ణ, తుడిచెర్ల స్వరూప, నరసింగం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లా డుతూ, నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడే సి ఐటియు జిల్లా మహాసభలు నవంబర్ 15, 16 పె ద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు అన్ని రంగాల కార్మికులు ఉద్యోగు లు సహకరించాలని కోరారు.

# పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం):** జిల్లాలో రాబోయే ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నిర్వాహకుల సమాచారం, టెంట్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. రైతులకు వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి టోల్ ఫ్రీ నంబరు 9182958858 ను ప్రదర్శించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని వివరించారు.





సరిపడినంతమంది సిబ్బంది, కూలీలు, సరిపడినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు, గన్ని సంచులు, ఉంచుకోవాలన్నారు. అధికారులు నిరంతరం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో చూడాలని అన్నారు. రోజువారీగా వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను రోజువారీగా నివేదికలను తమకు అందజేయాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు నిర్ణీత గడువులోగా డబ్బులు జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, మేనేజరు సుధాకర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

### కటింగ్ అనే మాటే రావద్దు

### రైతులందరూ పంట మార్పిడిపై దృష్టి సారించాలి

### ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, అక్టోబర్ 23 (నినాదం):** రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్పష్టం చేశారు. రైతులందరూ పంట ల మార్పిడి పై దృష్టి సారించాలని,వాణిజ్య పంట లతో భూసారం పెరుగుతుందని సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నందు సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసిఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో సన్న వడ్లకు ఎప్పుడు కూడా బోనస్ ఇవ్వని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోని మాజీ మంత్రులు ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండి పడ్డా రు. రైతుల సంక్షేమాన్ని పట్టని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పంటల మార్పిడి వల్ల సారవంతమైన భూములు తయారు అవుతాయని ఎమ్మెల్యే చె ప్పారు. ఐకెపి సెంటర్ లో ఉన్న చోట్ల కూడా పిఎసి ఎస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అడిషనల్ కలెక్టర్ వేణు, డి సి ఓ శ్రీమల, డి ఎం శ్రీకాంత్, డీఎంవో ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అం తటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఇన్చార్జి తాహసిల్దార్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఏవో పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థులను అభినందించిన అధినేత నరేందర్ రెడ్డి

### టగ్ ఆఫ్ వార్ టేబుల్ టెన్నిస్‌లో రాణిస్తున్న విద్యార్థులు



**సుల్తానాబాద్, అక్టోబర్ 23 (నినాదం):** రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆల్ఫోర్స్ విద్యార్థులను అధినేత నరేందర్ రెడ్డి గురువారం సుల్తానాబాద్ లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కే వలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రం గాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిష్ణా తులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇవ్వడంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం రాటు తేలు తున్నారని అన్నారు. ఇటీవల మహారాష్ట్రలోని షిరిడి నగరంలో జరిగిన జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో వినీష్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారని అలాగే ఇటీవల కరీంనగర్ లో జరిగి న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీల్లో పాల్గొని అం డర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు వాసు దేవ్ ఎంపిక కావడం సంతోషకరమన్నారు. టేబుల్ టెన్నిస్ లో అండర్ 17 విభాగంలో గోపతి త్రిలో చన్ వర్మ, శ్రీరామదుర్గ, కే కార్తికేయ అండర్ 14 విభాగంలో జి అమోఘవర్మ, బీం సమన్యు, జి స న్నిహిత్ ప్రతిభ కనబరిచి ఉమ్మ జిల్లా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచే క్రీడాకా రులకు మరింత ప్రోత్సహించేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూముందుంటాయన్నా రు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులున్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, అక్టోబర్ 23(నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ నగర్ కు చెందిన మేరుగు సుగుణమ్మ ఇటీవల గుండె పోటుతో మరణించగా గురువారం పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు సుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళు లర్పించారు. పద్మశాలి యువజన సంఘం జి ల్లా అధ్యక్షుడు, వార్త పత్రిక సీనియర్ జర్నలిస్టు మేరుగు యాదగిరి, మేరుగు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మీనుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోలం అబ్బ య్య గౌడ్, ముస్త్యాల రవీందర్, డి. రాజయ్య, సా మల రాజేంద్ర



ప్రసాద్, అంతటి సంతోష్ తదిత రులు పాల్గొన్నారు.

## చాతల శివ ఆధ్వర్యంలో ప్రభాస్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 23(నినాదం):** మొగల్తూరు ముద్దుబిడ్డ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు సుల్తానాబాద్ మం డల కేంద్రంలో గురువారం చాతల శివ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపించేశారు.అనంతరం శివ మా ట్లాడుతూ, రెబల్ స్టార్ కృష్ణం రాజు వారసుడిగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రభాస్ ఆంధ్ర, తెలంగాణ ప్రజల ఆదరణ పొందారని అన్నారు. వారు భగవంతుని దీవెనలతో మరిన్ని పుట్టి నరో జులు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాకేష్, నిట్టూరి నిఖిల్,ఎలిగేడు. ప్రశాంత్, జా నీ, వేణు, సందీప్,శ్రీనివాస్, రాజు తదితరులు పా ల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలి



**మంథని అక్టోబర్ 23 (నినాదం):** నేరాల నియంత్రణలో యువత భాగస్వాములు కావాలని పెద్దపెల్లి డిప్యూటీ కమిషనర్ కరుణాకర్ సూచించారు. పోలీ స్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సం దర్భంగా గురువారం రక్తదాన శిబిరం మంథని పోలీస్ స్టేషన్లో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగా లను గుర్తుచేస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే పవిత్ర కర్తవ్యమని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనకు ప్రతీకగా ఇలాంటి సేవ కార్యక్రమాలు ప్రజలతో మరింత అనుబంధాన్ని బలోపేతం చేస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేశ్, సీఐ రాజు గౌడ్, ఎస్సైలు రమేశ్, సాగర్, ముత్తారం, రామగిరి పోలీస్ సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, వైస్ చైర్మన్ తూమ్ రవీందర్ పటేల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.


## బాలికల వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

### - డీ.ఎల్.ఎస్.ఎ సెక్రటరీ కె.స్వప్నా రాణి



**పెద్దపల్లి రూరల్,అక్టోబర్ 23(నినాదం) :** పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని బాలికల వసతి గృహాలను లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ కె.స్వప్నా రాణి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని బుధవారం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, పెద్దకల్వాల ప్రభుత్వ బాలికల హాస్టల్, ట్రినిటీ కళాశాల బాలికల వసతి గృహాలను కె.స్వప్నా రాణి ఆకస్మిక తనికీ చేసి విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు . మైనారిటీ స్కూల్ కిచెన్ పరిశుభ్రంగా ఉండడంతో హెడ్ మాస్టర్ నీ మరియు సిబ్బంది నీ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రంగా వుంటే విద్యార్థుల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం):** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భా గంగా పెద్దపల్లి జెడ్పీ.హెచ్.ఎస్ బాలుర పాఠశాల యందు బుధవారం విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి కీ దూరంగా ఉండాలని సూచించారు. అలాగే డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు మరియు దాని నియంత్రణ లో పోలీస్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం





### అసదుద్దీన్ ఓవైసీ కనుసన్నల్లో హెూంశాఖ

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం):** గో సంరక్షణలో భాగంగా గుండాల దాడిలో గాయపడ్డ బాధితుడిని పరామర్శించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. హైదరాబాద్ లోని ఘట్కేసర్ దగ్గర గో మాతని రక్షించినందుకు ఎంఐఎం గుండాలు కాల్చిన శ్రీ సోను సింగ్ (ప్రశాంత్) పై జరిగిన క్రూర దాడిని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నేడు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో బాధితుడిని సహచర ఎమ్మెల్యేలతో కలిసి వెళ్ళి పరామర్శించారు. అనంతరం వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గో సంరక్షణ చట్టాలను కఠినతరం చేయాలని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వరుసగా హిందువులపై దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి ఖచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని అన్నారు. సంబంధిత హెూం శాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని చోద్యం చూసినట్లు చూడటం సరికాదని అన్నారు. మజ్లిస్ ఓట్లకోసం రాష్ట్ర ప్రభుత్వం అసదుద్దీన్ ఓవైసీ కనుసన్నల్లో హెూం శాఖను నడిపిస్తున్నారని మండిపడ్డారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతి భద్రతలు కాపాడుతామని అన్నారు.ఎమ్మెల్యే లు రామారావు పటేల్, పాల్వాయి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా బాధ్యులు




**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 23(నినాదం) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా బాధ్యులు రామగిరి రవీందర్ అన్నారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. బీసీలకు విద్య ,ఉద్యోగ ,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. తక్షణమే కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికై కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బీసీలకు ఎస్సీ, ఎస్టీల వలె రక్షణ చట్టాలు కల్పించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం మహాధర్నను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాలో జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా బాధ్యులు పాతర్ల హరీష్, గౌరవాధ్యక్షుడు బర్మ చిన్నయ్య,రాజు, సిలారి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం) :** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీలో భాగంగా గురువారం రోజు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్వరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ నుండి మియాపూర్‌కు

## సూపర్ లగ్జరీ బస్సులు

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 23(నినాదం)** ఆర్టీసీ నిర్మల్ నుండి కూకట్ పల్లి, మియాపూర్ కు సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు ఉ!! 11:15 ని!! లకు నిర్మల్ నుండి బయలు దేరి మియాపూర్ కు సాయంత్రం 04: 30 ని!! లకు చేరుకుంటుంది

# మతోన్మాదులను అడ్డుకోలేక అరెస్టుల సిగ్గుచేటు





### జిల్లా అధ్యక్షులు నితీష్ రాథోడ్

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 23 (నినాదం):** "గో"రక్షకుడు ప్రశాంత్ పై కాల్పులు జరిగిన ఘటనకు నిరసనగా... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే, మా నాయకులను, కార్యకర్త లను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్భా గ్యకర విధానాలకు నిదర్శనమని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మండి పడ్డారు. గురువారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ బీజేపీ నాయకులతో కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఓ వైపు ఆలయాలపై దాడులు పెరుగుతున్నా...మరోవైపు ఉన్మాద మూకలు బహిరంగంగా తుపాకులతో కాల్పులు జరుపుతున్నా ఓ వర్గం ఓట్ల కోసం సిగ్గులేకుండా నిశ్శబ్దంగా ఉండడం హిందువులను అవమానించడమే అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గో హత్యలను అడ్డుకోలేరు. గోమాత హత్యలను అడ్డుకోవాలని చూస్తున్న వారిపై విద్రోహ శక్తులు కాల్పులు జరిపితే స్పందించలేరనీ, హిందూ ఆలయాల పై దాడి జరిగితే "పిచ్చి" ప్రకటనలు చేస్తారు. ఇంత చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి హిందువుల ఐక్య శక్తి చూపే సమయం ఆసన్నమైందనీ పేర్కొన్నారు .గోరక్షకుడు ప్రశాంత్ పై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా గో హత్యలను చిత్తశుద్ధితో అడ్డుకోవాలి. లేకుంటే జరిగే పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా బాధ్యత వహించవలసి ఉంటుందనీ రితేష్ రాథోడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యాతలం చిన్నారెడ్డి, కరిపె విలాస్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్ర కాంత్, జిల్లా కార్యాలయ కార్యదర్శి రాచకొండ సాగర్,జిల్లా మీడియా కన్వీనర్ బుర్ర రమేష్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు మేడిసెమ్మె రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, ఆడెపూ సుధాకర్, కమల్ నయన్,శ్రావణ్ రెడ్డి,నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ప్రధాన కార్యదర్శి విజయ్ గిల్లి, బీజేపీ నిర్మల్ నాయకులు జమాల్, జుట్టు దినేష్, తిరుమల చారి, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ
# నిరంతర అభివృద్ధి

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ వెల్లడి**

**నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ (నినాదం):** ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వాటిని అధిగమిస్తూ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని వివిధ డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపనలు చేశారు. గౌతమ్ నగర్ లో రూ. 3.46 కోట్ల వ్యయంతో చేపట్టనున్న స్టామ్ వాటర్ డ్రైనేజ్, సీసీ డ్రైన్స్, ఆర్.సీ.సీ స్లాబ్ కల్వర్ట్ ల నిర్మాణాలకు, ఎల్లమ్మగుట్ట అమ్మ వెంచర్ లో రూ. కోటి 19 లక్షల చేపట్టనున్న సీసీ రోడ్లు, బిటీ రోడ్ల నిర్మాణ పనులకు, న్యాల్ కల్ రోడ్డులో రూ. 3.43 కోట్ల రూపాయలతో వరద నీటి కాలువలు, బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాలపల్లిలో రూ. 37 లక్షలతో ఉర్దూ మీడియం కళాశాల మరమ్మతు పనులకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయిస్తున్నామని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా, వ్యవసాయం, విద్యా, వైద్య రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కలిసికట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రజల అవసరాలను గుర్తిస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. నిజామాబాద్ నగరంలో మంజూరైన పనులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో నుడా చైర్మన్ కేశవేణు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలోని తగాదాలను పరిష్కరించుకోలేకనే
# కాంగ్రెస్‌పై విమర్శలు

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలువబోతుంది**

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**నిజామాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 23 (నినాదం):** కుటుంబంలోని తగాదాలను పరిష్కరించుకోలేని కేటిఆర్ ముఖ్యమంత్రి పై, ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలో ఆర్ అండ్ బీ అతిధి గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాను పారిశ్రామిక పరంగా అభివృద్ధి చేసేందుకు పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా ప్రజల 35 ఏళ్ల కల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుని చేసి చూపించామని తెలిపారు. రూ.380 కోట్ల తో తెలంగాణలో టెంపుల్ కారిడార్ రోడ్డు కోసం ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఆర్వోబీ నిర్మాణాల విషయంలో రాష్ట్ర నిధులే కాదు కేంద్ర నిధులు కూడా పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. పదేళ్లలో బి ఆర్ ఎస్ పార్టీ చేసిన నిరంకుశ పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. పస ఉన్న ఆరోపణలు చేస్తే సమాధానం ఇస్తామని, బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు ఆదరించే పరిస్థితి లేరని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలువబోతుందని తెలిపారు. చవకబారి విమర్శలు చేయటంలో కేటిఆర్ దిట్టఅని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువ..అందుకే ఓపెన్గా మాట్లాడుకుంటారని తెలిపారు. రాష్ట్రాన్ని ఏ దండుపాళ్యం ముఠా ఎం చేసిందో కవిత చెప్పాలని అన్నారు. కవిత మాటలకు కేటిఆర్ జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో అతితక్కువ కాలంలో ఎక్కువ అవినీతి కి పాల్పడిన పార్టీ బిఆరెస్ పార్టీ అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పాదయాత్రలు చేసినా స్వాగతిస్తామన్నారు. ప్రజల సమస్యల కోసం కవిత పాదయాత్రను చేయటం సంతోషం.. కానీ 10 ఏళ్ళల్లో తెలంగాణను దోచుకున్న ముఠాలో కవిత సభ్యురాల కాదా చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ**

**భూమి రికార్డులు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండాలి**



**కల్వకుర్తి, అక్టోబర్ 23 (నినాదం):** భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై, కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య, వాటి పరిష్కార స్థితి, కారణాలు,అలాగే అధికారులు తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయ పరిధిలో వెల్దండ,ఊర్కొండ, కల్వకుర్తి మండలాల పరిధిలో మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను ఆర్డిఓ జనార్దన్ రెడ్డి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, దేవాదాయ భూముల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆఫీసు రికార్డులను పరిశీలిస్తూ, భూములకు సంబంధించిన డిజిటల్ రికార్డుల్లో లోపాలు లేకుండా ఉండాలని, భూస్వాముల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, వివాదాస్పద భూముల రికార్డులు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని, ఏదైనా గందరగోళం లేదా అస్పష్టత ఉంటే వెంటనే దానిని సరిచేయాలని సూచించారు.రెవెన్యూ సిబ్బంది, ఆర్డీవో, తహసీల్దార్లు, విఆర్వోలు అందరూ భూభారతి చట్టంలోని ప్రతీ మాడ్యూల్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు, పౌరులు సమర్పించిన భూమి సంబంధిత దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. సాదాబైనమా (పట్టాదారుల హక్కుల నిర్ధారణ), పీ.ఓ.టీ (Proof of Title) వంటి దరఖాస్తుల పరిశీలనను ప్రాధాన్యంగా తీసుకోవాలని, వాటిపై సమయానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ప్రజల భూమి సమస్యలను వేగంగా, న్యాయంగా పరిష్కరించాడం అని గుర్తు చేశారు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి భూమి సంబంధిత అర్జీలు స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు. అధికార వ్యవస్థలో పారదర్శకత పెరిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, రైతులకు న్యాయం చేయడం తమ ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. భూమి వివాదాలు లేకుండా జిల్లా రికార్డులు సక్రమంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.



## కేథార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారా అలీఖాన్

బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయాలను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది స్కై ఫోర్స్, మెట్రో ఇన్ డీనో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సారా ప్రస్తుతం పతి పత్ని ఔర్ దో వో అనే చిత్రంలో నటిస్తుంది.

## బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్
# అందాల ఆరబోత



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

## 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్‌లో అడుగుపెట్టిన వెంకీమామ



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో స్టార్ నటుడు విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. వెంకీమామ మన శంకరవరప్రసాద్‌గారు సెట్స్‌లో అడుగుపెట్టాడు. ఈ విషయాన్ని చిత్రబృందంతో పాటు నటుడు చిరంజీవి ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఈ సినిమాలో వెంకటేష్ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారని సమాచారం.

# 25న ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్!

NINADAM CINEMA

ఈ యేడాది రశ్మిక వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ సమ్ థింగ్ స్పెషల్. చిరకాలంగా ప్రేమించుకుంటున్న విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహ నిశ్చితార్థం ఇదే యేడాది జరిగింది. అలానే యేడాది ప్రారంభంలో విడుదలైన 'ఛావా' భారీ విజయాన్ని అందుకుని, రశ్మిక సత్తాను జాతీయ స్థాయిలో మరోసారి నిరూపించింది. అయితే ఆ తర్వాత వచ్చిన 'సికిందర్, కుబేర, థామా' చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో పెద్దంత బజ్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్'పై ఇప్పుడు అందరూ దృష్టి పెట్టారు. కంటెంట్ ప్రధానంగా నటుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా భాషల్లో విడుదల కాబోతోంది. దీనికి ముందు ఈ నెల 25న థియేట్రికల్ ట్రైలర్ రానుంది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింప చేస్తుందని నిర్మాతలు



ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి చెబుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరాలు సమకూర్చిన 'ది గర్ల్ ఫ్రెండ్'లోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి.

# రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కమ్

టాలీవుడ్ దర్శకుడు మారుతి-గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. హారర్ కామెడి జోనర్‌లో పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్దికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజాసాబ్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. కారు రూఫ్‌టాప్‌పై స్టైలిష్‌గా కూర్చున్న రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇప్పటికే రాజాసాబ్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. కామెడీ, లవ్, రొమాన్స్, హారర్ లాంటి ఎలిమెంట్స్‌తో మారుతి మార్క్ కామెడీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. మేకర్స్ చాలా రోజుల క్రితం రాజాసాబ్ గ్లింప్స్ లాంచ్ చేశారని తెలిసిందే. గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.



# హ్యాట్రిక్ కొట్టిన ప్రదీప్ రంగనాథన్

**రూ.100 కోట్ల క్లబ్‌లో 'డ్యూడ్'**



తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ హ్యాట్రిక్ కొట్టాడు. తాజాగా ఆయన నటించిన డ్యూడ్ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో వరుసగా మూడు సినిమాలు వంద కోట్ల జాబితాలో చేరిన నటుడిగా హ్యాట్రిక్ రికార్డు అందుకున్నాడు. తన మొదటి చిత్రం లవ్ టూడేతో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన ప్రదీప్ ఆ తర్వాత వచ్చిన డ్రాగన్ సినిమాతో రూ.150 కోట్ల వసూళ్లను సాధించాడు. అనంతరం తాజాగా డ్యూడ్‌తో మరో రూ.100 కోట్లను తన క్లబ్‌లో వేసుకున్నాడు. డ్యూడ్ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాకు కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించగా.. మమితా బైజు హీరోయిన్‌గా నటించింది. శరత్ కుమార్, నేహాశెట్టి కీలక పాత్రలు పోషించారు. టాలీవుడ్ స్టార్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787